


www.aksharamtelugudaily.com

సుపథ

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 2 ఆగస్టు 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 135 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## వయనాడ్‌లో పర్యటించిన రాహుల్, ప్రియాంక



## ఎస్సీ,ఎస్టీ వర్గీకరణకు
# సుప్రీం ఆమోదం

-ఉపకులాల వర్గీకరణను సమర్థించిన ధర్మాసనం
-రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉందని వెల్లడి
-ఏడుగురు సభ్యుల సిజెఐ ధర్మాసనం సంచలన తీర్పు
-మూడు దశాబ్దాల పోరాటానికి దక్కిన విజయం
-అమరులైన మాదిగ పోరాటా యోధలకు అంకితం
-ఈ తీర్పుతో న్యాయం మా వైపు ఉందని రుజువైంది
-పోరాటంలో సహకరించిన అందరికీ మా కృతజ్ఞతలు
-మీడియా ముందు భావోద్వేగానికి గురైన మందకృష్ణ





**న్యూఢిల్లీ,ఆగస్ట్1(అక్షరం న్యూస్ ):**
ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు చారిత్రక తీర్పును వెల్లడించింది. ఎస్సీల ఉపవర్గీకరణకు రాష్ట్రాలకే అధికారం ఉందని, వారికే అవకాశం ఇవ్వాలని సర్వోన్నత న్యాయస్థానం తన తీర్పులో చెప్పింది. ఎస్సీ వర్గీకరణ చెల్లుబాటుపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. ఎస్సీ వర్గీకరణ అంశంపై ఈ ఏడాది ఫిబ్రవరిలో సుప్రీంకోర్టులో 3 రోజుల పాటు విచారణ జరిగింది. వర్గీకరణ సమర్థనీయమేనని నాడు కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. సుదీర్ఘ వాదనల తర్వాత ఫిబ్రవరి 8న తీర్పును రిజర్వు చేసిన సుప్రీంకోర్టు.. తాజాగా నిర్ణయాన్ని వెల్లడించింది..

## యువత నైపుణ్యాభివృద్ధికే
# స్కిల్ యూనివర్సిటీ

-యూనివర్సిటీలో కోర్సులకు గుర్తింపు
-ఫీజురియంబర్స్‌మెంట్‌తో సామాన్యులకు చోటు
-కంప్యూటర్లు ప్రవేశ పెట్టి యువతకు దారి చూపిన రాజీవ్
-అసెంబ్లీలో చర్చ సందర్భంగా సిఎం రేవంత్ వెల్లడి



**హైదరాబాద్,ఆగస్ట్1(అక్షరం న్యూస్):**
యువత నైపుణ్యాభివృద్ధికే స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. యువతకు నిపుణులతో స్కిల్స్ కల్పించి వారిని ప్రపంచంతో పోటీపడేలా చేస్తామని అన్నారు. అసెంబ్లీలో స్కిల్ యూనివర్శిటీ బిల్లుపై సిఎం మాట్లాడారు. ప్రపంచంలో నైపుణ్యం ఉన్నవారి కొరత ఉందని.. వృత్తి నైపుణ్యం లేకపోవడం వల్ల నిరుద్యోగం పెరుగుతోందన్నారు. అందుకే అందరికీ అన్ని రకాల నైపుణ్యాలను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. వీరికి ఫీజులు కూడా తక్కువేనని, కనీసంగా ఏడాదికి 50వేలు

## కేసీఆర్‌ను తిట్టేందుకే అసెంబ్లీ సమావేశాలు

కాంగ్రెస్ సభ్యుల ముఖాల్లో రాక్షసానందం
నాలుగు గంటలు నిలుచున్నా మైక్ ఇవ్వలేదు
రాష్ట్రంలో మహిళలకు రోణ లేకుండా పోయింది
మీడియా సమావేశంలో మండిపడ్డ సబితా ఇంద్రారెడ్డి



**హైదరాబాద్,ఆగస్ట్1(అక్షరం న్యూస్):**
కేసీఆర్‌ను తిట్టేందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఉందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. ఎంతసేపూ కేసీఆర్‌ను తిట్టడం కాదు.. సమర్థ పాలనపై దృష్టి పెట్టాలని సూచించారు. శాసనసభలో తాను కనిపిస్తేనే.. సీఎం రేవంత్‌రెడ్డికి కంటగింపుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం తెలంగాణభవన్‌లో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డితో

## మహిళలను అవమానించిన సిఎం రేవంత్
### క్షమాపణలు చెప్పాలని కెటిఆర్ డిమాండ్

**హైదరాబాద్,ఆగస్ట్1(అక్షరం న్యూస్):**
తెలంగాణ శాసనసభలో మహిళా నేతల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యలు గాను వెంటనే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటనను విడుదల చేశారు. నిండు శాసనసభలో సీఎం, డిప్యూటీ సీఎంలు మహిళల పట్ల అత్యంత అవమానకరంగా ప్రవర్తించారని... వారి ప్రవర్తన తనను ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. వెంటనే మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డికి సీఎం, డిప్యూటీ సీఎంలు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి ఇద్దరూ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు కూడా అని చెప్పుకొచ్చారు. ఎంతో హుందాగా, ప్రజలకు సేవ చేసే గుణం వారిదన్నారు. అలాంటి



## అతి త్వరలో జాబ్ క్యాలెండర్
# ప్రకటిస్తాం

స్కిల్ వర్సిటీ ద్వారా 2లక్షల ఉద్యోగాలు భర్తీ
అసెంబ్లీలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' బిల్లు
ఉద్దేశ్యాలను వివరించిన మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,ఆగస్ట్1(అక్షరం న్యూస్):**
: అతి త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. స్కిల్ వర్సిటీ ద్వారా రాబోయే రోజుల్లో 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పారు. శాసనసభలో 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' బిల్లును మంత్రి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2 లక్షల ఉద్యోగాలు కల్పించినా.. మరో 20 లక్షల మంది ఉపాధి కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. ప్రభుత్వ పరంగా అందరికీ ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కాదు. గ్రాడ్యుయేట్లలో పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యాలు కొరవడ్డాయి. వారిలో స్కిల్స్ పెంపుపై పారిశ్రామిక వేత్తలు, వీసీలు, విద్యార్థులతో చర్చించాం. 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' స్థాపనకు ప్రతిపాదిస్తున్నాం అని అన్నారు. విదేశాలకు వెళుతున్న విద్యార్థులు

## కొత్త రేషన్ కార్డుల జారీకి
# విధివిధానాలు

-విడివిడిగా రేషన్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డులు
-ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ
-ఎమ్మెల్సీలుగా కోదండరామ్,అమీర్‌ఖాన్ల పేర్లు సిఫార్సు
-జీహెచ్‌ఎంసీలో ఔటర్ గ్రామాల విలీనానికి కేబినెట్ సబ్ కమిటీ
-ధరణి పేరును భూమాతగా మారుస్తూ కేబినెట్ నిర్ణయం
-నిఖత్ జరీన్, సిరాజ్‌కు ఒక్కొక్కరికీ 600 గజాల జాగా..ఉద్యోగాలు
-జంటజలాశయాలకు మల్లన్న సాగర్ నుంచి నీటి తరలింపు
-తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు





**హైదరాబాద్,ఆగస్ట్1(అక్షరం న్యూస్):**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కొత్త రేషన్ కార్డుల జారీ విధివిధానాల రూపకల్పనకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. రేషన్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు విడిగా ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది.

# ఎస్సీ,ఎస్టీ వర్గీకరణకు సుప్రీం ఆమోదం

విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 నిష్పత్తితో తీర్పును వెల్లడించింది.. దీనివల్ల ఎస్సీ ఎస్టీలోని వెనుకబడిన ఉప కులాలకు లబ్ధి చేకూరుతుందని అభిప్రాయపడింది. వర్గీకరణతో సమానత్వానికి భంగం వాటిల్లదని.. జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు. వర్గీకరణతో ఆర్టికల్ 14లోని సమానత్వ హక్కుకు భంగం వాటిల్లదు.. వర్గీకరణ అనేది ఆర్టికల్ 341/2కి ఉల్లంఘన కాదు .. ఆర్టికల్ 15, 16లో వర్గీకరణ వ్యతిరేకించే అంశాలూ లేవని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల్లో క్రిమిలేయర్‌ను గుర్తించడానికి రాష్ట్రాలు.. ఒక నిర్దిష్టమైన విధానాలు తీసుకురావాలని.. జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. కాగా..వర్గీకరణపై 2 దశాబ్దాల క్రితం ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు పక్కకుపెట్టింది. ఈ క్రమంలో ఎస్సీ, ఎస్టీ

రిజర్వేషన్ల ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. విద్యా సంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉపవర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. ఈమేరకు 2004లో ఐదుగురు సభ్యులు ఇచ్చిన తీర్పును తాజాగా విస్తృత ధర్మాసనం పక్కనబెట్టింది. 6:1 మెజారిటీతో సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తుది తీర్పు వెలువరించింది. తాజా తీర్పును అనుసరించి ప్రభుత్వాలు దీనిపై తదుపరి మార్గదర్శకాలు రూపొందించుకోవాలని సూచించింది. వ్యవస్థాగతంగా ఎదుర్కొంటున్న వివక్ష కారణంగా ఎస్సీ,ఎస్టీ వర్గాల వారు పైకి రాలేక పోతున్నారు. ఒక కులంలో ఉపవర్గాలు చేసేందుకు రాజ్యాంగంలోని 14వ అధికరణ అనుమతి కల్పిస్తుంది. అందుకే 2004 నాటి ఈవీ చిన్నయ్య తీర్పును మేం వ్యతిరేకిస్తున్నాం. రాష్ట్రాలు ఉపవర్గీకరణ చేసుకునేందుకు అనుమతి కల్పిస్తున్నాం' అని సీజేఐ ధర్మాసనం స్పష్టంచేసింది. అణగారిన వర్గాల వారికి మరిన్ని ప్రయోజనాలు కల్పించేందుకు రిజర్వ్‌డ్ కేటగిరీలో రాష్ట్రాలు ఉప వర్గీకరణ చేసుకోవచ్చని కోర్టు వెల్లడించింది. ధర్మాసనంలో దీనికి అనుకూలంగా ఆరుగురు న్యాయమూర్తులు తీర్పు చెప్పగా.. జస్టిస్ బేలా ఎం.త్రివేది మాత్రం ఉప వర్గీకరణ సాధ్యం కాదంటూ వ్యతిరేకించారు.ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ కోటా రిజర్వేషన్లలో 50శాతాన్ని వాల్మీకి, మజహబీ సిక్కు సామాజికవర్గాలకు తొలి ప్రాధాన్యంగా ప్రత్యేకిస్తూ 2006లో పంజాబ్ ప్రభుత్వం చట్టం తీసుకొచ్చింది. అయితే, ఎస్సీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ చెల్లదంటూ పంజాబ్, హరియాణా హైకోర్టు 2010లో తీర్పు వెలువరించింది. ఈవీ చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం 2004లో వెలువరించిన తీర్పును ఉల్లంఘించేలా పంజాబ్ చట్టం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. షెడ్యూల్డ్ కులాల జాబితాలోకి ఏదైనా సామాజిక వర్గాన్ని చేర్చాలన్నా, తొలగించాలన్నా పార్లమెంటుకు మాత్రమే అధికారం ఉంటుందని, రాష్ట్రాల శాసనసభలకు కాదని ఈవీ చిన్నయ్య కేసులో సుప్రీంకోర్టు 2004లో తీర్పు చెప్పింది. దాన్నే పంజాబ్, హరియాణా తమ ఉత్తర్వులో హైకోర్టు ప్రస్తావించింది. దీంతో, హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ పంజాబ్ ప్రభుత్వం అప్పట్లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అనంతరం దీనిపై మరో 22 పిటిషన్లు దాఖలయ్యాయి. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కూడా ఇందులో వ్యాజ్యదారుగా ఉన్నారు. ఈ పిటిషన్లను విచారించిన అయిదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం.. 2020లో ఈ వివాదాన్ని విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసింది. దీనిపై సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం ఈ ఏడాది ఆరంభంలో విచారణ జరిపి తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఉపవర్గీకరణ చేసుకొనేలా రాష్ట్రాలకు అనుమతినిస్తూ గురువారం కీలక తీర్పు వెలువరించింది. విచారణ సమయంలో కేంద్రం కూడా ఎస్సీ,ఎస్టీలో ఉపవర్గీకరణను సమర్థించింది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ విజయం కోసమే 30 ఏండ్లుగా పోరాటం చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో చాలా మంది తమ ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఉద్యమాలను దెబ్బతీసే కుట్రలు ఎన్నో జరిగాయని విమర్శించారు. అయినా సహనం కోల్పోకుండా పట్టుదలతో పోరాటం చేసి విజయం సాధించామని తెలిపారు. 1994లో ప్రకాశం జిల్లా ఈదుమూడిలో వర్గీకరణ ఉద్యమాన్ని ప్రారంభించామన్నారు. జాతికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేందుకు పోరాడామని అన్నారు. న్యాయం కోసం ఎమ్మార్పీఎస్‌కు అండగా నిలిచిన వారందరికీ ఈ విజయం అంకితం ఇస్తున్నామన్నారు. ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్లు కూడా సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. వర్గీకరణకు జనాభా లెక్కలతో పనిలేదని చెప్పారు. వర్గీకరణ కోసం ప్రధాని మోదీ చొరవ తీసుకున్నారని

చెప్పారు. అనుకూల తీర్పునిచ్చిన జడ్జిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏనాటికైనా ధర్మమే గెలుస్తుందని 2004 నవంబర్ 5న చెప్పానని గుర్తుచేశారు. అలాగే సుప్రీంకోర్టు తీర్పుతో మంద కృష్ణమాదిగ భావోద్వేగానికి గురయ్యారు.. మీడియా ఎదుట కంటనీరు పెట్టుకున్న మంద కృష్ణ.. తమ 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగిందంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని బతికించిందంటూ పేర్కొన్నారు. కోటాలో సబ్‌కోటాపై సుదీర్ఘకాలంగా కోర్టులో కేసులు ఉన్నాయి.. ఈ క్రమంలో ఉవవర్గీకరణ కోరుతూ ఎమ్మార్పీఎస్ సుప్రీంను ఆశ్రయించింది.. పంజాబ్ ప్రభుత్వం సైతం వర్గీకరణపై సుప్రీంలో కేసు వేసింది.. ఈ ఏడాది ఫిబ్రవరిలో సుప్రీంలో 3 రోజులు సుదీర్ఘ వాదనలు సైతం జరిగాయి. ఇదిలాఉంటే.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు హైదరాబాద్ మాదిగ విశ్వరూప సభలో ప్రధాని మోదీ సైతం వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని, సుప్రీం కోర్టులో కూడా వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చేలా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నాడు ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.

-అమరులైన మాదిగ పోరాటా యోధలకు అంకితం

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉపవర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మాదిగ పోరాట సమితి అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ స్వాగతించారు. కీలక తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయంలో ప్రధానమంత్రి మోదీ, హోంమంత్రి అమిత్‌షా, వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎపి సిఎం చంద్రబాబు ఇలా చాలామంది సహాయం చేశారని గుర్తు చేశారు. ఈ విజయం కోసమే 30 ఏళ్లుగా పోరాటం చేశాం. ఎందరినో ఉద్యమకారులను కోల్పోయామన్నారు. అయినా పట్టువదలకుండా ఉప వర్గీకరణ సాధించుకున్నామని అభిప్రాయపడ్డారు. ఈ ఉద్యమాన్ని నీరుగార్చేందుకు చాలా మంది ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. అయితే ఇది ఒకరి గెలుపో ఇంకొకరి ఓటమో కాదన్నారు. దళితుల అభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలని మందకృష్ణ పిలుపునిచ్చారు. రానురాను ప్రభుత్వ రంగాల్లో వర్గీకరణ పరిధి తగ్గిపోతుందని అది పెంచేందుకు అందరి నాయకులు కృషి చేయాలని అభిప్రాయపడ్డారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యాసంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉప వర్గీకరణ చేసే అధికారం.. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని సుప్రీంకోర్టు తీర్పును వెలువరించింది. 6:1 మెజారిటీతో సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పును వెల్లడించింది. వర్గీకరణచేసే వెసులుబాటు రాష్ట్రాలకు ఉండాలని సుప్రీం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీర్పుపై ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ స్పందిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. మీడియా ఎదుటే ఆయన కంటనీరు పెట్టుకున్నారు. 'మా 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగింది. సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని బతికించింది. ఈ ప్రక్రియ వేగవంతానికి ప్రధాని నరేంద్ర మోదీ చొరవ తీసుకున్నారు. వర్గీకరణ చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కు ప్రత్యేక ధన్యవాదాలు. ఈ విజయాన్ని అమరులకు అంకితం ఇస్తున్నాం. రిజర్వేషన్ల సిస్టమ్ ఇప్పుడు రెండో అడుగు వేయబోతుంది. తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణ అనివార్యం. వర్గీకరణకు సంబంధించిన జీవోలు వచ్చిన తర్వాతే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలి. ఉద్యోగ నోటిఫికేషన్లు సరిచేసుకోవాల్సిన అవసరం ఉంది. రీ-నోటిఫికేషన్లు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను మందకృష్ణ మాదిగ కోరారు. వర్గీకరణకు జనాభా లెక్కలతో పనిలేదని మరోసారి గుర్తు చేశారు. త్వరలో విజయోత్సవ సభ.. ఇందుకు సహకరించిన వారికి కృతజ్ఞత సభలు ఉంటాయని మందకృష్ణ వెల్లడించారు.

# కొత్త రేషన్ కార్డుల జారీకి విధివిధానాలు

జీహెచ్ఎంసీలో ఔటర్ గ్రామాల విలీనానికి కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రులు సీతక్క,శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమిర్‌ఖాన్‌ల పేర్లను మరోమారు రెకమండ్ చచేస్తూ గవర్నర్‌కు తీర్మానం పంపాలని కేబినెట్ నిర్ణయించింది. అసెంబ్లీలోని కమిటీ హాల్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. దాదాపు రెండు గంటలకు పైగా జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ధరణి పేరును భూమాతగా మారుస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సమావేశం ముగిసిన తర్వాత మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. గౌరవెల్లి ప్రాజెక్టు పెండింగ్ పనులు పూర్తి చేయడానికి రూ.437 కోట్లు విడుదలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అసెంబ్లీలో శుక్రవారం జాబ్ క్యాలెండర్ ప్రకటించ బోతున్నట్లు వెల్లడించారు. ఎన్నికల మేనిఫెస్టోలని అంశాలను తప్పక నెరవేరుస్తాం అన్నారు. క్రీడాకారులు ఈషాసింగ్, నిఖత్ జరీన్, సిరాజ్‌కు ఒక్కొక్కరికీ 600 గజాల చొప్పున హైదరాబాద్‌లో ఇంటి స్థలం, నిఖత్ జరీన్, సిరాజ్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. విధుల్లో చనిపోయిన రాజీవ్ రతన్ కుమారుడికి మున్సిపల్ కమిషనర్ ఉద్యోగం, మరో అధికారి మురళి కుమారుడికి గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఇద్దరు ఎమ్మెల్సీల నియామకంపై గవర్నర్‌కు మళ్లీ ప్రతిపాదనలు పంపాలని నిర్ణయించాం. కోదండరాంరెడ్డి, అమిర్ ఖాన్ పేర్లను మరోసారి గవర్నర్‌కు పంపిస్తాం. నిజాం చక్కెర పరిశ్రమ పునరుద్ధరణకు, హైదరాబాద్‌లో మూసీ సుందరీకరణకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. మల్లన్నసాగర్ నుంచి గోదావరి జలాలను హైదరాబాద్ జంట జలాశయాలకు తరలిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. కొత్త రేషన్ కార్డుల జారీకి కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధివిధానాల రూపకల్పనకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన రేషన్ కార్డుల జారీ విధివిధానాల సబ్ కమిటీ ఏర్పాటు కానుంది. రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు విడివిడిగా ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.జీహెచ్ఎంసీలో ఔటర్ గ్రామాల విలీనానికి కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ కమిటీలో సభ్యులుగా మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క వ్యవహరించనున్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏడాది నిర్దిష్టమైన కాల వ్యవధిలో ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు జాబ్ క్యాలెండర్‌ను కేబినేట్ ఆమోదించింది అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ నెల 2వ తేదీన అసెంబ్లీ వేదికగా జాబ్ క్యాలెండర్ ప్రకటించబోతున్నట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. కేరళలో వయనాడ్‌లో భారీ వర్షాలతో పాటు కొండచరియలు విరిగిపడి చాలా మంది

చనిపోయారు. కేరళలో జరిగిన విషాదంపై తెలంగాణ కేబినేట్ సంతాప తీర్మానం ఆమోదించింది. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేసింది. ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయక చర్యలను అందించేందుకు ముందుకు వచ్చిందని మంత్రి పేర్కొన్నారు. రేషన్ కార్డుల జారీతో పాటు రాష్ట్ర ప్రజలందరి హెల్త్ ప్రొఫైల్‌తో హెల్త్ కార్డులను జారీ చేయాలని కేబినేట్ చర్చించింది. దీనికి సంబంధించిన విధి విధానాలను ఖరారు చేసేందుకు రెవెన్యూ శాఖ మంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి, సివిల్ సప్లయిస్ మంత్రితో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. త్వరలోనే అర్హులైన పేదలందరికి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని మంత్రి ప్రకటించారు. గౌరవెల్లి ప్రాజెక్టు పరిధిలో అసంపూర్తిగా నిలిచిపోయిన కుడి, ఎడమ కాల్వలు పూర్తి చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దాదాపు రెండు వేల ఎకరాల భూసేకరణ చేపట్టేందుకు అవసరమయ్యే నిధులతో సవరణ అంచనాలను రూపొందించాలని నిర్ణయం తీసుకుంది. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు తగిన చర్యలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. రెండో విడతగా చెల్లించాల్సిన బకాయిల చెల్లింపులకు ఆమోదం తెలిపింది. అవసరమైతే ఇథనాల్, విద్యుత్తు ఉత్పత్తికి అక్కడి ఫ్యాక్టరీల్లో ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని చర్చించింది. శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఇప్పటికే ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘానికి ఆ బాధ్యతలు అప్పగిం చింది. మల్లన్నసాగర్ నుంచి గోదావరి నీటిని శామీర్‌పేట చెరువు నింపి, అక్కడి నుంచి హైదరాబాద్‌లో ఉన్న జంట జలాశయాలు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు తరలించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మొత్తం 15 టీఎంసీలను తరలించి, అందులో 10 టీఎంసీలతో చెరువులు నింపి, మిగతా నీటిని హైదరాబాద్ తాగునీటి అవసరాలకు వినియోగించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# కేసీఆర్‌ను తిట్టేందుకే అసెంబ్లీ సమావేశాలు

కలిసి ఆమె మీడియాతో మాట్లాడుతూ.. మహిళల పట్ల సీఎం ప్రవర్తించిన తీరుపై విమర్శలు గుప్పించారు. సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని 4 గంటలు నిల్చున్నా కూడా మైక్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

'మేం ఇప్పటి వరకు ఎంతోమంది సీఎంలను చూశాం. వైఎస్ఆర్, చంద్రబాబు, కేసీఆర్ మహిళలకు సభలో ఎంతో గౌరవం ఇచ్చేవారు. మహిళలకు అవకాశం ఇవ్వాలని చెప్పేవారు. సభలో 9 మంది మహిళా సభ్యులున్నా.. మాట్లాడే అవకాశమే రావట్లేదు. ఎస్సీ వర్గీకరణపై మాట్లాడుదామనుకుంటే మైకు ఇవ్వలేదు. పార్టీ మారటం పెద్ద నేరమైతే.. ఇప్పుడు కాంగ్రెస్‌లోకి భారాస ఎమ్మెల్యేలు రాలేదా? రాహుల్ గాంధీ మిమ్మల్ని నమ్మితే మీరు ఆయన బతుకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ చేస్తారా? నా వల్లే సీఎల్పీ పదవి

పోయిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఇప్పుడు ఎస్సీ నేతకు సీఎం పదవి ఇవ్వాలని ఆయన ఎందుకు అడగలేదు? సభలో లేని ఎమ్మెల్సీ కవిత గురించి ఎందుకు ప్రస్తావించాలి? ఆడబిడ్డ అయితే.. శత్రువు కుమార్తె అయినా జాలి చూపే సమాజం మనది. మమ్మల్ని అవమానించిన తీరును రాష్ట్రమంతా గమనించింది. రాష్ట్రంలో, హైదరాబాద్‌లో మహిళలకు భద్రత కరువైందని సబిత అన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మేం ముగ్గురం మహిళా ఎమ్మెల్యేలం సభలో నిల్చొని ఉంటే.. అయ్యో పాపం అనాల్సింది పోయి.. కాంగ్రెస్ సభ్యుల ముఖాల్లో రాక్షసానందం కనిపించిందని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఎనిమిది నెలలు అవుతోంది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజాస్వామ్యం, ప్రజాపాలన, ఇందిరమ్మ పాలన, సోనియా నాయకత్వం అని ఊదరగొడుతున్నారు. ఎన్నికలకు ముందు ప్రజా పాలన అంటే ఎలా ఉంటుందో మార్పు తీసుకొస్తారన్న నమ్మకంతో ఆడబిడ్డలందరూ కాంగ్రెస్‌కు ఓటేశారు. గ్యాస్ సబ్సిడీ, మహిళలకు నెలకు రూ. 2500 వంటి హామీలకు ఆడబిడ్డలు ఆకర్షితులై గెలిపించారు. కానీ రాష్ట్రంలో ఏం జరుగుతుంది.. రోజు ఉదయం లేస్తే ఏ టీవీలో ఏం వార్త కనిపిస్తుందో, ఏ పేపర్‌లో ఏ వార్త చదవాల్సి వస్తుందో అని అమ్మాయిల తల్లిదండ్రులు వణికిపోతున్నారు. మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలపై మొన్న అసెంబ్లీలో మాట్లాడిన 48 గంటల్లోపే హైదరాబాద్ నగరంలో ఐదుగురిపై అత్యాచారం జరిగింది. కానీ ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు. కనీసం ప్రభుత్వం నుంచి స్పందన లేదు అని సబితా ఇంద్రారెడ్డి ధ్వజమెత్తారు.

అత్యాచార ఘటనలపై మాట్లాడుదామని ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు అంటే నాలుగున్నర గంటలు నిలిచి ఉంటే కూడా కనీసం మైక్ ఇవ్వడానికి భయపడుతున్నారు. ఎందుకు ముఖ్యమంత్రికి భయం. ఆడబిడ్డలకు మైక్ ఇస్తే వాస్తవం మాత్రమే మాట్లాడుతారు. తిమ్మినిబమ్మిని చేసే శక్తి మాకు లేదు. కానీ ఇవాళ మేం నిల్చుంటే కాంగ్రెస్ సభ్యుల ముఖాల్లో రాక్షసానందం కనిపించింది. ఆశ్చర్యమేసింది. ఒక్కరు కూడా అవమానంగా ఫీల్ కాలేదు.. వారి రాక్షసానందం చూస్తే బాధ అనిపించింది అని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.

## వయనాడ్‌లో పర్యటించిన రాహుల్, ప్రియాంక

ఇది ముమ్మాటికీ జాతీయ విపత్తు అన్న రాహుల్

వయనాడ్,ఆగస్ట్1: కేరళలో సంభవించిన ప్రకృతి విపత్తు వందలాది మందిని బలి తీసుకొంది. ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని మిగిల్చింది. బాధితులను పరామర్శించేందుకు కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ, ప్రియాంకలు వయనాడ్ ను సందర్శించారు. కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పర్యటించారు. ఆయనతో పాటు ప్రియాంక గాంధీ వెళ్లారు. అక్కడ నెలకొన్న పరిస్థితి చూసి ఆయన భావోద్వేగానికి గురయ్యారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులతో కాంగ్రెస్ నేతలు మాట్లాడారు. అనంతరం రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. దేశంలోనే అత్యంత భయంకరమైన విషాద ఘటన వయనాడ్‌లో చోటు చేసుకొంది. ప్రజలు తమ ఇళ్లు, కుటుంబ సభ్యులను కోల్పోవడం బాధాకరం. ఇలాంటి సమయంలో వారిని ఏ విధంగా ఓదార్చాలో తెలియడం లేదు. నా తండ్రి చనిపోయినప్పుడు ఎలా బాధపడ్డానో.. ఈరోజు అలాగే అనిపిస్తోంది అంటూ భావోద్వేగానికి గురయ్యారు. నా దృష్టిలో ఇది జాతీయ విపత్తు. ఈ ఘటనలో భారీ ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. కేరళకు జరిగిన నష్టం దేశానికి తీరని విషాదం. ఇది రాజకీయాలకు సమయం కాదు.. బాధితులందరికీ అవసరమైన సాయం అందించడానికే ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రభుత్వం నుంచి బాధితులకు రావాల్సిన సాయం అందేవరకు కాంగ్రెస్ పోరాడుతుంది. ఇలాంటి విపత్తులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. దీనిపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అవసరం' అని రాహుల్ పేర్కొన్నారు. కాగా.. వయనాడ్‌లో ప్రకృతి సృష్టించిన విలయంలో మృతదేహాలు బయటపడుతూనే ఉన్నాయి. ఇప్పటివరకు మృతుల సంఖ్య 290కి పైగా చేరుకుంది. గత మూడు రోజులుగా ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాల సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి.

**వయనాడ్‌లో 291కి చేరిన మృతుల సంఖ్య**
**మరో 200 మంది గల్లంతయినట్లు వెల్లడి**

:కేరళలోని వయనాడ్ జిల్లాలో ప్రకృతి సృష్టించిన విలయంలో మృతుల సంఖ్య 291కి చేరింది. మరో 200 మంది అచూకీ గల్లంతైనట్లు అధికారులు తాజాగా అంచనా వేశారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు చెబుతున్నారు. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత కొండచరియలు విరిగిపడటంతో.. ముండక్కై, చూరాల్‌మల ప్రాంతాలు ఆనవాళ్లు లేకుండాపోయిన సంగతి తెలిసిందే. వందలాది గృహాలు నేలమట్టమయ్యాయి.ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాల సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బురద తొలగిస్తున్నకొద్దీ శవాలు బయపడుతున్నాయని సహాయక బృందాలు చెబుతున్నాయి. గత మూడు రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల తాళ్ల సాయంతో తాత్కాలిక వంతెనలను నిర్మించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. కేరళలోని చాలా పర్వతాల వాలు 20 డిగ్రీల కంటే ఎక్కువగా ఉంటుంది. దీనివల్లే ప్రమాదతీవ్రత అధికంగా ఉన్నట్లు అధికారులు అభిప్రాయపడుతున్నారు. విరిగిపడిన కొండచరియల శిథిలాలు నదిలో 8కి.మీ మేర కొట్టుకెళ్లినట్లు తెలిపారు.

# మహిళలను అవమానించిన సిఎం రేవంత్

మహిళ నేతలను ఇంత చులకనగా మాట్లాడటం సిగ్గు చేటని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ఈ వ్యాఖ్యలు వారిద్దరిపై మాత్రమే కాదు మొత్తం మహిళలపై వారికున్న చులకన భావాన్ని తెలియజేస్తోందన్నారు. కచ్చితంగా మహిళలంతా కాంగ్రెస్ నేతల వ్యవహార శైలిని గమనిస్తున్నారని.. వారికి సరైన సమయంలో బుద్ధి చెప్పటం ఖాయమని కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు మహిళ సభ్యులపై సీఎం వ్యాఖ్యలకు నిరసనగా నేడు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు కేటీఆర్ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.. బుధవారం తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యేల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో పెను దుమారాన్ని రేపిన విషయం తెలిసిందే. నిన్న ఉదయం ద్రవ్యవినిమయ బిల్లును డిప్యూటీ సీఎం భట్టి

విక్రమార్క ప్రవేశపెట్టగా.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చర్చను మొదలు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలంటూ కేటీఆర్ డిమాండ్ చేస్తుండగా.. మధ్యలో రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని మాట్లాడారు. 'ప్రతిపక్ష సభ్యులు కలిసివస్తారనుకున్నాం. కానీ, ప్రతిపక్ష నేత సభకు రారు. కేటీఆర్‌కు సూచన చేస్తున్నా. వెనుక ఉన్న అక్కలు ఇక్కడ ముంచి అక్కడ తేలారు. వాళ్లను నమ్ముకుంటే జూబ్లీ బస్టాండులో కూర్చోవాల్సిందే' అని రేవంత్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు ఒక్కసారిగా గందరగోళానికి దారితీశాయి. తమను ఉద్దేశించే సీఎం ఈ వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, ఇతర బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కుర్చీల్లోంచి లేచి నిరసన తెలిపారు. వెల్‌లోకి దూసుకొచ్చి పోడియంను చుట్టుముట్టారు. ఒకానొక సందర్భంలో మాజీ మంత్రి సబిత కంటతడి పెట్టారు. తనను ఎందుకు టార్గెట్ చేశారని ప్రశ్నించారు. 'ఓ అక్కగా కాంగ్రెస్‌లోకి రా తమ్ముడూ అని రేవంత్‌ను ఆహ్వానించానని, కాంగ్రెస్‌లో ఆశాకిరణం అవుతావని, సీఎం అవుతావని ఆశీర్వదించాను' అని సబిత తెలిపారు. దీంతో సీఎం రేవంత్ మళ్లీ కల్పించుకుంటూ.. తనను మోసం చేసిన సబితక్కతో జాగ్రత్తగా ఉండాల్సిందిగా కేటీఆర్‌కు సూచన చేశానని అన్నారు. అలాగే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా బీఆర్ఎస్‌పై ఎదురు దాడికి దిగారు. 2004 నుంచి 2009 వరకు కాంగ్రెస్ పార్టీ సబితా ఇంద్రారెడ్డికి అనేక పదవులు ఇచ్చింది. కానీ.. సబితా ఇంద్రారెడ్డి పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరి మోసం చేశారు. ఒక దశాబ్ద కాలం సబితకు మంత్రి పదవి ఇచ్చాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుంటే సబిత బీఆర్ఎస్‌లోకి వెళ్ళారు. కాంగ్రెస్ నన్ను సీఎల్పీ లీడర్ చేస్తే నా వెనక ఉండాల్సింది పోయి పదవి కోసం సబిత పార్టీ మారారు' అంటూ భట్టి విమర్శలు గుప్పించారు. సీఎం, డిప్యూటీ సీఎం వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ సభ్యులు నిరసనకు దిగారు. స్పీకర్ పోడియం వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. అయితే సభ్యుల ఆందోళనల మధ్యే ద్రవ్యవినిమయ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది.

# యువత నైపుణ్యాభివృద్ధికే స్కిల్ యూనివర్సిటీ

నిర్ధారించారని అన్నారు. అసవరమైతే ఫీజు రియంబర్స్‌మెంట్ ద్వారా ఆదుకుంటామని అన్నారు. హైదరాబాద్‌లో సాఫ్ట్ వేర్ రంగం అభివృద్ధికి రాజీవ్ గాంధీ కారణమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాడు జవహర్ లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికలు తీసుకొచ్చి.. వ్యవసాయం, విద్యకు ఎంతో ప్రాధాన్యతనిచ్చారని.. ఇందిరాగాంధీ చదువుకునే విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఇచ్చి ప్రోత్సహించారన్నారు. రాజీవ్ గాంధీ దేశానికి సాంకేతికను అందుబాటులోకి తీసుకొచ్చారని గుర్తు చేశారు. హైదరాబాద్‌లో ఐటీ రంగ అభివృద్ధికి ఆనాడు రాజీవ్ గాంధీ పునాదులు వేశారని..ప్రపంచంలో మార్పులకు అనుగుణంగా మన విధానాల్లో మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. యంగ్ ఇండియా పత్రిక మహాత్మాగాంధీ మొదలు పెట్టారు.

మహాత్మాగాంధీ స్ఫూర్తితో యూనివర్సిటీని ఏర్పాటు చేసుకోబోతున్నామని.. లక్షలాదిమంది యువతకు ఉపాధి కల్పించడమే స్కిల్స్ యూనివర్సిటీ ఉద్దేశమని ప్రకటించారు. స్కిల్స్ 17 కోర్సులను యూనివర్శిటీలో ప్రవేశపెట్టనున్నామని.. స్కిల్స్ యూనివర్సిటీలో కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికేట్స్ అందిస్తామన్నారు. ఈ సంవత్సరం 6కోర్సులకు రెండువేల మందికి అడ్మిషన్స్ కు అవకాశం ఇస్తున్నామని.. శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చేందుకు కొన్ని సంస్థలు ముందుకు వచ్చాయన్నారు. భవిష్యత్ లో జిల్లాల్లోనూ కళాశాలలు ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చే ఆలోచన చేస్తున్నామని తెలిపారు. బీఆరెస్ నేతలకు రాజకీయ ప్రయోజనం తప్ప.. ప్రజల ప్రయోజనం పట్టదు..రైతు రుణమాఫీపై చర్చ జరగకూడదని బీఆరెస్ నేతలు ఆడబిడ్డలను అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నారు. స్కిల్స్ యూనివర్సిటీపై చర్చ జరగకూడదని అడ్డుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో ఉద్దండులైన న్యాయవాదుల తో వాదించేలా కృషి చేశామని.. దళిత బిడ్డలు సంతోషపడే రోజు వస్తే నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. కానీ ప్రధాన ప్రతిపక్షం వాకౌట్ చేసి వెళ్లిపోయారు.. అందుకే వాళ్ల నుంచి ఏమైనా ఆశిస్తే.. కుక్క తోక పట్టుకుని గోదారి ఈదినట్టేనన్నారు. వాళ్లకు దేవుడు జ్ఞానం ప్రసాదించాలని కోరుకుంటున్నానన్నారు.

# అతి త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం

సరైన స్కిల్స్ లేకపోవడంతో రాణించలేకపోతున్నారని, అది గమనించి సిఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారన్నారని అన్నారు. అన్ని కోర్సులు 50 శాతం ప్రాక్టికల్ కాంపోనెంట్ కలిగి ఉంటాయి. నైపుణ్యాలు, ఉపాధి అంతరాల పరిష్కారం కోసం ప్రత్యేక సంస్థ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నాం. స్కిల్ యూనివర్సిటీ ఉపాధి కల్పిస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వృద్ధిని పెంచుతుంది. రాష్ట్రంలో మరిన్ని పరిశ్రమల స్థాపనకు ఊతమిస్తుంది. 2024-25 సంవత్సరంలో 2వేల మంది విద్యార్థులకు.. వచ్చే ఏడాది 10వేల మందికి శిక్షణ ఇస్తాం. ముచ్చర్లలో స్కిల్ వర్సిటీ కోసం శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయబోతున్నాం అని మంత్రి తెలిపారు. నిరుద్యోగులు, యువతలో స్కిల్స్ పెంపుపై పారిశ్రామికవేత్తలు, వీసీలు, విద్యార్థులతో చర్చించామని.. రాష్ట్రంలో 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ' స్థాపనకు ప్రతిపాదిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. నైపుణ్యాలు, ఉపాధి అంతరాల పరిష్కారం కోసం ప్రత్యేక సంస్థ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలో 4 వేల ఎకరాల్లో నగరం రూపుదాలుస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడారు. రాజధానిలో మరో నూతన నగరం నిర్మిస్తామని చెప్పారు. ప్రస్తుతం హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ ఇలా 3 నగరాలున్నాయని.. ముచ్చర్ల నాలుగో నగరంగా అవతరిస్తుందని స్పష్టం చేశారు. అక్కడ ఆరోగ్య, క్రీడా హబ్స్‌తో పాటుగా.. మెట్రోతో అనుసంధానిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకూ పలు రంగాలపై నూతన విధానాలు రూపొందిస్తామని సీఎం స్పష్టం చేశారు. ముచ్చర్లలో ఏర్పాటు చేసే నగరంలో వైద్య సేవల నుంచి ఉపాధి వరకూ అన్నీ లభించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామని అన్నారు.మరోవైపు, తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో గురువారం బీఆర్ఎస్ నేతలు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి అసెంబ్లీలో బుధవారం మహిళలపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. ఓ వైపు ప్రభుత్వం బిల్లులు ప్రవేశపెడుతున్నా.. ఇంకోవైపు బీఆర్ఎస్ నేతలు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో సభలో గందరగోళం నెలకొంది. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. అటు, బుధవారం నాటి అంశంపై మాట్లాడేందుకు అవకాశం అడిగిన బీఆర్ఎస్ మహిళా నేతల విజ్ఞప్తిని స్పీకర్ తిరస్కరించారు.

## ఆందోళన కలిగిస్తున్న అత్యాచార ఘటనలు

హైదరాబాద్,ఆగస్ట్1: తెలంగాణ రాష్ట్రంలో నిత్యం ఏదో ఒక చోట చోటు చేసుకుంటున్న అత్యాచార ఘటనలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతున్నా రాష్ట్రానికి హోం మంత్రి లేకపోవడం దారుణమని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో మహిళలపై జరుగుతున్న అత్యాచార ఘటనలను తీవ్ర ఆందోళనను కలిగిస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. కేవలం 48 గంటల్లోనే నాలుగు చోట్ల సామూహిక అత్యాచారాలు చోటు చేసుకోవడం సిగ్గు చేటు అని మండిపడ్డారు. మహిళలకు భద్రత లేకపోవడం కారణంగానే ఈ క్రూరమైన చర్యలకు దుండగులు పాల్పడుతున్నారు. ఈ వరుస ఘటనలు రాష్ట్రంలో క్షీణిస్తున్న శాంతి భద్రతలను ఎత్తి చూపిస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు గడుస్తున్నప్పటికీ, ఒక హోం మంత్రి లేకపోవడం దారుణం. హోంమంత్రి లేకపోవడం కారణంగా నేరాల సంఖ్య పెరిగిపోతుందన్నారు. వనస్థలిపురం, శాలిగౌరారం, నిర్మల్, పుప్పాలగూడలో జరిగిన ఘటనలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. దోషులను కఠినంగా శిక్షించాలని, మహిళల భద్రతకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

# మున్సిపల్ కార్యాలయాన్ని ఆగస్టులోగా ప్రారంభించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
-పెద్దపల్లి మున్సిపల్ సోంత ఆదాయం పెంపు దిశగా ప్రత్యేక చర్యలు
-ఆగస్టు నెలలో 30 కోట్ల అభివృద్ధి పనులు గ్రౌండ్ చేయాలి
-పట్టణంలో కుక్కలకు పూర్తి స్థాయిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయాలి
-ఎల్లమ్మ చెరువు మినీ ట్యాంక్ బండ్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
-పెద్దపల్లి మున్సిపాలిటీ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు- 01 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలో నిర్మిస్తున్న నూతన మున్సిపల్ కార్యాలయాన్ని ఆగస్టు నెలలో ప్రారంభించాలని, ఆ దిశగా పెండింగ్ పనులు, గ్రీనరీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పెద్దపల్లి పట్టణంలో విస్తృతంగా పర్యటించి పురపాలక కార్యాలయంలో పట్టణ అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు.ఎల్లమ్మ చెరువును పరిశీలించిన కలెక్టర్ మినీ ట్యాంక్ బండ్ ను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద టాయిలెట్ల నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. మినీ ట్యాంక్ బండ్ లో బోటింగ్ నిర్వహణ కోసం అవసరమైన జెట్టి ని త్వరితగతిన తెప్పించాలని, మినీ ట్యాంక్ బండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

అనంతరం పురపాలక కార్యాలయంలో పెద్దపల్లి పట్టణ అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పెద్దపల్లి మున్సిపాలిటీ సొంత ఆదాయ వనరులు పెంచుకునేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పట్టణంలో మున్సిపాలిటీ కి రావాల్సిన అద్దెలను, ఆస్తి పన్ను, ఇతర పన్నులను పూర్తి స్థాయిలో వసూలు చేయాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న పురపాలక కార్యాలయాన్ని ఆగస్టు మాసంలో ప్రారంభించుకోవాలని, ఆ దిశగా పెండింగ్ పనులు, కార్యాలయ ఆవరణలో గార్డెనింగ్ , గ్రీనరీ పనులనూ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి పట్టణం వ్యాప్తంగా ఉన్న కుక్కలను పట్టుకొని రామగుండం లోని ఏబీసీ సెంటర్ కు తరలించాలని , అక్కడ కుక్కలకు పూర్తి స్థాయిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో కుక్కల కారణంగా ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్.ఐ.డి.సి) ద్వారా పెద్దపల్లి జిల్లాలో 30 కోట్ల రూపాయలతో రూపొందించిన అభివృద్ధి పనులను ఆగస్టు నెలలో గ్రౌండ్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణంలోని డంప్ యార్డ్ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు సుప్రీంకోర్టు సానుకూల తీర్పు...

సంబరాలు జరుపుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు
ఎమ్మార్పీఎస్ సుధీర్ఘ శాంతియుత పోరాటానికి న్యాయం చేసిన ధర్మాసనం
గిన్నారపు మురళి తారక రామారావు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు



**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు1/అక్షరం న్యూస్...**

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు సుప్రంకోర్టు సానుకూలంగా తీర్పు ఇచ్చిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ గార్ల మండల నాయకుల ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి,సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 ఏళ్లు సుదీర్ఘమైనటువంటి శాంతియుత పోరాటానికి భారత అత్యున్నత న్యాయస్థానం న్యాయం చేసిందని మాదిగ, మాదిగ ఉపకులాలకు చెందిన 59 కులాలకు ఎస్సీ రిజర్వేషన్ సమపాళ్లల్లో అంది అన్ని వర్గాల అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మాదిగ, మాదిగ ఉపకులాలు 59 తెగలవారు హర్షం వ్యక్తం చేయాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు. అన్నదమ్ముళ్ళ అందరం కలిసి ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి ఎంకన్న, అలవాల శ్రీను, గగన్ బాబు, ఇమ్మడి వెంకన్న, దాసు,రామకృష్ణ, దేవేందర్, పెద్దపంగి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో చీకట్లు...

ఏళాపాళా లేని విద్యుత్ కోతలు...
ఎప్పుడు పోతుందో..ఎప్పుడు వస్తుందో తెలియదు...
చీకట్లో నరకం చూస్తున్న ప్రజలు...
అప్రకటిత విద్యుత్ కోతలను నివారించాలి...
కరెంటు కోతలపై బిజెపి ఆధ్వర్యంలో కరెంటు ఆఫీస్ ముందు ధర్నా...




**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు1/అక్షరం న్యూస్...**

అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడుతున్నారని, వేళాపాళా లేని విద్యుత్ కోతలతో పల్లెల్లో ప్రజలు నరకం చూస్తున్నారని, అప్రకటిత విద్యుత్ కోతలను నివారించాలని బీజేపీ పార్టీ అనుబంధ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి విమల్ కుమార్ జైన్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ డిమాండ్ చేశారు.మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రములో కరెంట్ కోతలను నిరసిస్తూ గార్ల మండల కరెంట్ ఆఫీస్ ముందు బిజెపి ఆధ్వర్యంలో నిరసన, ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి విమల్ కూమార్ జైన్,జిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ పాల్గొని ప్రసంగిస్తూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ఏడు నెలలుగా వరుసగా ప్రతి రోజు గంటకు పది సార్లు కరెంటు కోతలు విదిస్తూ ప్రజలను , రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పాలన అంటేనే కరెంట్ కోతలు అని ద్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో చెప్పిన విధంగా ఇరవై నాలుగు గంటలు ఉచిత విద్యుత్ అంటే ఇదేనా ? కాంగ్రెస్ పార్టీ చెప్పిన మార్పు అంటే గంటకు పది సార్లు కరెంటు కటింగ్ చేయడమేనా ? అని కాంగ్రెస్ ప్రభుత్వాని ప్రశ్నించారు. ప్రతి రోజు గంటకు పది సార్లు కరెంటు కోతలు విధించడం వల్లన రైతుల మోటార్లు మరియు విద్యుత్ గృహోపకరణాలు ఫ్రిజ్ లు,కూలర్ లు , ఫ్యాన్లు కాలిపోతున్నయాని , గృహ జ్యోతి పథకం కింద కాంగ్రెస్ పార్టీ ఇచ్చే కానుక ఇదేనా ? అని ప్రశ్నించారు .గత ఏడు నెలలుగా ఏ ఒక్క రోజు ఒక గంట కూడా సక్రమంగా నిరంతరాయంగా విద్యుత్ ఇచ్చిన దాఖలాలు లేవని,ఉచిత విద్యుత్ ఇస్తున్నాం అని చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా గంటకి పది సార్లు కరెంటు కటింగ్ చేయడం తగదని,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ప్రజలకు నాణ్యమైన విద్యుత్ ను ఇరవై నాలుగు గంటలు అందించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గార్ల మండల అధ్యక్షులు జంపాల శ్రీను, మండల కార్యదర్శి గుగులోతు దేవా,హరి నాయక్,మండల గిరిజన మోర్చ అధ్యక్షులు వీర్యా నాయక్,ఆజ్మీర రాము,శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి.



**ములుగు/నూగూరు వెంకటాపురం/ఆగష్టు1/అక్షరం న్యూస్**

మండలంలో ఏజెన్సీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నాయకులు తహశీల్దార్ లక్ష్మీ రాజయ్యకు గురువారం వినతి పత్రాన్ని సమర్పించారు.బదిలీపై వచ్చిన తహశీల్దార్ లక్ష్మయ్యను మర్యాద పూర్వ కంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.గిరిజన చట్టాలను ఉల్లంఘించి గిరిజనేతరులు కొనసాగిస్తున్న భూ క్రయ,విక్రయాల పై చర్యలు తీసుకోవాలని అన్నారు.అక్ర మంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనాలపై ఎల్.టి.ఆర్ కేసులు నమోదు చేయాలని కోరారు.ఆదివాసీల సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలను ఇవ్వాలని..అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు.పూనెం రామచంద్రరావు,పూనెం సాయి,పర్సిక సతీష్,రేగ గణేష్, కనితి వెంకటకృష్ణ,తాటి లక్ష్మణ్,తుర్సచంటి, తుర్స కృష్ణబాబు, కుంజ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని కలిసిన బీజేపీ మండల నాయకులు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -01(అక్షరం న్యూస్ )**

భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల ప్రధాన కార్యదర్శి బాద నరేష్ ఆధ్వర్యంలోముస్తాబాద్ మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై గణేష్ ను మండల పోలీస్ స్టేషన్ లో గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు అనంతరం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరం కలిసి పనిచేద్దాం అని అన్నారు. పార్టీలకతీతంగా న్యాయబద్ధంగా పనిచేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.ఎస్ ఐ ని కలసిన వారిలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బాద నరేష్ బీజేపీ నాయకులు శ్రీనివాస రావు రమేష్ రెడ్డి గున్నాల రమేష్ గౌడ్ తిరుపతి యాదవ్ హరీష్ కార్తీక్ రెడ్డి, కొల కృష్ణ,శివ, శేకర్ తదితరులు పాల్గొన్నారు

# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం...

ప్రతి తల్లి తమ బిడ్డకు తల్లి పాలు అందించేలా అధికారులు అవగాహన పరచాలి...
జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్...

**మహబూబాబాద్/గార్ల /ఆగస్టు1/అక్షరం న్యూస్...**





మహబూబాబాద్ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలోని ప్రాథమిక అరశాల అంగన్వాడీ కేంద్రంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ, తల్లిపాల ప్రాముఖ్యాన్ని తెలియజేసేందుకు ప్రతి సంవత్సరం ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు. తల్లి పాల వారోత్సవ కార్యక్రమాలను జిల్లాలో నిర్వహించేందుకు అంగన్వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది ఈ కార్యక్రమం ప్రాముఖ్యతపై ప్రజలకు తెలియజేయాలని, అధికారులు ఖచ్చితమైన ప్రణాళికతో ఉన్నారని, శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాదులలో ప్రత్యేకంగా చిన్న పిల్లల ఆరోగ్య సమస్యలపై వైద్యాధికారులు దృష్టి సారించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. వారి ఆరోగ్యం పై ప్రత్యేకంగా పర్యవేక్షించాలన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. వైద్యశాఖ, అంగన్వాడీ సిబ్బంది, పంచాయతీ రాజ్ వారు, విద్యాశాఖ వారు, అదే విధంగా మున్సిపల్ పరిధిలో మునిసిపల్ కమిషనర్లు సమన్వయంతో సామ్, మామ్ పిల్లలపై ప్రత్యేక దృష్టి వహించాలన్నారు. ఉన్నతాధికారుల సలహా, సూచనలు పాటించి సిబ్బంది ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ, తల్లి పాలతోనే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని, బిడ్డ పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు తాగించాలన్నారు. తల్లిపాలను మించిన ఔషదం లేదని అన్నారు. దీంతో బిడ్డ రక్తహీనత బారినపడకుండా ఉంటుందని తొలిదశలో శిశువును అంటువ్యాధుల నుంచి కాపాడటమే కాకుండా మనోవికాసానికి తోడ్పడతాయని అన్నారు.జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి మాట్లాడుతూ,బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశం అని, నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయని, తల్లి పాల ప్రాముఖ్యతను వివరించేందుకు జిల్లావ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మునిసిపల్ కమిషనర్ రవీందర్, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాస్, ఐ.సి.డి.ఎస్ అధికారులు,అంగన్ వాడీ సిబ్బంది, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో వృద్ధురాలి మృతి

**రాజన్న సిరిసిల్ల / ముస్తాబాద్ /ఆగస్ట్ -01(అక్షరం న్యూస్ )**



ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండా (బట్టొని తాళ్లు) గ్రామంలో శనివారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. కుక్కల దాడిలో ఓ వృద్ధురాలు మృతి చెందింది. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు శోకసంద్రంలో మునిగిపోయారు.స్థానికులు కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం బట్టొని తాళ్లకు చెందిన పిట్ల రాజ లక్ష్మి (80)వృద్దురాలు ఇంట్లో ఒంటరిగా నివాసం ఉంటుంది. బుధవారం రాత్రి భోజనం చేసి నిద్రిస్తున్న సమయం లో అక్కడున్న కుక్కల గుంపు ఒక్కసారిగా ఆ వృద్ధురాలిపై దాడి చేశాయి. తలపై తీవ్రంగా గాయపర్చాయి శరీర అవయవాలు పిచ్చి కుక్కలు తిన్నాయి . దీంతో ఆమె అక్కడిక్కడే మృతి చెందింది. కాసేపటి తర్వాత గ్రామస్థులు అక్కడికి రాగా.. ఆమె విగతజీవిగా పడి ఉండడం చూసి షాక్‌కు గురయ్యారు. గత నాలుగు నెలలుగా కుక్కల బెడద ఎక్కువగా ఉన్నా.. సంబంధిత శాఖాధికారులు స్పందించకపోవడంపైమండల గ్రామాల ప్రజలు పెదవి విరుస్తున్నారు గ్రామంలో ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తాయోనని గ్రామస్తులు భయాం దోళనలకు గురవుతున్నారుదీనిపై కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీం తీర్పు పై భాజపా శ్రేణుల హర్షం


**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -01(అక్షరం న్యూస్ )**




ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ పై ఎన్నో ఏళ్ల నిరీక్షణ కు సుప్రీం కోర్టు. గురువారం విచారణ చెపట్టిన కోర్టు,షెడ్యూల్ కులాలు (ఎస్సీ )షెడ్యూల్ తెగలు (ఎస్టీ )లకు ప్రభుత్వ ఉద్యోగాల్లో, విద్యా లో వారికీ కేటాయించిన రిజర్వేషన్లను వర్గీకరణ చేయడానికి ఆమోదం తెలుపుతూ చారిత్రక తీర్పు ఇవ్వడం పై ముస్తాబాద్ బీజేపీ శ్రేణులు, దళిత నాయకులు, హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వర్గీకరణపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం కీలక తీర్పు ఇచ్చిన నేపథ్యంలో. ఎస్సీ వర్గీకరణ తీర్పు చారిత్రాత్మకమని, దళితుల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకునే పార్టీలకు ఈ తీర్పు చెంపపెట్టు అని వ్యాఖ్యానించారు. అట్టడుగునున్న వర్గాలకు కూడా ప్రభుత్వ ఫలాలు అందాలన్నదే బీజేపీ అంత్యోదయ సిద్ధాంతం అన్నారు.,1997లోనే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా బీజేపీ తీర్మానం చేసింది. ఎన్నికల సభలోనూ ఎస్సీ వర్గీకరణకు అనుకూలమని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారుఅనితెలిపారు ,. ఎన్నికల అనంతరం ఎస్సీ వర్గీకరణపై కేంద్ర కేబినెట్ సెక్రటరీ ఆధ్వర్యంలో కమిటీని నియమించారని . ఆ కమిటీ నివేదిక ఆధారంగానే సుప్రీంకోర్టులో కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. అని,సుప్రీంకోర్టు తీర్పుతో కోట్లాది మంది దళితుల చిరకాల స్వప్నం నెరవేరబోతోంది పేర్కొన్నారు,ఎస్సీ వర్గీకరణతో ఎవరికైనా నష్టం జరుగుతుందని భావిస్తే వారికి కేంద్రం న్యాయం చేసేందుకు సిద్ధంగా ఉంది అన్నారు ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ధన్యవాదాలు చెప్పారు.ఈ కార్యక్రమంలో చీట్నేని శ్రీనివాసరావు కస్తూరి కార్తీక్ రెడ్డి, కరెడ్ల రమేష్ రెడ్డి, కోలా కృష్ణ గౌడ్, చీకోటి మహేష్, తిరుపతి, గున్నాల రమేష్ గౌడ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు

# వీధి కుక్కల విషయం లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ - 01(అక్షరం న్యూస్ )**



వీధి కుక్కల విషయంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముస్తాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గజ్జెల రాజు తెలిపారు,ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండా (బట్టొనితాళ్లు)లోని నిన్న రాత్రి నిద్రిస్తున్న వృద్ధురాలుపై వీధి కుక్కలు దాడిలో వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందగా,ఈ విషయాన్ని తెలుసుకున్న గజ్జల రాజు, కాంగ్రెస్ నాయకులు జరిగిన సంఘటన స్థలానికి చేరుకుని విషయాన్ని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు,మృతురాలు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం వీధి కుక్కల బెడదను నివారించేలా చర్యలు తీసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులకు సామాజిక మాధ్యమం ద్వారా తెలియజేశారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం...

### ప్రతి తల్లి తమ బిడ్డకు తల్లి పాలు అందించేలా అధికారులు అవగాహన పరచాలి...

**మహబూబాబాద్ జిల్లా/గంగారం /ఆగస్టు1/(అక్షరం న్యూస్)**

మహబూబాబాద్ జిల్లా గంగారం మండల కేంద్రము కాలనీలోని ప్రాథమిక పాఠశాల శాల అంగన్వాడీ కేంద్రంలో మండల మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ, తల్లిపాల ప్రాముఖ్యాన్ని తెలియజేసేందుకు ప్రతి సంవత్సరం ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు. తల్లి పాల వారోత్సవ కార్యక్రమాలను మండలం లో నిర్వహించేందుకు అంగన్వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది ఈ కార్యక్రమం ప్రాముఖ్యతపై ప్రజలకు తెలియజేయాలని, అధికారులు ఖచ్చితమైన ప్రణాళికతో ఉన్నారని, శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.సీజనల్ వ్యాదులలో ప్రత్యేకంగా చిన్న పిల్లల ఆరోగ్య సమస్యలపై వైద్యాధికారులు దృష్టి సారించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. వారి ఆరోగ్యం పై ప్రత్యేకంగా పర్యవేక్షించాలన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. వైద్యశాఖ, అంగన్వాడీ సిబ్బంది, పంచాయతీ రాజ్ వారు, విద్యాశాఖ వారు, అదే విధంగా గ్రామపంచాయతీ పరిధిలో కార్యదర్శులు సమన్వయంతో సామ్, మామ్ పిల్లలపై ప్రత్యేక దృష్టి వహించాలన్నారు. ఉన్నతాధికారుల సలహా, సూచనలు పాటించి సిబ్బంది ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు మండల వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ, తల్లి పాలతోనే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని, బిడ్డ పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు తాగించాలన్నారు. తల్లిపాలను మించిన ఔషదం లేదని అన్నారు. దీంతో బిడ్డ రక్తహీనత బారినపడకుండా ఉంటుందని



తొలిదశలో శిశువును అంటువ్యాధుల నుంచి కాపాడటమే కాకుండా మనోవికాసానికి తోడ్పడతాయని అన్నారు అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ,బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశం అని, నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయని, తల్లి పాల ప్రాముఖ్యతను వివరించేందుకు మండల వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ సిబ్బంది ఏఏన్ఎం ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయండి :

### –జిల్లా కలెక్టర్ జితిష్ .వి పాటిల్....



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ఆగస్టు 1/అక్షరం న్యూస్ :**

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ జీతిష్ వి.పాటిల్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రిలో ప్రసవించే తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత వివరించి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలిపారు. అదేవిధంగా మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ సమన్వయంతో తల్లిపాల సంస్కృతి వలన తల్లులకు, పిల్లలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కలిగించాలని, బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ప్రారంభించడం, మొదటి ఆరు నెలలు వయసు వరకు తల్లిపాలు మాత్రమే ఇప్పించడం, ఆరు నెలల మీదట అనుబంధ కుటుంబ ఆహారం అదనంగా ప్రారంభించడం, తల్లిపాలు రెండు సంవత్సరాల వయసు వరకు లేదా వీలైనంత ఎక్కువ కాలం ఇప్పించడం, సరైన పోషణ విధానం పై వారికి వివరించాలని పేర్కొన్నారు. ఆగస్టు మొదటి వారంలో నిర్వహించే ఈ అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను క్షేత్రస్థాయిలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించి మెరుగైన ఫలితాలు రాబట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని వేల్పుల విజేత, పోషణ అభియాన్ జిల్లా సమన్వయకర్త పొనుగోటి సంపత్, జిల్లా ప్రాజెక్ట్ అసోసియేట్ బి.రాము, ప్రాజెక్ట్ స్థాయి కోఆర్డినేటర్లు రామకృష్ణ, శ్రీకాంత్, సోనీ తదితరులు పాల్గొన్నారు.

## గోశాలలో గోమాతల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి...!

### వేములవాడ గోశాల సందర్శనలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 01 (అక్షరం న్యూస్):**

వర్షా కాలం నేపథ్యంలో గోశాల లోనీ గోవుల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. వేములవాడ రాజ రాజేశ్వరస్వామి ఆలయానికి చెందిన గోశాల ను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోశాల లో క్షేత్ర ప్రదర్శన చేసి, గోవులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. గోశాల ను పరిశుభ్రంగా ఉంచాలని, నిత్యం వాటిని పర్యవేక్షిస్తూ సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంతమంది సిబ్బంది, వైద్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ గోశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల గూడూరు లోగ్యాస్ ఏజెన్సీని సీజ్



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 1 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని కుక్కల గూడూరు గ్రామంలో సూర్య గ్యాస్ ఏజెన్సీని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తనిఖీ నిర్వహించారు. తనిఖీలు సజావుగా నిర్వహించుటకు గ్యాస్ ఏజెన్సీ యజమాని వచ్చి సహకరించకపోవడంతో సదరు గ్యాస్ ఏజెన్సీని సీజ్ చేసి , రేపు మరోసారి తనిఖీలు నిర్వహించనున్నట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం

### -ఎంఎస్పి రాష్ట్ర నాయకుడు కొయ్యడ మల్లేష్.



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 01 :**

సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణపై వెలువడిన తీర్పు చారిత్రాత్మకమని ఎంఎస్పి రాష్ట్ర నాయకుడు కొయ్యడ మల్లేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వెలువడిన సందర్భంగా మందకృష్ణ చిత్రపటా నికి ఎంఎస్పి రాష్ట్ర నాయకుడు కొయ్యడ మల్లేష్ పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసి అమరులైన వారి చిత్రపటా నికి క్యాండిల్ లతో నివాళులు అర్పించి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పోయాడా మల్లేష్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ పై అలుపెరుగని పోరాట ఫలితమే సుప్రీంకోర్టు తీర్పు అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా నాయకులు జేరిపోతుల సుధాకర్, కొడిదేటి కుమార్,దర్శనాల రవి మచ్చ అబ్బయ్య, వీహెచ్పీఎస్ రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి కుమార్, బిర్రు నాగేష్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గంధమాల ఉదయ్ కిరణ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ముత్యాల నరసయ్య, కొయ్యడ బిక్షపతి, దళిత సంఘాల నాయకులు ముసి పట్ల విజయ్,బిర్రు మదు, బీసీ సంఘం నాయకులు కావటి ముత్యాలు యాదవ్, మహమ్మద్ రఫీ,రంగు శ్రీనివాస్ గౌడ్,లోక్కుంట్ల యాద నరసయ్య, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు తాళ్లపల్లి ఎల్లయ్య,జేరిపోతుల దేవస్వామి, కొమ్మ గళ్ళ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగు వితరణ..

**ఖమ్మం/వైరా ఆగస్టు 1 (అక్షరంన్యూస్)**

వైరా లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో దివ్యాంగునికి గొడుగును అందించారు. వైరాలోని మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం సమీపంలో రిజిస్టర్ ఆఫీస్ పక్కన పచ్చళ్ళుపాలు పెరుగు అమ్ముకుంటూ నివసిస్తున్న వల్లేపు పున్నారావు ఎండవేడికి వానలకు వ్యాపారం చేసుకోలేకపోతున్నానని తెలియజేయగా జిల్లా జిఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు సహకారంతో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడివెంకటేశ్వరరావు చొరవతో గొడుగును అందించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వీధి వ్యాపారం చేసుకుంటున్న అనేకమందికి క్లబ్ ద్వారా దాదాపు 50 గొడుగులకు పైగా అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అబ్బూరి రమేష్ వైస్ ప్రెసిడెంట్ కొల్లా రాంబాబు క్లబ్ జీఎస్టీ కోఆర్డినేటర్ తాటికొండ రాము మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు కట్ల సురేష్ తిరుపతిరావు.వై. బుచ్చి రామరావు తదితరులు పాల్గొన్నారు.



## 30 ఏండ్ల సుదీర్ఘ పోరాటానికి ఫలితం లభించింది

### మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 01(అక్షరం న్యూస్):**

30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి ఫలితం లభించిందని, ఎస్సీ వర్గీకరణతో అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి అన్నారు. గురువారం మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేసుకుని సంబరాలు చేసుకున్నారు. అనంతరం మాట్ల వెంకటస్వామి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై సుదీర్ఘమైన శాంతియుత పోరాటానికి భారత అత్యున్నత న్యాయస్థానం న్యాయం చేసిందని అన్నారు. మాదిగ ఉపకులాలైన 59 కులాలకు ఎస్సీ రిజర్వేషన్ సమపాళ్లలో అంది, అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకే ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేయడం ఆనందించదగ్గ విషయం అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి ఫలితం దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కండె సుధాకర్, నక్క సునీల్, పార్నందుల సురేష్, అంబాల చక్రపాణి, పచ్చునూరి కరుణాకర్, తాళ్లపల్లి అశోక్, తాళ్లపల్లి ఆశీర్వాదం, అయ్యప్ప, స్వామి, మహేందర్, కొమ్ముల రవీందర్, తాడూరి చిరంజీవి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ఓంకార్ నగర్ వాసులకు మౌలిక సదుపాయాలను కల్పించాలి.

### యంసిపిఐ( యు) డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్




**శేరిలింగంపల్లి ఆగస్టు 1 అక్షరం ప్రతినిధి**

మియాపూర్ డివిజన్ పరిధిలోని ఓంకార్ నగర్ గ్రామ సమావేశంలో పార్టీ మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ పాల్గొని మాట్లాడుతు గత ఇరవై ఐదు సంవత్సరాల నుండి దాదాపు వేయి కుటుంబాలు పేద, బడుగు, బలహీన వర్గాలు ప్రజలు ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు వీరు శేరిలింగంపల్లి చందానగర్ సర్కిల్లో జి.హెచ్.ఎం.సి పారి శుధ్య కార్మికులుగా చెత్త సేకరణ చేసి ఆటో నడుపుతూ, అలాగే రోజువారు కూలీ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. కానీ వారు నివాసం ఉంటున్న ఓంకార్ నగర్ లో కనీసం మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు, విద్యుత్ స్తంభాలు తదితర పౌర సౌకర్యాలు కల్పించాలని అనేకసార్లు విజ్ఞప్తి చేసిన అధికారులు, ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారు, మంచినీటి లేక గుంతలు తొవ్వుకొని కలుషితమైన నీటిని తాగడం వల్ల అక్కడి ప్రజలు అనేక వ్యాధుల బారిన పడి అనారోగ్యాలతో సతమతమవుతూ జీవిస్తున్నారు. ఈ పేద ప్రజల సమస్యలను పట్టించుకోకపోతే భవిష్యత్తులో ఎంసీపీ ఐ (యు ) ఆందోళన కార్యక్రమం చేపడుతుందని హెచ్చరించారు. ఈనెల ఆగస్టు5న శేరిలింగంపల్లి మండల కార్యాలయం ముందు పార్టీ తలపెట్టిన ధర్నాకు ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఓంకార్ నగర్ గ్రామ కార్యదర్శి డి రంగా స్వామి,సభ్యులు జి లలిత, బి అరుణ, ఖాదర్ వల్లి, మౌలాలి ,సరస్వతి, భవాని, సంజప్ప, పెంటయ్య, సుధాకర్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సిగ్గు..సిగ్గూ..!

### కొత్త పార్లమెంటు భవనమంట ఇదిగో చూడండి..లోపల అంతా డొల్లా..
### చిన్నపాటి వానలకే కురుస్తున్న..
### దేశ అత్యున్నత ప్రజాస్వామ్య సౌధం..




**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 1 (అక్షరంన్యూస్)**

న్యూ ఢిల్లీ: రూ. 862 కోట్లతో నిర్మించిన ఈ భవనం 2023 మే లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. సుమారు వందేళ్ళ పాత పార్లమెంటు భవనం బాలేదనే సాకుతో కొత్తగా నిర్మించిన ఈ కార్పొరేట్ బిల్డింగు.. ఏడాది గడిచిందో లేదో.. ఇదిగో ఇలా నీరు కారుతోంది. నింగి నుంచి జల్లు పడుతుంటే.. కోట్లాది రూపాయల ప్రజల సొమ్ముతో నిర్మించిన దేశ అత్యున్నత ప్రజాస్వామ్య సౌధం.. ఇదిగో పై దృశ్యంలో చూయించినట్లు గుడారం మాదిరి కారుతోంది. కింద బకెట్ పెట్టి మరీ.. సర్దుకుంటున్న దుస్థితి నెలకొంది. ప్రచార ఆర్భాటం తప్పితే.. పక్కా ప్రణాళిక పనులు లేవని దీనిని బట్టి స్పష్టంగా తెలుస్తోంది. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురా%శీ% రెడ్డి స్పందిస్తూ..

మోదీ పాలనలో ప్రచార ఆర్భాటాలు తప్పితే.. ఆచరణలో అంతా డొల్ల అని ఢిల్లీ నుంచి గురువారం ఓ ప్రకటనలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పేర్కొన్నారు.


ఈ బీజేపీ పాలనలో ప్రజలకు దక్కేది శూన్యమని తెలిపారు. కార్పొరేట్ కార్యాలయ హంగులు తప్పితే..పదికాలాల పాటు మన్నికయ్యేలా..

రేపటి తరాలకు ఆదర్శంగా నిలిచేలా నిర్మించాలనే ఉద్దేశమే వారికి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## రఘునాథఫాలెంలో స్వామి నారాయణ ట్రస్టు గురుకుల విద్యాలయం...

### మంత్రి తుమ్మల






**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 1 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా రఘునాథఫాలెం మండలంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో స్వామి నారాయణ ట్రస్టు ఆధ్వర్యంలో గురుకుల విద్యాలయం కొలువుదీరనుండటంతో విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందుబాటులోకి రానుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రఘునాథపాలెం మండలంలో 13.07 ఎకరాల విస్తీర్ణంలో కేజీ నుంచి 12 వ తరగతి వరకు గురుకుల విద్యాలయం నెలకొల్పడానికి మార్కెట్ ధరకు భూమిని కేటాయించినందుకు గానూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల గురువారం కృతజ్ఞతలు తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో అంతర్జాతీయ విద్యాసంస్థల కన్నా తక్కువ ఫీజులతోనే సీబీఎస్ ఈ సిలబస్ తో విద్యాలయం కొలువుదీర బోతోందన్నారు. స్వామి నారాయణ గురుకుల ట్రస్ట్ భారతీయ సంస్కృతి ప్రతిభింబించే విధంగాఉంటుందన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెంజిల్లాలతోపాటు పక్కనే ఉన్న జిల్లాల్లోని 500 మంది విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందుతుందని అభిప్రాయపడ్డారు. స్వామినారాయణ్ గురుకుల ట్రస్ట్ గత 77 సంవత్సరాల పైగా సామజిక సేవలో నిమగ్నమై ఉందన్నారు.దేశ వ్యాప్తంగా 58 గురుకుల విద్యాసంస్థలను స్థాపించడంతోపాటు అమెరికా, బ్రిటన్,కెనడా, ఆస్ట్రేలియా దేశాలలో గురుకులాలను ఏర్పాటు చేసి అత్యున్నత ప్రమాణాలతో ఇంటర్నేషనల్ విద్యా సంస్థల కన్నా తక్కువ ఫీజులతోనే చక్కని వసతి, భోజన సదుపాయాలు ఏర్పాటు చేసిందన్నారు. డేస్కాలర్ విద్యార్థులకు రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నారని మంత్రి కొనియాడారు. జాతీయ స్థాయి విద్యా రంగంలో పలు అవార్డులను అందుకున్న ఈ గురుకుల సంస్థ ఖమ్మం జిల్లాకు రానుండటం భావి విద్యార్థులకు వరమన్నారు. గురుకుల విద్యాలయం ఏర్పాటుతో స్థానికంగా ఉద్యోగ అవకాశాలు దక్కుతాయన్నారు.


## ఎన్టిపిసి అయ్యప్ప దేవాలయ అభివృద్ధికి అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి చేయూత.



**జ్యోతినగర్, ఆగస్టు 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి అయ్యప్ప దేవాలయం అభివృద్ధి కోసం అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ తెలంగాన రాష్ట్ర కార్యనిర్వహక సభ్యుడు జనగామ తిరుపతి ఆర్థిక సాయం చేసారు. ఈ మేరకు దేవాలయ ప్రధాన అర్చకులు గురుస్వామి బ్రహ్మశ్రీ రాంపల్లి వామనశర్మ కి ఆలయ ఇన్చార్జి పి సంపత్ రావు కి గురువారం అయ్యప్ప దేవాలయంలో రూపాయలు ఐదు వేల నూట పదహార్లు చెక్కు రూపంలో అందించారు. ఈ సందర్భంగా అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ నేషనల్ కౌన్సిల్ మెంబర్ చల్లా రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏ బి ఎ పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనగామ తిరుపతి ఆధ్వర్యంలో జరిగినా ఈకార్యక్రమంలో వారు మాట్లాడుతూ అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర, జాతీయ, జిల్లాలతో పాటు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వివిధ రకాలుగా అయ్యప్ప సేవకులుగా ఉంటున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యులు గురు స్వాములు తుమ్మ సురేష్ కుమార్, పర్స రామస్వామి, వడ్డేపల్లి దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతు రైతు మృతి



జనగామజిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్ ) ఆగస్టు 01 : చికత్స పొందుతూ ఓ రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని కుసుంభాయితండాలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కుసుంబాయి తండాకు చెందిన కొర్ర ఉమల్ (32) తన సుమారు 2ఎకరాల వ్యవసాయంతో పాటు,కూలీ పనులు చేసుకుంటు జీవనం సాగిస్తున్నాడు.ఇదే క్రమంలో వ్యవసాయం కలిసిరాకపోవడంతో ఉమల్ కు 8 లక్షల అప్పు అయింది.దీంతో అతను అప్పు ఎలా తీర్చాలనే మనస్థాపంతో ఇంట్లో ఎవరులేని సమయంలో గత నెల 30న పురుగుల మందుతాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు.కుటుంబసభ్యులు, స్థానికులు వెంటనే గమనించి చికిత్స నిమిత్తం జనగామ జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం వరంగల్లు ఎంజీఎంకు తరలించి చికిత్స అందిస్తుండగా గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు.మృతుడి భార్య బంగారి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్ తెలిపారు

## ఏజెన్సీ చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి.



ములుగు/నూగూరు వెంకటాపురం/ఆగస్టు1/అక్షరం న్యూస్

మండలంలో ఏజెన్సీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నాయకులు తహశీల్దార్ లక్ష్మీ రాజయ్యకు గురువారం వినతి పత్రాన్ని సమర్పించారు.బదిలీపై వచ్చిన తహశీల్దార్ లక్ష్మయ్యను మర్యాద పూర్వ కంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. గిరిజన చట్టాలను ఉల్లంఘించి కొనసాగుతున్న భూ క్రయ, విక్రయాల పై చర్యలు తీసు కోవాలని అన్నారు.అక్ర మంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనాలపై ఎల్.టి.ఆర్ కేసులు నమోదు చేయాలని కోరారు. ఆదివాసీల సాగులో ఉన్న పొడు భూము లకు పట్టాలను ఇవ్వాలని.. అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు.పూనెం రామచంద ్రావు,పూనెం సాయి,పర్సిక సతీష్,రేగ గణేష్,కనితి వెంకటకృష్ణ,తాటి లక్ష్మణ్, తుర్సచంటి,తుర్స కృష్ణబాబు, కుంజ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వ్యాప్తంగా మహిళలపై మొసలి కన్నీళ్లు కారుస్తున్న బిఆర్ఎస్ నాయకులు...!



వాస్తవాలను పక్క త్రోవ పట్టించేందుకే బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల నాటకాలు.

వేములవాడలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడాన్ని ఖండించిన బాలసాని శ్రీనివాస్ గౌడ్.

రాష్ట్ర మాజీ మహిళా గవర్నర్ తమిళ సై ని అవమానపరిచింది మీరు కాదా.

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 01 (అక్షరం న్యూస్):

వేములవాడలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడాన్ని జిల్లా డిసిసి కార్యదర్శి బాలసాని శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాల దుర్మార్గపు పాలనలో మహిళలకు జరిగిన అవమానాలు అన్యాయాలు నేటికి కళ్ళ ముందు కదలాడుతునే ఉన్నాయని విమర్శించారు. వాస్తవాల్ని పక్కదో పట్టించేందుకు ప్రయత్నించి ఇలాంటి చేష్టలకు పాల్పడటం సిగ్గుచేటు అని సాక్షాత్తు రాష్ట్ర గవర్నర్ తమిళ సైని ప్రస్తుత ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అవమానించిన తీరు తెలంగాణ సమాజం ఏనాటికి మర్చిపోదని అన్నారు. బీఆర్ఎస్ ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు అమ్మాయిలపై చేసిన దాడులు ఇంకా అందరికీ గుర్తున్నాయని నాడు కూడా ఇలా రోడ్డుపైకి వచ్చి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి ఉంటే, పదవుల నుంచి సస్పెండ్ చేసి ఉంటే నేటి నీ వాదనపు రోదనకు అర్థం ఉండేదని ఇద్దేవా అయన చేశారు..

## చేపల సొసైటీ నూతన సభ్యులకు మేకల మల్లిబాబు యాదవ్ చేతుల మీదుగా గుర్తింపు కార్డులు అందజేత..



ఖమ్మం/తల్లాడ ఆగస్టు 1 (అక్షరంన్యూస్)

కామేపల్లి మండలం కొమ్మి నేపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో కొమ్మి నేపల్లి- పండితాపురం గ్రామానికి చెందిన106మంది గిరిజనులు నూతన సభ్యత్వం స్వీకరించారు. సభ్యత్వ గుర్తింపు కార్డులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు మరియు పాలకవర్గ సభ్యులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలో గిరిజనుల చట్టం ప్రకారం చేపల సొసైటీలలో కొత్తగా గిరిజనులకు మాత్రమే సభ్యత్వం వచ్చే అవకాశం ఉందని, గత 50 సంవత్సరముల నుండికేవలం చేపల వృత్తిని ఆధారంగా చేసి జీవించుకునే కులాలకు సభ్యత్వ అవకాశం లేకుండా పోయిందని వాపోయారు. సొసైటీలోని గతంలోని సభ్యులు మరియు నూతన సభ్యులు ఐకమత్యంతో కలిసి పని చేసుకోవాలని, సూచించారు. కామేపల్లి మండలంలో గిరిజనులు, గిరిజనేతరులు అన్యోన్యంగా అన్నదమ్ముల్లాగా కలిసిమెలిసి ఉన్నారని, గిరిజన చట్టం గురించి అవగాహన కల్పించి, సంఘంలో సభ్యత్వం రావటానికి కృషి చేసిన సభ్యులు భూక్యా నాగేంద్రబాబుకు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్ కు మల్లి బాబు యాదవ్ అభినందనలు తెలిపారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన సంఘం సభ్యునికి 5000 రూపాయలు వితరణగా మల్లి బాబు యాదవ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, ఉపాధ్యక్షులు బండి నాగేశ్వరరావు మాజీ సర్పంచ్ బానోత్ నరసింహ నాయక్, మాజీ ఉపసర్పంచ్ ధరావతలాలు, శీలం పుల్లయ్య, ధరావత లక్ష్మ, గుగులోతు కిషన్, బండి పాపయ్య, చల్ల నరసింహారావు, మామిళ్ల చిన్న నరసయ్య, అయితనబోయిన వీరభద్రం రాయల నాగ శంకర్ తురక బిక్షం బత్తుల ఉపేందర్ చల్ల మల్లయ్య దేరంగుల తిరపయ్య, మొగిలి శ్రీను, మేకల లక్ష్మీనారాయణ,మరియు సంఘం నందు ఉన్న సభ్యులందరూ పాల్గొన్నారు.

## జక్కంపూడి దంపతులకు నివాళులర్పించిన సాధు రమేష్ రెడ్డి..



ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 1 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ ప్రేమలత భార్యాభర్తలు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సాదు రమేష్ రెడ్డి గురువారం ఆయన వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కిషోర్ ను పరామర్శించారు. ఇరువురు భార్య భర్తలు మృతి చెందటం బాధాకరమన్నారు. నివాళులర్పించిన వారిని కాంగ్రెస్ పార్టీ నాయకులు తాతా రఘురాం, సింగు రాజయ్య, మాదాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి.. నోరు అదుపులో పెట్టుకో...

- మహిళలకు అసెంబ్లీలో ఇచ్చే గౌరవం ఇదేనా..
- ఏ మొహం పెట్టుకుని వచ్చావని డిప్యూటీ సీఎం భట్టి అనడం అన్యాయం..
- మహిళలకు బీఆర్ఎస్ సముచిత స్థానం, గౌరవం కల్పించింది..
- తెలంగాణ ఆడబిడ్డలకు బేషరతుగా రేవంత్ రెడ్డి, భట్టి క్షమాపణ చెప్పాలి..
- కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి..
- ఎల్ఐసి ఆఫీస్ దగ్గర నల్లబ్యాడ్జీలతో నిరసన..
- భారీ సంఖ్యలో హాజరైన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు..



భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/ఆగస్టు 01/అక్షరం న్యూస్ :

సీఎం రేవంత్‌రెడ్డికి మహిళలు అంటే గౌరవం లేదని, నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే ప్రజాక్షేత్రంలో తగినమూల్యం చెల్లించుకోక తప్పదని, తెలంగాణ ఆడబిడ్డల పట్ల ఏ మాత్రం గౌరవం లేదని, అధికారం, అహంకారంతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారని.. ఆ వ్యాఖ్యలను సమాజమంతా ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు సూచనల మేరకు కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో ఎల్ఐసి ఆఫీస్ దగ్గర నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ... మహిళలకు పెద్ద పీట వేస్తామని, కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో సముచిత స్థానం కల్పిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు అసెంబ్లీలో ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. సీఎం వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఆడబిడ్డలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక స్థానం, గౌరవం ఉందని, కనీసం ఈ సోయి లేకుండా ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతవని.. ఆడబిడ్డలను నమ్ముకుంటే ముంచుతారంటూ.. జీవితం బస్టాండ్ పాలవుతుందంటూ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా తనస్థాయి మరిచి చేసిన నీచమైన వ్యాఖ్యలను అందరూ ఖండించాలన్నారు. మహిళలకు బీఆర్ఎస్ సముచిత స్థానం, గౌరవం కల్పించిందని, మా మహిళా శాసనసభ్యులపై అకారణంగా ముఖ్యమంత్రి నోరు పారేసుకున్నారన్నారు. ఈ అవమానం కేవలం సబితకు, సునితకు జరిగింది కాదని, తెలంగాణ ఆడబిడ్డలందకీ జరిగిన అవమానమన్నారు. మహిళలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందని ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మాట్లాడడం శోచనీయమన్నారు. కావాలనే ముఖ్యమంత్రి ఆడబిడ్డలను అవమానించారని, తెలంగాణ ఆడబిడ్డల ఉసురు ఆయనకు తగులుతుందన్నారు. తమ ఇద్దరు మహిళా నేతలు కష్టపడి ప్రజల మధ్యలో తిరిగి నేతలైన గొప్ప ఆడబిడ్డలని, ప్రజల దీవెనలు కార్యకర్తల ఆశీర్వాదం తో గెలిచి వచ్చినవాళ్లని, రేవంత్ లాగా పార్టీలు మారి పదవులు తెచ్చుకున్న వాళ్ళు కాదని విమర్శించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి బుద్ధి తెచ్చుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని, ఏ మొహం పెట్టుకుని వచ్చావని ఉపముఖ్యమంత్రి భట్టి అనడం అన్యాయమన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్నా ఏరోజైనా ఆడబిడ్డలను అవమానించిన దాఖలాలు లేవని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే దాదాపు వెయ్యి లైంగిక దాడి కేసులు నమోదయ్యాయంటే మహిళలకు రక్షణ ఏమాత్రం ఉందో అర్థం చేసుకోవచ్చని నిలదీశారు. ఇద్దరు మహిళా ప్రజాప్రతినిధులపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని రేవంత్, భట్టి క్షమాపణలు చెప్పాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, చుంచుపల్లి ఎంపీపీ బాదవశాంతి, ఎంపీటీసీ సంఘం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ, కౌన్సిలర్స్ వేముల ప్రసాద్, అంబుల వేణు, కో ఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, బి ఆర్ఎస్ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ పాషా, ఎండి ఖాజా భక్ష్, షమ్మీ మైనుద్దీన్ షరీఫ్ , జక్కుల సుందర్, పూర్ణ , వినోద్ తోగూర రాజశేఖర్, మాధవిలత, లలితమ్మ, స్రవంతి, రాణి, అపర్ణ , కరాటే శీను, తాండ్ర శీను, అరుణ్, అశోక్, దూడల కిరణ్, ఇక్బాల్ పాల్వంచ పట్టణ అధ్యక్షురాలు మంజుల తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలి...

.సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపంద) డిమాండ్...

ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 1 (అక్షరంన్యూస్)

కెసిఆర్ నిరంకుశ పాలన పోయి కాంగ్రెస్ పాలన వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేసింది ఆరు గ్యారెంటీలు ఇంకా అనే హామీలు మేనిఫెస్టోలో పెట్టింది రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడు నెలలు పూర్తయింది ఇచ్చిన హామీల్లో అమలులో విఫలమైందని

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా తెలిపారు.




గురువారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తల్లాడ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం తాసిల్దార్ కు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రేషన్ కార్డులు కొత్త పింఛన్లు ఇండ్లు ఇళ్ల స్థలాలు తదితర అనేక సమస్యల పరిష్కారం కోసం పేద ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్నారని తాము వృద్ధులు అవుతున్న తమ పిల్లలు పెరిగి పెద్దవాళ్లు అయి పెళ్లయి వేరుపడి ఇరుకుగా బతుకుతున్న పేదజీవులు వీటికోసం అలమటిస్తున్నారని కెసిఆర్ ఊరించి ఉబ్బించి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఎందుకు పనికి రాకుండా ఎవరో ఒకరికి మాత్రమే ఇచ్చారని కొత్త రేషన్ కార్డులు కొత్త పెన్షన్ లేక సంవత్సరాల కాలమైందని వారు ఆవేదన

వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం ఆరు గ్యారెంటీల పథకాలను అమలు చేస్తామని అధికారం వచ్చిన తర్వాత పథకాల అమలు చేయడంలో అలసత్వం వ్యవహరిస్తున్నారని తక్షణమే కొత్త రేషన్ కార్డులు ఇండ్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వారి డిమాండ్ చేశారు .రైతాంగ రుణాలను మొత్తం రద్దుచేసి కొత్త రుణాలు ఇవ్వాలని పంటల భీమా పథకం జూలై ఆగస్టు నెలలో అమలు చేయాలని రైతు భరోసా పది ఎకరాల వరకు అందించాలని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించాలని నిరుద్యోగ ఖాళీలపై శ్వేత పత్రం ప్రకటించి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని పోడు భూమి సాగుదారులందరికీ పట్టాలు ఇవ్వాలని సాగు హక్కుల్ని కల్పించాలని ఆరోగ్యశ్రీ బిల్లులు బకాయిలు వెంటనే చెల్లించాలని విద్యార్థులు ఉపకార వేతనాలు చెల్లించాలని వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12000 రూపాయలు జీవన భృతిని వెంటనే అమలు చేయాలని గృహ నిర్మాణం కోసం పది లక్షల రూపాయలు ఇవ్వాలని వారికి సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ కలవడం మండల కమిటీ సహాయ కార్యదర్శి డి. శ్రీనివాసరావు మండల కమిటీ సభ్యులు .జీ పుల్లమ్మ .జానీ. రమణ .రాఘవ .వెంకటేశ్వర్లు .ప్రవీణ్. నరసరావు. నారాయణ. కృష్ణ .జగన్. రామారావు. తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన గౌరవెల్లి ప్రాజెక్టు

మంత్రి పొన్నం చొరవతో గౌరవెల్లి పెండింగ్ పనులకు రూ.437 కోట్లు కేటాయింపు

క్యాబినెట్ నిర్ణయం పై కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ హర్షం



హానుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్ట 01(అక్షరం న్యూస్):

గత పది ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన హుస్నాబాద్ నియోజవర్గం లో ఉన్న గౌరవెల్లి ప్రాజెక్టుకు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో చక చక పనులు పూర్తవుతాయని కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ అన్నారు. గురువారం గౌరవెల్లి ప్రాజెక్టు పెండింగ్ పనులపై రాష్ట్ర క్యాబినెట్ లో తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. గౌరవెల్లి ప్రాజెక్టుతో పాటు ఎస్సార్ ఎస్పీ, ఐఎఫ్ఎస్సి లోని ప్యాకేజీ నంబర్-7 లోని పెండింగ్ పనులు పూర్తి చేయడానికి రూ.437 కోట్లు ప్రభుత్వం కేటాయించిందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తయితే లక్ష, 6 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని స్పష్టం చేశారు. ప్రాజెక్టు పై గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని, ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగాయని ఆరోపించారు. గతంలో పిసిసి చీఫ్ హెూదాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గౌరవెల్లి ప్రాజెక్టును సందర్శించారని, కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉండి ప్రాజెక్టును సందర్శించినప్పుడు కుర్చీ వేసుకుని ప్రాజెక్టు పూర్తి చేస్తానన్న కేసీఆర్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ప్రాజెక్టు పూర్తి కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ అహర్నిశలు కృషి చేశారని అన్నారు. త్వరలో గౌరవెల్లి ప్రాజెక్టు తో హుస్నాబాద్ నియోజవర్గంలో గోదావరి నీళ్లు చేరి పాడిపంటలతో సస్యశ్యామలం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పదవీ విరమణ అనేది ప్రతి వ్యక్తి జీవితంలోని మైలురాయి : చారుగుండ్ల



కేటిపిఎస్ 7వ దశ టిఆర్.వీకే.ఎస్ రీజినల్ అధ్యక్షులు తోట కోటేశ్వరరావు కు పదవి విరమణ సన్మాన కార్యక్రమం

భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /ఆగస్టు.01/ అక్షరం న్యూస్బీ పదవీ విరమణ అనేది ప్రతి వ్యక్తి జీవితంలోని మైలురాయి అని టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ అన్నారు. కేటిపిఎస్ 7వ దశ టిఆర్.వీకే.ఎస్ రీజినల్ అధ్యక్షులు తోట కోటేశ్వరరావు పదవీ విరమణ సందర్భంగా కేటీపీఎస్ ఏడవ దశ చీఫ్ ఇంజినీర్ పాలకుర్తి వెంకటేశ్వరరావు పదవీ విరమణ పొందిన తోట కోటీశ్వరరావు దంపతులను సన్మానించినారు. ఈ సందర్భంగా టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ ఆధ్వర్యంలో టిఆర్.వీకే.ఎస్ కేటిపిఎస్ కాంప్లెక్స్ లోని రాష్ట్ర నాయకులు, జెన్కో నాయకులు, రెండు రీజియన్స్ నాయకులు, బ్రాంచ్ నాయకులు, బిటిపిఎస్ నాయకులు, వైటీపీఎస్ నాయకులు, ఆర్టిజన్ నాయకులు మరియు సంఘ సభ్యులు పాల్గొని తోట కోటేశ్వరావు ను ఘనంగా సన్మానించినారు. ఈసందర్భంగా చారుగుండ్ల రమేష్ మాట్లాడుతూ తోట కోటేశ్వరరావు తన పదవి,ఉద్యోగ బాధ్యతలను మనసా వాచా నిర్వహించారని, ఆయన శేష జీవితం కుటుంభ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంభ సభ్యులు ,మిత్రులు ,వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరంలో గుంతలు పూడ్చచండి...



ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 1 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలో ప్రధాన రహదారులపై పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడ్డాయి అని, వెంటనే అధికారులు స్పందించి వాటిని వెంటనే పూడ్చచాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ డిమాండ్ చేశారు. గురువారం నూతన బస్టాండ్ ఎన్ ఎస్ టి రోడ్ పై బాగా లోతుగా వున్న గుంతలను సిపిఎం పార్టీ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ ఈమధ్య పడిన వర్షాలకు ఖమ్మం నగరంలో ప్రతి గల్లీలో అలాగే ప్రధాన రోడ్లపై పెద్ద గుంతలు ఏర్పడ్డాయి అని తెలిపారు. టూ వీలర్ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని, ఒకో సందర్భంలో అదుపు తప్పి కింద పడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై మేయర్ కు వినతిపత్రాలు ఇచ్చినట్లు తెలిపారు. వెంటనే గుంతలు పూడ్చేందుకు ఖమ్మం కమిషనర్, మేయర్, అధికారులు స్వయంగా కలుగజేసుకుని అందుకు తగిన నిధులు మంజూరు చేసి సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు జె వెంకన్న బాబు, భుక్యా ఉపేంద్ర నాయక్, ఎస్ కె హుస్సేన్, సిహెచ్ భద్రం, డి నాగరాజు, మల్లికార్జున్ రెడ్డి, నాగేశ్వరరావు, ఎస్ కె షఫీ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా మండలంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు..



ఖమ్మం/ వైరా ఆగస్టు 1 (అక్షరంన్యూస్)

వైరా మండలంలోని తాటిపూడి పంచాయతీ పరిధిలో జింకల గూడెం, తాటిపూడి అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. పుట్టిన వెంటనే ముర్రుపాలు పిల్లలకు ఇవ్వడం వల్ల ప్రయోజనాలు మరియు పాలిచ్చే పద్ధతులు బాలింత తీసుకోవాల్సిన జాగ్రత్తలు 'మరియు ఆహారం గురించిగర్భిణీ తీసుకోవలసిన ఆహారం జాగ్రత్తలు గురించి సిడిపిఓ జింకలగూడెం నందు తల్లులకు వివరించారు.ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం కొనసాగించాలని తెలియజేశారు. తాటిపూడి అంగన్వాడి కేంద్రం మనలో ఎసిడిపిఓ ధనమ్మ హాజరైనారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో వైరా 10వ సెంటర్ రెండో సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమానికి సూపర్వైజర్ మాలతి హాజరై. హెల్త్ డిపార్ట్మెంట్ నుంచి సిహెచ్ఓ ధనలక్ష్మి హాజరైనారు. ఈ వారోత్సవాలు ఆగస్టు ఒకటో తారీకు నుంచి ఏడో తారీఖు వరకు జరుగుతాయి తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతి శు క్రవారం శ్రావణమాసం ఉత్సవములు



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఆగస్టు.01/ అక్షరం న్యూస్‌బీ పాల్వంచ పట్టణ నవనగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాసం ఉత్సవములు సందర్భంగా ప్రతి శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి లక్ష్మీ అమ్మవారికి అభిషేకం జరపబడుతుందని, మరియు సాయంత్రం 6 గంటల నుండి శాస్త్రనామ కుంకుమ పూజ నిర్వహించబడుతుందని, శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా ఉత్సవములు ప్రారంభం గోదా అమ్మవారి కళ్యాణం, అభిషేకం 9 గంటల నుంచి జరగబడుతుందని, కావున భక్తులందరూ సకాలంలో దేవాలయంకు విచ్చేసి కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందగలరని శ్రీమన్ శేషాచార్యులు పిలుపునిచ్చారు.

## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పవిత్రతను కాపాడండి...!



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 01 (అక్షరం న్యూస్):

ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణ గోడను ఆనుకుని వివిధ తోపుడు బండ్లు పెట్టడమే కాకుండా మూత్రశాలకు కూడా ఉపయోగిస్తున్నా... అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి సుదూర ప్రాంతం నుండి వస్తుంటారు పోతుంటారు ఆలయం ముందుకు రాగానే దుర్వాసన వేగజలడంతో పాటు పోయే త్రోవ్వ కూడా చిన్నగా కావడంతో ఆలయం ముందు ట్రాఫిక్ జాము అవుతుంది భక్తులు చాలా ఇబ్బందులతో ఎదుర్కొంటున్న సమస్యలను ఇకనైనా ఆలయ అధికారులు చొరవ తీసుకొని అక్కడినుండి బండ్లు తొలగించి ఆలయ పవిత్రతను కాపాడాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు..

## రాష్ట్రంలో గిరిజనులు ఒకే రోజు తీజ్ పండగను జరుపుకోవాలి. లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్.

ఖమ్మం/తల్లాడ ఆగస్టు 1 (అక్షరంన్యూస్) గత పది సంవత్సరాలుగా తీజ్ పండుగను రాష్ట్రమంతా ఒకేసారి ఆషాఢ, శ్రావణ మాసాల్లో ఆగష్టు మొదటి శనివారం మొదలు పెట్టి రెండవ శని, ఆదివారాల్లో యువతకు సెలవులు ముగించే విధంగా నిర్వహిస్తూ. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గిరిజనులందరూ. వారం రోజులు ఈ పండును ఒకేసారి నిర్వహించుకోవాలని లంబాడీ హక్కుల పోరట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్. దశరథ్ నాయక్ అన్నారు. 2న శుక్రవారం గోధుమలు నానబెట్టాలి, 3న మొదటి శనివారం తీజ్ పండుగ ఆరంభం.. 4న ఆదివారం, బోరడీ తీజ్ 9న శుక్రవారం సాయంత్రం ధమోళీ తీజ్ 10న రెండవ శనివారము ( సెలవు) గణగోర్. తీజ్ 11న ఆదివారం ( సెలవు )కడావ్, తీజ్ ముగింపు విద్యాలయాల్లో, కార్యాలయాల్లో ఉన్న యువత, ఉద్యోగులు ఆరంభంలో రెండు రోజులు, ముగింపులో మూడు రోజులు (సెలవులు) తమ తమ తండాల్లో భాగస్వాములై నిర్వహించాలని దశరథ్ నాయక్ అన్నారు.

## సుప్రీం కోర్టులో ఎస్సీ వర్గీకరణ తీర్పు పట్ల నారాయణపురంలో సంబరాలు..



ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 1 (అక్షరంన్యూస్ )

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పు రావడం పట్ల గురువారం తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామంలో ఇందిరానగర్ యూత్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదురుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం యూత్ నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వర్గీకరణ కోసం అనేక పోరాటాలు, ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. ఎంతోమంది ఏబిసిడి వర్గీకరణ కోసం ప్రాణాలు కోల్పోయారని అన్నారు. దళిత వర్గాల అభ్యున్నత కోసం ఎస్సీ వర్గీకరణ తీర్పు అనుకూలంగా రావడం సంతోష కరమన్నారు. ఈ సందర్భంగా వారు ప్రతి

ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘసాని శ్రీహరి, మాజీ జెడ్పిటిసి కంచిపోగు వెంకటేశ్వర్లు, బంక రాము, తడిక మల్ల పుల్లయ్య, చాపలమడుగు లాజర్, గ్రామ పెద్దలు యలమంద, సిహెచ్ వెంకటేశ్వర్లు, సిహెచ్ రాజేష్,ఎస్ ప్రవీణ్, టీ నాగరాజు, సిహెచ్ రామకృష్ణ , ఎం చందు, ఎం చింటూ, టి శ్రీను, బి నవీన్, అబ్రహం, ఎస్ ప్రసాద్, ఎస్ జమలయ్య, కె సాయి భాను, ఎస్ భాస్కర్ రావు, సిహెచ్ సాయి, డి సుకుమార్, ఎం రవి, సిహెచ్ కృష్ణ, డి శ్రీను, మోతే బాలకృష్ణ, సంఘసాని శ్రీను, బంక యాకోబు, నాంద్రు బాబురావు, తడికమళ్ళ నరసింహారావు, చెన్నూరి అశోక్, తడికమల రాఘవులు, బంక నాగేశ్వరరావు, కంచపోగు నాగేశ్వరరావు, కంచపు కిషోర్, కర్ణ కంటి జానీ, కాంపల్లి ఆదాం, మొండితోక అనిల్, కే మురళి, సిహెచ్ నరేష్, కోట వంశీ, సంఘసాని సామేలు,గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి తీపి గుర్తు కావాలి

### కుటుంబాలు అండగా ఉండాలి..ఎన్ టి పి సి ఈడి



జ్యోతి నగర్ ఆగస్టు1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి రామగుండంలో ఉద్యోగం చేస్తూ పదవీ విరమణ పొందిన 9 మంది ఉద్యోగులను ఎన్టిపిసి యాజమాన్యం టౌన్షిప్ లోని కాకతీయ ఫంక్షన్ హాల్ లో బుధవారం రాత్రి ఘనంగా సత్కరించింది. పదవి విరమణ పొందిన జనరల్ మేనేజర్ గౌతమ్ కుమార్ హాల్దార్ ఏజీఎం సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి మేనేజర్ బి నాగేశ్వరరావు అధికారుల సంఘం అధ్యక్షుడు ఎం జె నాయుడు గుర్తింపు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల స్వామి పి ఆర్ సెక్షన్ అధికారి విష్ణువర్ధన్ రావు అబ్దుల్ కరీం కోటి డేవిడ్ జే ప్రభాకర్ రావు కుటుంబ సభ్యులతో సహ ఎన్టిపిసి యజమాన్యం తరపున ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజాన్ పండుగ షాలువలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మెమొంటోళ్లు బహూకరించారు.. ఈ కార్యక్రమంలో ఎన్ టి పి సి రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు ఇతర జనరల్ మేనేజర్లు ఏజీఎం విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈడి మాట్లాడుతూ పదవి విరమణ ప్రతి ఉద్యోగికి తీపి గుర్తుగా మారాలని అన్నారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులకు కుటుంబం అండగా ఉండాలని సూచించారు. దేశ పురోగతికి మూలాధారమైన విద్యుత్తు ఉత్పత్తి చేసే సంస్థలు పనిచేసిన ఉద్యోగులు అభినందనీయులని అన్నారు. ఎన్టిపిసి అభివృద్ధితోపాటు ఉద్యోగులు అధికారుల అభివృద్ధి కూడా కొనసాగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం కార్యదర్శి శ్రీనివాస్ గుర్తింపు యూనియన్ కార్యదర్శి రాజేశ్వర్, విజయేందర్ రెడ్డి శ్రీనివాస్ సత్యనారాయణ కొలీపాక సుజాత మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ - పొలంబాట...



రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తాం...

రైతులు విద్యుత్ పొదుపు పాటించాలి...

పెరుమళ్ళపెల్లి విజయ్ మహబూబాబాద్ డివిజనల్ ఇంజనీర్...

మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు1/అక్షరం న్యూస్...

కర్నాటి వరుణ్ రెడ్డి ఐఏఎస్ సీఎండీ /టీజీఎస్పీడీసీల్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా,గార్ల మండల పరిధిలోని అంజాపురం గ్రామంలో "విద్యుత్ శాఖ - పొలంబాట" కార్యక్రమాన్ని, రైతుల సమక్షంలో నిర్వహించారు. సుమారుగా 15 మంది రైతు సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. "విద్యుత్ శాఖ - పొలం బాట" ముఖ్య ఉద్దేశాన్ని మహబూబాబాద్ డివిజనల్ ఇంజనీర్ పెరుమళ్లపెల్లి విజయ్ వివరిస్తూ వంగిన స్తంభాలను సరి చేయడం,విరిగిన లేదా ప్రమాదకరంగా ఉన్న స్తంభాలు మార్చడం,కిందకు వేలాడుతూ ప్రమాదకంగా ఉన్న లూజు లైన్ ను సరి చేయడం మొదలగునవి పూర్తి చేస్తామన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తామన్నారు. రైతులు భద్రత సూత్రాలను మరియువిద్యుత్ పొదుపు పాటించాలని కోరారు. ముఖ్యంగా, రైతులు తమ మోటార్స్ దగ్గర, తగిన కెపాసిటీ కలిగిన కెపాసిటర్స్ ను వాడాలని కోరుతు, ప్రయోగాత్మకంగా వారికి కెపాసిటరును మోటర్ దగ్గర అమర్చి చూపించి తగ్గిన కరెంటు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో రైతులు కెపాసిటర్లను అమర్చుకోవడానికి ముందుకు వచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంపై రైతు సోదరులు హర్షం వ్యక్తం చేసి విద్యుత్ శాఖా పనితీరు పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే రైతులు తమ యొక్క సమస్యలను అధికారుల కు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గార్ల ఏ ఈ మహేంద్రబాబు,సాంబామూర్తి ఎఫ్.ఎం,శ్రీనివాస్ ఎల్ ఐ,తిరుపతి రెడ్డి ఎల్ఐ, విద్యుత్ శాఖ సిబ్బంది మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

## బూర్గంపహాడ్ పోలీసులచే మత్తు పదార్థాలు నిషేధిత అవగాహన కార్యక్రమం..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 1 (అక్షరంన్యూస్)

బూర్గంపహాడ్ మండల పోలీసుల బృందం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ లో గల ఐటీసీ ఎంఎస్కే, ప్రథమ్ వృత్తి విద్యా శిక్షణ కేంద్రం నందు యువతలో మాదకద్రవ్యాల నివారణ, రోడ్డు భద్రతా జాగ్రత్తలపై అవగాహన సదస్సు బూర్గంపహాడ్ ఎస్ఐ నాగ భిక్షం బృందంతో నిర్వహించారు. గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం ద్వారా కలిగే నష్టాలను,వీటి వలన వచ్చే అనర్ధాలను ప్రతి విద్యార్థి తప్పనిసరిగా తెలుసుకోవాలని సూచించారు. సరైన పత్రాలు, లైసెన్స్ లేకుండా ఎవరూ ఎటువంటి మోటారు వాహనాన్ని నడపడానికిఅనుమతించ కూడదనీ చెప్పారు. పరిసరాల్లో ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిగినట్లు గమనించినట్లయితే, 100కు డయల్ చేయడం లేదా దగ్గర్లోని పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలని విద్యార్థులను కోరారు. ఈ సదస్సుకు బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగ బిక్షం, ఏఎస్ఐ సత్యం,

హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, ఐటీసీ ఎంఎస్కే ప్రథమ్ వొకేషనల్ సెంటర్ భద్రాచలం క్లస్టర్ హెడ్ నరేష్‌కుమార్, ఉపాధ్యాయులు, ఎలక్ట్రికల్ సెంటర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గా గోలివాడ ప్రసన్న కుమార్ నియామకం.



జ్యోతి నగర్ ఆగస్టు ఒకటి పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సునిల్ జాదవ్ హైదరాబాద్ పార్టీ కార్యాలయం నుండి గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ని ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గా నియమిస్తూ నియమకపు ఉత్తర్వులను జారీచేశారు. ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ " నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గా నా నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ కి, రాష్ట్ర అధ్యక్షులు సునిల్ జాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, పెద్దపల్లి జిల్లాలో బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడానికి కృషిచేస్తానని, పార్టీలో అన్ని కమిటీలను వీలైనంత త్వరగా పూర్తిచేస్తానని, ప్రజా సమస్యలపై ఎన్సీపీ పార్టీ తరపున ప్రభుత్వం పై పోరాడతామని" అన్నారు. గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఎన్సీపీ పార్టీ జిల్లా అధ్యక్షునిగా నియమితులు కావడం పట్ల ఎన్సీపీ నాయకులు చల్లా ప్రవీణ్, సుంకె రాజు, గర్రెపెల్లి పరుశురాం, తాడిషెట్టి ప్రవీణ్, గడ్డం వెంకటేష్, సునిల్ , తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## అర్హులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు ఆసరా పింఛన్లు ఇవ్వాలనిర్యాలీ తాసిల్దార్ కార్యాలయం ధర్నా వినతి..




సిపిఐ ఎంఎల్ మాస్ లైన్

ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 1 (అక్షరంన్యూస్)

గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్

పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఇచ్చిన వాగ్దానాల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కొమరం భీమ్ సెంటర్ నుంచి గాంధీ బొమ్మ సెంటర్ అంబేద్కర్ సెంటర్ మీదుగా ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం తాసిల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ సంయుక్త మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు గుగులోత్ తేజ నాయక్, ఎన్ వి రాకేష్ లు మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇల్లు ,ఇళ్ల స్థలాలు, తదితర అనేక ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పేద ప్రజలు సంవత్సరాలకు ఎదురుచూస్తున్నారని కెసిఆర్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ పాలన వచ్చినా కూడా ఏడు నెలలు పూర్తయిన వాగ్దానాలు అమలుకు ఇంకా కార్యరూపం దాల్చలేదని ఆయన అన్నారు. మేనిఫెస్టో ఇచ్చిన విధంగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే చేస్తారని ఆశపడ్డారని పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వ తస్సారం వలన పేదలు ఆందోళనలో ఉన్నారని ఆయన అన్నారు. తక్షణమే రేషన్ కార్డులు ఇల్లు ఇళ్ల స్థలాలు ఆసరా పింఛన్లు గిరిజనులకు గిరిజనేతరులకు పోడు పట్టాలు ధరణి విద్యా వైద్యం తదితర సమస్యల పరిష్కరించాలని డిమాండ్తో చేశారు తక్షణమే ప్రభుత్వం స్పందించి పేదలకు 6 గ్యారంటీల అమలు చేయకుంటే ఈనెల, 8న కలెక్టరేట్ ముందు ఆగస్టు 21 చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు పులకాని సత్తిరెడ్డి స్వర్ణపాక అనసూర్య, ఎర్రన్న రాము ప్రసాదు అశోకు కృష్ణ సుబ్బయ్య రామారావు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం...



మెదక్, బ్యూరో, హత్నూర, ఆగస్ట్, 01( అక్షరం న్యూస్):
సంగారెడ్డి జిల్లా లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలభిషేకం ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు
మైసగల్ల బుచ్చేంద్ర మాదిగ మాట్లాడుతూ ఎస్ సి వర్గీకరణ కు సుప్రీం కోర్టు తీర్పు స్వాగతీస్తున్నమని మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ఫలితం దక్కిందని ఈసందర్భంగా మంద కృష్ణ మాదిగ చిత్రం పటానికి పాలాభిషేకం చేస్తూ టపాకాయ లు కాల్చి ఒకరినొకరు స్విట్లు పంచుకుంటూ సంబరాలు చేసుకుంటూ ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బుచ్చంద్ర మాదిగ ఒక ప్రకటనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్ద గీత మాతంగి చిరంజీవి సడకుల క్రిష్ణ మాదిగ డి అశోక్ మాదిగ ఎం జే ఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ ముత్తరగల్ల రాజు మాదిగ గందగల్ల ప్రసాద్ మాదిగ మిదిదోడ్డి రజీవ్ మాదిగ గంగేరి అనిల్ మాదిగ పోతురాజు శివ కుమార్ మాదిగ గంగేరి శ్రీనివాస్ మాదిగ ముక్కగల్ల బిక్షపతి మాదిగ నవీన్ డప్పు సత్యం లక్ష్మణ్ మాదిగ, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు మెదడు వాపు టీకాలు వేయించాలి : ఏర్వ కుమార స్వామి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 01/ అక్షరం న్యూస్ : చిన్నారులకు మెదడు వాపు వ్యాధి రాకుండా టీకాలు వేయించాలని నవ యువ యూత్‌క్లబ్ అధ్యక్షులు ఏర్వకుమార స్వామి అన్నారు. గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి సెక్టార్ గణేష్ నగర్ అంగన్వాడీ సెంటర్ లో మైలార్ దేవ్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెదడువాపు టీకాలు వేశారు. ఏఎన్ఎం, ఆశ వర్కర్లు 9 నెలల పిల్లల నుండి 15 సంవత్సరాల పిల్లల వరకు మెదడువాపు వ్యాధి నివారణకు జేఈ వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 9 నెలల పిల్లల నుంచి 15 సంవత్సరాల పిల్లల వరకు మెదడువాపు వ్యాధి నివారణకు జేఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా తల్లితండ్రులు ఇప్పించాలని కోరారు. మెదడువాపు వ్యాధి ఒక్కసారి వచ్చిందంటే జీవితాంతం ఇబ్బంది పడాలని, ఈ మేరకు తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శోభ, ఏఎన్ఎం వసంత, ఆశ వర్కర్లు లక్ష్మి, నాగవేణి, అనురాధ, రేణుక, రూపాదేవి తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ మండల విద్యాధికారిగా శంకర్ రాథోడ్ బాధ్యతల స్వీకరణ



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 01/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ మండల నూతన విద్యాధికారిగా బాధ్యతలు తీసుకోవడం సంతోషంగా ఉందని శంకర్ రాథోడ్ అన్నారు. గురువారం మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండల విద్యాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు నిరంతరం పాఠశాలల పర్యవేక్షణ చేపట్టడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చొరవ తీసుకోవడం జరుగుతుందని వివరించారు.

## స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : రాజేంద్రనగర్ సర్కిల్ డీసీ రవికుమార్





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 01/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం నిర్వహించిన సమావేశంలో పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమంలో అందరూ భాగస్వాములు అయ్యేలా చూడాలని, ప్రభుత్వ సూచనల మేరకు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

# మహోన్నతుడు హజ్రత్ తాజుద్దీన్ బాబా...

### నేడు సందల్ మహోత్సవాలు...

తాజుద్దీన్ బాబా హిజ్రీ 1268లో జన్మించారు. ఈ పుట్టిన తేదీని బాబా స్వయంగా ధృవీకరించారు. బాబా హజ్రత్ ఇమామ్ హసన్ మరియు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ కుటుంబానికి చెందినవారు. బాబా పూర్వీకులు మక్కా నుండి వలస వచ్చి భారతదేశంలోని మద్రాస్‌లో స్థిరపడ్డారు మరియు ఎక్కువగా మిలటరీలో పనిచేశారు. బాబా మద్రాసులో జన్మించారు మరియు తరువాత బాబా కమ్తికి మారారు. బాబా తల్లి గర్భవతిగా ఉన్నప్పుడు బాబా తండ్రి చనిపోయాడు. అతని తండ్రి పేరు హజ్రత్ సయ్యద్నా మౌలానా బద్రుద్దీన్. బాబా చిన్నతనంలోనే తన తల్లి మఖ్దూమా మొహతర్మా సయ్యదా అమ్మ మరియం బీబీ సాహెబాను కోల్పోయారు. అతని తల్లి మరణం తర్వాత అతని తల్లితండ్రులు హజ్రత్ షేక్ మీరాన్ మేజర్ బాబాను చూసుకున్నారు.



### జీవితం తొలి దశలో

బాబా తాజుద్దీన్ చిన్నతనంలో అనాథ బిడ్డగా అతని అమ్మమ్మ మరియు మేనమామ అబ్దుల్ రెహమాన్ వద్ద పెరిగాడు. అతను నాగ్‌పూర్‌లోని కమ్తిలో ఒక మదర్సాకు హాజరయ్యాడు, అక్కడ అతను తనను ఆధ్యాత్మిక మార్గంలో ప్రారంభించిన హజ్రత్ అబ్దుల్లా షా ఖాద్రీని కలుసుకున్నాడు.

ఖాద్రీ సూఫీ క్రమం నుండి మజ్జూబ్ సాలిక్ సన్యాసి అయిన హజ్రత్ మౌలానా సయ్యద్ అబ్దుల్లా షా సాహిబ్ తన గురువుతో (బాబా గురించి) "ఈ అబ్బాయికి బోధించాల్సిన అవసరం లేదు, అతను ఇప్పటికే నేర్చుకున్న వ్యక్తి" అని వ్యాఖ్యానించారు. అతను బాబా కోసం తన ఆశీర్వాదంగా యువ తాజుద్దీన్ బాబాకు కొన్ని డ్రైఫ్రూట్స్ మరియు గింజలను కూడా ఇచ్చాడు, ఇది చిన్న పిల్లవాడిని కొనసాగుతున్న ఆధ్యాత్మిక భ్రాంతిలో ఉంచుతుందని చెప్పబడింది. బాబా తన విద్యాభ్యాసం పూర్తి చేసి ఉర్దూ, ఇంగ్లీష్, అరబిక్ మరియు పర్షియన్ భాషలను అభ్యసించారు.

హజ్రత్ తాజుద్దీన్ బాబా యొక్క వైభవం నాగ్‌పూర్ ఆశ్రమం నుండి వ్యాపించింది, ఎందుకంటే అతను తరచుగ నాగ్‌పూర్‌లోని ఆశ్రమం వెలుపల మరియు కాంప్టీలోని వివిధ ప్రదేశాలలో కనిపించాడు. దీంతో ఆశ్చర్యపోయిన బ్రిటీష్ ఆర్మీ అధికారులు, సరైన పరిశోధనలు చేసి, ఆశ్రమంలో సరిగ్గా లాక్కెళ్లినట్లు గుర్తించారు. చివరికి దర్యాప్తు అధికారులు ఆయన శిష్యులుగా మారారు మరియు క్రమం తప్పకుండా ఆయనను సందర్శించడం ప్రారంభించారు.

బాబా ఆశీర్వాదం కోసం వచ్చే సందర్శకుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడంతో ఆసుపత్రి పుణ్యక్షేత్రంగా మారింది. తర్వాత మహారాజా బహదూర్ శ్రీమంత్ రఘోజీ రావ్ భోంస్లే, నాగ్‌పూర్ మహారాజా హజ్రత్ తాజుద్దీన్ బాబాకు శిష్యుడిగా మారారు మరియు రెండు వేల రూపాయల సెక్యూరిటీ డిపాజిట్‌కి వ్యతిరేకంగా ఆయన విడుదల కోసం గవర్నర్‌కు దరఖాస్తు చేసుకున్నారు. సెప్టెంబరు 21, 1908న, విడుదలైన తర్వాత, బాబాను మహారాజా 'ప్యాలెస్'కి తీసుకువచ్చారు. అప్పటి నుండి, ఇప్పుడు నాగ్‌పూర్ నగరం నడిబొడ్డున ఉన్న ఈ ప్యాలెస్, తాజుద్దీన్ బాబా యొక్క దైవిక పనికి బాబా కేంద్రంగా మారింది.

హజ్రత్ తాజుద్దీన్ బాబా, వారి కరుణకు పేరుగాంచిన ఇతర ఆధ్యాత్మిక వ్యక్తుల మాదిరిగానే, ధనవంతులు మరియు పేదలు ప్రాపంచిక బాధల నివారణ కోసం నిరంతరం సంప్రదిస్తారు మరియు అతని ఆశీర్వాదం లేకుండా మరియు భౌతిక కోరికలు లేకుండా ఎవరూ వదిలిపెట్టరు. ఆకాంక్షించారు. అతని కీర్తి అడవి మంటలా వ్యాపించింది మరియు ఆయనకు నమస్కరించడానికి వేలాది మంది శకర్దరలోని రాజభవనానికి వచ్చారు. తాజ్, ఈ పదానికి అర్థం, అన్ని వర్గాల నుండి మరియు అన్ని మత విశ్వాసాల నుండి వచ్చిన శిష్యుల ప్రవాహానికి దైవత్వం యొక్క కిరీటం.

1925 నాటికి బాబాకు దాదాపు 65 సంవత్సరాలు, మరియు బలహీనంగా మరియు అలసిపోయాడు. ఆగష్టు 1925లో బాబా ఆరోగ్యం చాలా క్షీణించింది, మరియు బాబాకు చికిత్స చేయడానికి మహారాజా రఘోజీ రావు నాగ్‌పూర్‌లోని ఉత్తమ వైద్యుల సేవలను పొందారు, కానీ ప్రయోజనం లేకపోయింది. తమ హజ్రత్ దర్శనం కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్న పెద్ద సంఖ్యలో భక్తులను ఆయన అనుమతిస్తారా అని బాబా అడిగారు మరియు బాబా యొక్క సంకల్పంతో, రాజుల రాజు నుండి చివరి ఆశీర్వాదం కోసం పెద్ద సంఖ్యలో వచ్చిన వారందరికీ ప్యాలెస్ తెరవబడింది. , సద్గురువుల తాజ్, హజ్రత్ తాజుద్దీన్ బాబా. 1925 ఆగస్టు 17వ తేదీన, బాబా భౌతిక రూపాన్ని విడిచిపెట్టారు, అయితే ఆయన తన భక్తులందరి హృదయాలలో ఎల్లప్పుడూ నిలిచి ఉంటారు.

**... మొహమ్మద్ షఫీ,సీనియర్ జర్నలిస్ట్,బెల్లంపల్లి**

## ఎమ్మెల్యే మదన్ మోహన్ జన్మ దిన వేడుకలు



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ఆగస్ట 1/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ జన్మదినోత్సవ వేడుకలను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కా ర్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో గురువారం ఘనంగా జరుపుకు న్నారు ఈ సందర్భంగా రక్తదాన శిబిరంతో పాటు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా అభిమానులు రాసిన పాటను ఆవిష్కరించారు. జన్మదిన కార్యక్రమంతో పాటు రక్తదాన శిబిరంలో పాల్గొనీ రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కురుమ సాయిబాబా కుడుముల సత్యం మాజీము న్సిపల్ చైర్మన్ మాజీ జడ్పిటిసిలు ఉషా గౌ డ్ చినబాలి సామెల్ సఖావత్ అలి తదిత రులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకు లుకార్యకర్తలుభారీ సంఖ్యలో పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేసిన మండల గూడెం గ్రామవాసి



జనగామ జిల్లా /రఘునాధపల్లి /(అక్షరం న్యూస్) ఆగస్టు 01: మండలంలోని
మండలగూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి బాబు, కల్యాణి దంపతులకు కొద్ది రోజుల క్రితం బాబు జన్మించాడు. పుట్టకతోనే శ్వాసకోస నాళం,ఆహార నాళం అతుక్కుపోయింది, గుండెలో రంధ్రం పడింది దీనితో పాటు ఒకే కిడ్నీ ఉండి అంకుర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాబు ఆపరేషన్ కు 7,00,000=00 రూ
లు అవసరం కాగా ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితులను చూసి చలించిపోయిన గ్రామానికి చెందిన అరూరి గంగ- ఎల్లేష్ దంపతులు బాధిత కుటుంబానికి 5000/- రూ.లు విరాళం అందించారు విరాళం అందించే దాతలు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని తల్లిదండ్రులు కోరారు

## జాబ్ క్యాలండర్ పై క్యాబినెట్ లో ఆమోదించి,



**నేడు అసెంబ్లీలో ప్రవేశపెడుతున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేసిన..టీ పిసిసి అధికార ప్రతినిధిడాక్టర్ లోకేష్ యాదవ్**

ఖమ్మం/ వైరా ఆగస్టు 1 ( అక్షరంన్యూస్)
ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలండర్ పై క్యాబినెట్ లో ఆమోదించి నేడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,క్యాబినెట్ మంత్రులు ప్రకటిస్తున్న నేపథ్యంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు లోకేష్ యాదవ్ , చరణ్ కౌశిక్ యాదవ్, గౌరీ సతీష్ లకు ,మీడియా మిత్రులకు అసెంబ్లీ లో సీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

## ఎస్సీ కార్పొరేషన్ నిర్వాహక అధికారినిగా డి సప్న



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ ఆగస్టు1(అక్షరం న్యూస్)
గంభీరావుపేట మండలం తెలంగాణ మహానాడు ఆఫ్ ఇండియా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక అధికారిగా డి డి స్వప్న బాధ్యతలు చేపట్టిన సందర్భంగా.మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగిందని ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏడబోయిన రాజు ఎక్స్ ఎం పి టి సి ఎగదండి స్వామి బరిగెల రాజుఎడబోయిన అనిల్ తదితరులు పాల్గొన్నారు

## శిక్షణను సద్వినియోగం చేసుకొని నైపుణ్యం మెరుగుపరచుకోవాలి...




జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 1 (అక్షరంన్యూస్)
శిక్షణ ను సద్వినియోగం చేసుకొని నైపుణ్యం మెరుగుపర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, నగరంలోని ఐటీ హబ్ ను సందర్శించి, నిర్వహిస్తున్న ఐటీ కంపెనీల కార్యకలాపాలను పరిశీలించారు. అనంతరం తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్, లెర్నెట్ స్కిల్స్ జనరేషన్ సంయుక్తంగా చేపడుతున్న ఫుడ్ అండ్ బేవరేజ్ (స్టీవార్డ్) నైపుణ్య శిక్షణ వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ పొందుతున్న విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖిగా శిక్షణ వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో మంచి విజయాలు సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలన్నారు. వృతి నైపుణ్య విద్యలో సామర్థ్యాలు పెంపొందించుకోవాలన్నారు. సబ్జెక్టులో వెనుకబడకుండా ప్రయత్న లోపం లేకుండా దృష్టి పెట్టాలన్నారు. వృతి విద్యలో సామర్థ్యాలు సాధించడంతో పాటు తెలుగు, ఇంగ్లీష్ భాషలలో చక్కగా మాట్లాడడం, భావ వ్యక్తీకరణ శక్తిని కలిగి ఉండేటట్లుగా తయారవ్వాలన్నారు. తమ తమ సబ్జెక్టులలో విద్యార్థులకు బోధించేటప్పుడు తప్పకుండా బోధనోపకరణాలను ఉపయోగిస్తూ అర్థం చేయించాలని కలెక్టర్ అన్నారు. జీతం కోసం కాదు, జీవితం కోసం ఉద్యోగం ముఖ్యమని ఆయన అన్నారు. చిన్న అవకాశం వచ్చినా వదులుకోవద్దని, పురోగతి వైపు మన లక్ష్యం ఉండాలని ఆయన తెలిపారు. తాను పలు ఉద్యోగాలు మారి, ఈ స్థాయికి వచ్చానని,కష్టపడితే తప్పకుండా ఫలితం ఉంటుందని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం మంచి ఉద్దేశంతో అనేక పథకాలు చేపడుతున్నదని, వాటిపై యువత అవగాహన పెంచుకోని, సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, లేకపోతే కుటుంబాలు చిన్నాభిన్నమవుతాయని ఆయన తెలిపారు. ఏ ఉద్యోగం వచ్చినా ముందడుగు వేయాలని, చిన్న పెద్ద తేడా లేకుండా ముందుకెళ్లాలని ఆయన సూచించారు. మహిళలు పెద్ద ఎత్తున ఉద్యోగాలు పొందాలని అర్థిక అభివృద్ధి సాధించాలని ఆయన అన్నారు. ప్రతి కుటుంబానికి ఉద్యోగం అవసరమని అవకాశాలను వినియోగించుకొని ఉద్యోగాలు పొందాలని అన్నారు. యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో వృత్తి విద్యలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ సందర్శన సందర్భంగా సెంటర్ రీజనల్ మేనేజర్ అశోక్ కుమార్ నాయక్, తదితరులు ఉన్నారు.

# జీవో నెంబర్ 22ను గెజిట్ చేసి సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలి



లిప్రభుత్వం సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలపై నిర్ణయం తీసుకోవాలిలి

ఐఎఫ్టియు ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ డిమాండ్

జ్యోతి నగర్ ఆగస్టు1 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

ఐఎఫ్టియు అనుబంధం ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గోదావరిఖనిలో వివిధ సింగరేణి కాంట్రాక్టు సెక్షన్లలో గేట్ మీటింగ్ లు గురువారం నిర్వహించారు. జ

. లిఈ మీటింగ్ కు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ హాజరై మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలపై ఇంతవరకు నిర్ణయం తీసుకోలేదు. ఇప్పటికే ఇఫ్టయు ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రతిపక్ష నేతలు అందరికీ, కోల్డ్ బెల్ట్ శాసనసభ్యులందరికీ, కోల్డ్ బెల్ట్ మంత్రులందరికి సింగరేణి కాంట్రాక్టు కార్మికుల స్థితిగతులపై వివరిస్తూ వేతనాలు పెంచాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. గత 18 రోజుల సమ్మె సందర్భంగా జీవో నెంబర్ 22 గెజిట్ చేస్తే దానిని సింగరేణిలో అమలు చేస్తామని సింగరేణి యాజమాన్యం ప్రభుత్వానికి లేఖ రాసింది. అప్పటి ప్రభుత్వం గెజిట్ చేయకపోవడంతో జీవో 22 కోల్డ్ స్టోరేజీలో పడింది. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలన్న చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా జీవో నెంబర్ 22ను గెజిట్ చేసి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఆ జీవోను వర్తింపజేస్తే కాంట్రాక్ట్ కార్మికులకు కొంతమేరకు లాభం కలుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గెజిట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేనట్లయితే సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఐక్యం చేసి చలో హైదరాబాద్, చలో అసెంబ్లీ కార్యక్రమాలకు పిలుపుని ఇవ్వాల్సిన వస్తుందని, సింగరేణి వ్యాప్తంగా నిరవదిక సమ్మెకు సైతం పిలుపునివ్వాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం. సింగరేణి కాంట్రాక్టు కార్మికులంతా కూడా జీవో నెంబర్ 22ను గెజిట్ చేసి అమలు చేయాలని డిమాండ్తో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు ఇస్తున్నాం. లిఇంకా ఈ సమావేశాలలో ఐఎఫ్టియు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కొయ్యడ శంకర్, మాట్ల సమ్మయ్య, రామగుండం రీజియన్ నాయకులు ఆర్ .కళావతి, ఎం సతీష్, కుమార్, ఆర్ శ్రీనివాస్, ఎర్రల సారయ్య, పి రాజేందర్, కొయ్యడ వెంకటేష్, పద్మ,గుండ్ల పోశం, గొట్టే లక్ష్మీనారాయణ, అంజయ్య, సబిత, సమ్మక్క,లక్ష్మి, టి శంకర్, రమేష్, శనిగరపు కృష్ణ, చిన్నయ్య, వెంకటేష్, జన్నారపు మధు, కొయ్యడ సురేష్ తదితరులు పాల్గొన్నారులి

# ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత



హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 01(అక్షరం న్యూస్):

గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం నేడు విద్యార్థులకు శాపంగా మారింది. ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి సుమారుగా 80 మంది విద్యార్థులకు విద్యాభ్యాసం చేస్తున్నారు. పాఠశాలలో ఐదుగురు ఎస్ జి టి ఉపాధ్యాయులు ఉండగా, అందులో ముగ్గురు ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారు. బదిలీపై వెళ్లిన వారి స్థానంలో డిప్యూటేషన్ పై ఉపాధ్యాయులను సర్దుబాటు చేయకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో మౌలిక సదుపాయాలు కల్పించినప్పటికీ విద్యాబోధన చేసే ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉత్తమ బోధన అందించేందుకు డిప్యూటేషన్ పై ఉపాధ్యాయులను భర్తీ చేయాలని, విద్యార్థులకు నష్టం కలిగించకుండా విద్యాధికారులు న్యాయం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. దీనిపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ రెడ్డి ని వివరణ కోరగా బదిలీపై వెళ్లిన వారి స్థానంలో డిప్యూటేషన్ పై వేరే ఉపాధ్యాయులను నియమించాలని ఇన్చార్జి ఎంఈఓ వెంకటేశ్వర్లను కోరినట్లు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ పైన సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాము .. బీపీ నాయక్



జనాభా దమాషా ప్రకారం అందరికీ సమాన న్యాయం, అందరికీ సమాన అవకాశాలు కాంగ్రెస్ తోనే సాధ్యం...

ఖమ్మం /వైరా ఆగస్టు 1 (అక్షరంన్యూస్)

ఎస్సీ వర్గీకరణ పైన సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామంటూ కాంగ్రెస్ నేత బీపీ నాయక్ అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే తమ అభిప్రాయాన్ని మీడియాకు తెలియజేస్తూ గతంలో పలుమార్లు ఎస్సీ వర్గీకరణ చేయాల్సిందే కేంద్ర మంత్రులకు కొన్ని నివేదికలను అందజేశామని గుర్తు చేశారు. వర్గీకరణ అంశానికి కట్టుబడి ఉన్నామని, సమాజంలో అందరికీ సామాజిక న్యాయం జరిగేలా తీర్పురావడం హర్షణీయమని అన్నారు. జనాభా దమాషా ప్రకారం లిఎవరు ఎంతో వారికి అంత సిద్ధాంతంతో ప్రతి వర్గానికి న్యాయం చేయడం కాంగ్రెస్ విధానమని, ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మరియు భట్టి విక్రమార్క ద్వయం ఆధ్వర్యంలో దేశంలోనే మొట్టమొదటిసారిగా వర్గీకరణ చేసిన రాష్ట్రంగా తెలంగాణ ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇంచార్జ్ ఎంపీడీఓ గా ఖాజా మైనొద్దిన్



కరీంనగర్ /చిగురుమామిడి/

చిగురుమామిడి మండల పరిషత్ కార్యాలయంలో సూపరిడెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఖాజా మైనొద్దిన్ ఇన్చార్జ్ ఎంపీడీవో గా గురువారం బాధ్యతలు చేపట్టారు. ఎంపీడీవో మధుసూదన్ ఉన్నత చదువుల కోసం మూడు నెలలు సెలవు పై వెళ్లడంతో, ఎంపీడీవో గా ఖాజా మైనుద్దీన్ బాధ్యతలు చేపట్టారు.

# యువకుడి అదృశ్యం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు1/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ల క్ష్మాపూర్ గ్రామానికి చెందిన రొంపల్లి పోశెట్టి అదృష్టమైనట్లు ఎల్లారెడ్డి పట్టణ ఎస్సైబొజ్జ మహేష్ తెలిపారు పొలం వద్ద పనిచేయ డంలేదని మామ సిద్దయ్య మందలించడం తో ఈనెల29న ఇంట్లో నుంచి బయటికి వె ళ్లిన పోశెట్టి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికారని ఆచూకీలభించకపోవడంతోమామసిద్దయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసుకునిదర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు

# మండలంలో భారీగా గ్రామ పంచాయతీ కార్యదర్శుల బదిలీ

కరీంనగర్ /చిగురుమామిడి /ఆగస్టు 01(అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలం లో పదిమంది గ్రామపంచాయతీ కార్యదర్శులు బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. చిగురు మామిడి, కొండాపూర్, రామంచ, గునుకుల పల్లె, ఓగులాపూర్, పీచుపల్లె, నవాబుపేట్, సీతారాంపూర్, చిన్న ముల్కనూర్, గాగిరెడ్డిపల్లె గ్రామ ల పంచాయతీ కార్యదర్శులు ఇతర మండలాలకు బదిలీ అయ్యారు.

# పరాన్నజీవులు, వైరస్‌ల ద్వారా సంక్రమించే వ్యాధుల నివారణకు సిద్ధంగా ఉండాలి



జిల్లా టి.హబ్ ను తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి :ఎల్.భాస్కర్ నాయక్

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.01/ అక్షరం న్యూస్ బీ

పరాన్నజీవులు, వైరస్‌ల ద్వారా సంక్రమించే వ్యాధుల నివారణకు సిద్ధంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎల్.భాస్కర్ నాయక్ టి.హబ్ సిబ్బందికి సూచించారు. గురువారం కొత్తగూడెం పట్టణ ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలోని టి.హబ్ ను డిఎం.హెచ్.ఓ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు,వెక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధులతో బాధపడే రోగులకు తక్షణ వైద్యం అందించేందుకు వ్యాధికారకాలను (రి.ఎజెంట్స్) ను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నవారిని పరామర్శించారు.

# ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం



సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణపై చారిత్రక తీర్పునివ్వడం శుభపరిణామం.

డిసిసి అధికారప్రతినిధి: దాసరి ప్రవీణ్ కుమార్ నేత

కరీంనగర్/ చిగురుమామిడి /ఆగస్టు 01(అక్షరం న్యూస్)

దశాబ్దాలుగా వెనుకబడ్డ ఎన్నో పేద కులాలకు ఈ చరిత్రాత్మక తీర్పు వల్ల న్యాయం జరుగుతుందని, ఎస్సీ వర్గీకరణ మీద సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కాంగ్రెస్ పార్టీ తరపున హర్షం వ్యక్తం చేస్తున్నట్లు డిసిసి అధికారప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ఇది ఒక చారిత్రత్మక గట్టమని ఎస్సీల్లో ఉన్న ఉప కులాలకు, ముఖ్యంగా మాదిగలకు సమానంగా రిజర్వేషన్ అందుతుందని ఆయన పేర్కొన్నారు. 30ఏండ్ల నుండి వర్గీకరణ పోరాటం చేసిన మంద కృష్ణ మాదిగ కి , ఉద్యమకారులందరికీ దాసరి అభినందనలు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 2023 డిసెంబర్ 23న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మరియు అడ్వకేట్ జనరల్ ను సుప్రీంకోర్టుకు పంపించి వర్గీకరణపై సుప్రీంకోర్టులో న్యాయ నిపుణులతో వాదనలు వినిపించారని తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రయత్నం ఫలించిందని దాసరి ప్రవీణ్ నేత వివరించారు. సుప్రీంకోర్టు తీర్పు అనుగుణంగా ఏబీసీడీ వర్గీకరణ అమలుపై అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని, ఇప్పుడు అమలులో ఉన్న ఉద్యోగ నోటిఫికేషన్లలో కూడా మాదిగ, మాదిగ ఉప కులాలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఇందుకోసం అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొస్తామని న్యాయస్థానం తీర్పు చెప్పిన నేపథ్యంలో గురువారం శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారని దాసరి ప్రవీణ్ కుమార్ నేత పేర్కొన్నారు.

# పండుగలా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ ఆగస్టు 1/అక్ష రంన్యూస్:

ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మె ల్యే మదన్ మోహన్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి పట్టణ కేంద్రంలోని మోడల్ పాఠశాల బాలికల పా ఠశాలతో పాటు మైనారిటీ గురుకుల పాఠ శాలలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఘ నంగా జరుపుకున్నారు కాంగ్రెస్ పార్టీ మైనా రిటీ అధ్యక్షుడు సయ్యద్ గఫార్ పాఠశాల విద్యార్థులతో కేక్ కట్ చేసి చాక్లెట్లను పంచి పెడుతూ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులు విద్యార్థి దశనుండే చదువుతోపాటు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాల ని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్ అజయ్ ఘాజి అ శ్వక్ వసీం పైసల్ ఇమ్రాన్ సుమీర్ తదితరు లు పాల్గొన్నారు

# పద్మ ప్రతిభ పురస్కార్ కార్యక్రమంలో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి...



మెదక్, బ్యూరో, హత్నూర, ఆగస్టు ,01( అక్షరం న్యూస్):

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని హత్నూర గ్రామంలో బాదే పద్మాబాయి బాలకృష్ణ రావు గార్ల జ్ఞాపకార్థం పద్మ ప్రతిభ పుష్కర్ కార్యక్రమం అజయ్ మారుతి రావు ఆధ్వర్యంలో నిర్వహించారు ముఖ్య అతిథులుగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆయన చేతుల మీదగా విద్యార్థులకు స్కాలర్ షిప్ ఉత్తమ పొదుపు సంఘాల సభ్యులకు సన్మానిస్తూ 1000 లీటర్ల మినరల్ మినీ వాటర్ ట్యాంక్ ప్రారంభించారు గ్రామపంచాయతీకి స్వీట్ లైట్లు 10 వ తరగతి మంచి ర్యాంక్ సాధించిన విద్యార్థులకు సహాయం అందించిన పొలిటికల్ స్ట్రాటేజిస్ట్ సోషల్ వర్కర్ అజయ్ మారుతి రావు మాట్లాడుతూ

మూడు సంవత్సరాలుగా విద్యార్థుల పై చదువు కోసం స్కాలర్స్ షిప్ ఇస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో పలు సౌకర్యాలు కలిపిస్తూ పేద ప్రజలకు ఆపద సమయంలో ఆర్థిక సహాయాన్ని అందిస్తూ వైద్య సహాయం అందిస్తూ వృద్దులకు చేయూతనిస్తూ క్రీడాకారుకు సహాయం చేస్తూ ప్రజలకు ఎల్లవేలలా అండగా ఉంటూ సమాజ సేవకోసం నా వంతు సాయ శక్తులతో అందిస్తానని అతిథులకు ఘనంగా శాలువలతో సన్మానిస్తూ అజయ్ మారుతీ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ మాజీ సర్పంచ్ లు వీరాస్వామి గౌడ్ కొన్యాల వెంకటేశ్ ఆకుల కిష్టయ్య ఉమ్మడి మెదక్ జిల్లా ప్రైవేటు కళాశాలల అధ్యక్షులు దుర్గేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పోట్ల చెరువు నరేందర్ ఆకుల నరేందర్ పేంటేష్ రాములు నల్లోల్ల పెంటయ్య చెన్నారెడ్డి అబ్దుల్ ఖదీర్ లతీఫ్ వల్లి గారి సాయికుమార్ మహిళా సంఘ సభ్యులు విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీవో

మండలంలో 217ఎకరాల భూమి కాలువల కింద సర్వే



కరీంనగర్/ చిగురుమామిడి /ఆగస్టు01 (అక్షరం న్యూస్)

చిగురుమామిడి తహసీల్దార్ కార్యాలయాన్ని కరీంనగర్ రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ధరణి రిజిస్టర్లను తనిఖీ చేసి,రెవెన్యూ సిబ్బందితో మాట్లాడారు. తాహశీల్దార్ కార్యాలయంకు వచ్చే రైతులతో,ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని సూచించారు.తహసిల్దార్ కార్యాలయంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టు కింద తీస్తున్న కాలువలలో భాగంగా చిగురుమామిడి మండలంలోని 17గ్రామాల్లో 217ఎకరాల భూమిని కాలువల కింద సర్వే చేసినట్లు చెప్పారు. గత 20రోజుల నుండి రెవెన్యూ సిబ్బందితో కలిసి యుద్ధ ప్రాతిపదికన పూర్తిస్థాయి సర్వే చేపట్టి కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందించాలన్న లక్ష్యంతో నిరంతరం పనిచేస్తున్నట్లు ఆర్డీవో తెలిపారు.

# 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి దక్కిన ఫలితం...



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం...

ఖమ్మం/తల్లాడ ఆగస్టు 1 (అక్షరంన్యూస్)

మాదిగ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఏబిసిడి వర్గీకరణ కావాలని గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ ఆధ్వర్యంలో చేస్తున్న ఉద్యమానికి భారత సుప్రీం ధర్మాసనం ఏబిసిడి వర్గీకరనను అమలు చేయాలని తీర్పునివ్వడం జరిగిందన్నారు. అందుకు అభినందనలు తెలియజేస్తూ 30 సంవత్సరాలుగా పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ విజయం సాధించిన సందర్భంలో ఎమ్మార్పీఎస్ నాయకులు భాజపా నాయకులు కలసి తల్లాడ పురవీధులలో ఊరేగింపు చేస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ భాజపా నాయకులు మాట్లాడుతూ ఈ రిజర్వేషన్ కు పూర్తిగా మద్దతు పలికి రిజర్వేషన్ అమలు కావటానికి సహ సహకరించిన భారతీయ జనతా పార్టీ పెద్దలకు భారత ప్రధాని నరేంద్ర మోడీ కి

30 సంవత్సరాలపాటు రిజర్వేషన్ కోసం పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు మంద కృష్ణ కి ఈ 30 సంవత్సరాల పాటు వారి అడుగుజాడల్లో నడిచి పోరాటం చేసినటువంటి ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కరికి ఈ ఉద్యమానికి సహకరించినటువంటి అన్ని వర్గాల ప్రజలకు నాయకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ రిజర్వేషన్ల అమలు జరగడం కోసం ప్రత్యేకంగా కృషిచేసి శ్రద్ధ వహించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ కి ఉద్యమ యోధులు మందకృష్ణ కి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తో పాటు భారతీయ జనతా పార్టీ నాయకులు ఆపతి వెంకట రామారావు, చల్లా నాగులు, తేజావత్ బాలాజీ, నాయక్ గాదె కృష్ణారావు, వాడవల్లి నాగేశ్వరరావు, రాయల రమేష్, గొల్లమందల నరేష్, చల్లా కృష్ణ, చల్లా నరేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు, ఇసనపల్లి అశోక్, డి వెంకటేశ్వర్లు, ఆశీర్వాదం, గొడ్ల వెంకటరత్నం, గొడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 30 సంవత్సరాల కళ ఫలించిన వేళ ఈరోజు



చొప్పదండి/ కరీంనగర్,ఆగస్టు 01 (అక్షరం న్యూస్ )

30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ఎందరో మాదిగ అమరవీరుల కు అంకితం ఇస్తూ, మాదిగ జాతి స్వతంత్రము వచ్చి 74 సంవత్సరాలు అవుతున్నా కూడా తన జాతి బిడ్డలు ఒక్క అత్యున్నత ఉద్యోగాలను పొందలేకపోయారని, ఏబిసిడి వర్గీకరణకు సహకరించిన మేధావులకు జస్టిస్ చంద్ర చూడ్, మందకృష్ణ మాదిగ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, తీర్పు రాగానే అమలుపరిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉద్యమాభి వందనాలను ఎమ్మార్పిఎస్ యూత్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దీకొండ కుమార స్వామి తెలిపారు. గురువారం రోజు కోర్టు ఎస్సీ వర్గీకరణ ఏ బి సి డి లు అలాగే ఎస్సీల లో ఉన్నటువంటి 59 ఉపకులాల వారికి రిజర్వేషన్లు ఏ రాష్ట్ర పరిధి ఆ రాష్ట్రంలోనే ఈ వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడం జరిగిందని, అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మీకు అండగా ఉంటదని, వర్గీకరణకు తెలంగాణ రాష్ట్రంలో కట్టుబడి ఉన్నామని అన్నారని కుమారస్వామి అన్నారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ అధ్యక్షులు మేడి పాపన్న వర్గీకరణ కొరకు ఎంతో పోరాడరని ఆయన అన్నారు మ్

ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ కరీంనగర్ జిల్లా యూత్ అధ్యక్షులు దీకొండ కుమారస్వామి మాదిగ మాట్లాడుతూ వర్గీకరణ మా జీవిత లక్ష్యం, ఎన్నో ఇబ్బందులు పడి ఎన్నో కష్టాలు పడి, అనుకున్న లక్ష్యాన్ని సాధించామని, వర్గీకరణ ఏ బి సి డి లు అయిన తర్వాత. విద్యార్థుల రిజర్వేషన్, ఉద్యోగస్తుల రిజర్వేషన్, వికలాంగుల రిజర్వేషన్, ఏ పదవులు అయినా రిజర్వేషన్ ప్రకారంగ వర్తిస్తాయి అని అన్నారు.

## తెలంగాణ ఆడబిడ్డలకు బేషరతుగా సీఎంరేవంత్ రెడ్డి, భట్టి క్షమాపణ చెప్పాలి

సీఎం రేవంత్ రెడ్డి.. నోరు అదుపులో పెట్టుకో... మహిళలకు అసెంబ్లీలో ఇచ్చే గౌరవం ఇదేనా..!?

ఏ మొహం పెట్టుకుని వచ్చావని ఒక మహిళను డిప్యూటీ సీఎం భట్టి అనడం అన్యాయం

మహిళలకు బీఆర్ఎస్ సముచిత స్థానం, గౌరవం కల్పించింది కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ : కాపు సీతాలక్ష్మి

ఎల్ఐసి ఆఫీస్ దగ్గర నల్లబ్యాడ్జీలతో నిరసన, భారీ సంఖ్యలో హాజరైన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /ఆగస్టు.01/ అక్షరం న్యూస్‌బీ సీఎం రేవంత్‌రెడ్డి , ఉపముఖ్యమంత్రి భట్టి కి మహిళలు అంటే గౌరవం లేదని, నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు సూచనల మేరకు కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో ఎల్ఐసి ఆఫీస్ దగ్గర నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ... మహిళలకు పెద్ద పీట వేస్తామని, కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో సముచిత స్థానం కల్పిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు అసెంబ్లీలో ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. సీఎం వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఆడబిడ్డలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక స్థానం, గౌరవం ఉందని, కనీసం ఈ సోయి లేకుండా ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతవని, ఆడబిడ్డలను నమ్మకుంటే ముంచుతారంటూ.. జీవితం బస్టాండ్ పాలవుతుందంటూ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా తనస్థాయి మరిచి చేసిన నీచమైన వ్యాఖ్యలను అందరూ ఖండించాలన్నారు.ప్పటికైనా ముఖ్యమంత్రి బుద్ధి తెచ్చుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని, ఏ మొహం పెట్టుకుని వచ్చావని ఉపముఖ్యమంత్రి భట్టి అనడం అన్యాయమన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నా ఏరోజైనా ఆడబిడ్డలను అవమానించిన దాఖలాలు లేవని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే దాదాపు వెయ్యి లైంగిక దాడి కేసులు నమోదయ్యాయంటే మహిళలకు రక్షణ ఏమాత్రం ఉందో అర్థం చేసుకోవచ్చని నిలదీశారు. ఇద్దరు మహిళా ప్రజాప్రతినిధులపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని రేవంత్, భట్టి క్షమాపణలు చెప్పాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, చుంచుపల్లి ఎంపీపీ బాదవశాంతి,ఎంపీటీసీ సంఘం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ, కౌన్సిలర్స్ వేముల ప్రసాద్, అంబుల వేణు, కో ఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, బి ఆర్ఎస్ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ పాషా, ఎండి ఖాజా భక్ష్, షమ్మీ ,మైనుద్దీన్, షరీఫ్ ,జక్కుల సుందర్ , పూర్ణ ,వినోద్, తోగరు రాజశేఖర్, మాధవిలత, లలితమ్మ, స్రవంతి, రాణి, అపర్ణ , కరాటే శీను,తాంద్ర శీను, అరుణ్, అశోక్, దూడల కిరణ్, ఇక్బాల్ పాల్వంచ పట్టణ అధ్యక్షురాలు మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి: మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు.



ప్రభుత్వం మహిళలను చిన్న చూపు చూస్తుంది.

ఆడపడుచుల పైన దౌర్జన్యం చేసే ప్రభుత్వం ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే : రూపరెడ్డి

మహిళలను అవమానపరిచే సీఎం డిప్యూటీ సీఎం క్షమాపణ చెప్పాలి : రాష్ట్ర నాయకురాలు కీర్తి లత

సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చెయ్యాలి అని మహిళా నాయకులు డిమాండ్ చేశారు.

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 01/ అక్షరం న్యూస్ : మహిళా శాసన సభ్యురాళ్లపై నిండు అసెంబ్లీలో అణుచిత వాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని మణికొండ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ధన్‌రాజ్, మహిళా అధ్యక్షురాలు రూపరెడ్డి డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి వాఖ్యలను నిరసిస్తు గురువారాం మణికొండలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాయదుర్గం పోలీసులు దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకోని బీఆర్ఎస్ నాయకులను స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఇలాంటి వాఖ్యలు చేయడం హేయమైన చర్య అన్నారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సబబు కాదన్నారు. సీఎం మహిళల పట్ల అనుచితంగా మాట్లాడటం ఏంటని ప్రశ్నించారు.వెంటనే వ్యాఖ్యలను ఉపసంహరించుకుని తెలంగాణ ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కీర్తిలతా గౌడ్, కౌన్సిలర్ నవీన్‌కుమార్, అందె లక్ష్మణ్‌రావు, శ్రీకాంత్, సురేఖ, రేఖా, సింధు, మంజు, సుమ, ఉపేంద్రనాథ్‌రెడ్డి, , రాజేంద్రప్రసాద్, భాను, ఆరిఫ్, మహేష్, రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 5 నుంచి 9 వరకు రాష్ట్రంలో పారిశుద్ధ్యం పచ్చదనం పెంపొందించేందుకు ప్రభుత్వం




స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలి...

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

ఖమ్మం /తల్లాడ ఆగస్టు 1( అక్షరంన్యూస్)

ఆగస్టు 5 నుంచి 9 వరకు రాష్ట్రంలో పారిశుధ్యం పచ్చదనం పెంపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం క్రింద గ్రామాలు, పట్టణాలలో చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలు, షెడ్యూల్ ను సీఎస్ వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, పారిశుద్ధ్యం, గ్రీనరీ ని పెంచడమే లక్ష్యంగా రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని ఆగస్టు 5 నుంచి ఆగస్టు 9 వరకు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఆగస్టు 5న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో, ప్రతి పట్టణ వార్డులో స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించాలని, ఆగస్టు 6న త్రాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, ఆగస్టు 7న మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలను పూడ్చడం, ఆగస్టు 8న సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, ఆగస్టు 9న డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమ నిర్వహణకు గ్రామ స్థాయిలో, మున్సిపల్ వార్డు స్థాయిలో ప్రత్యేక బృందాలను జిల్లా కలెక్టర్ నియమించాలని అన్నారు. ప్రతి గ్రామానికి మండల స్థాయి అధికారిని, మున్సిపల్ వార్డులకు గెజిటెడ్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించాలని, గ్రామ స్థాయి బృందంలో పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి, ఆశా వర్కర్, గ్రామ సంఘంలోని 3 ఆఫీస్ బేరర్స్, ఇతర గ్రామస్థాయి సిబ్బంది , వార్డ్ బృందంలో స్థానిక కౌన్సిలర్/కార్పొరేటర్, వార్డు అధికారి ప్రత్యేక అధికారి, రిసోర్స్ పర్సన్స్ అధ్యక్షులు ఉంటారని సీఎస్ తెలిపారు. గ్రామాలు, వార్డులలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాలను ప్రత్యేక అధికారులు పర్యవేక్షించి నివేదికలను ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ కు సమర్పించాలని పేర్కొన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కోసం ఏర్పాటు చేసిన బృందాలు క్షేత్రస్థాయిలో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యేలా కృషి చేయాలని అన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం సక్రమంగా అమలయ్యే విధంగా జడ్పి సీఈఓ , డిఆర్డిఓలు జిల్లా పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని అన్నారు. భవిష్యత్తులో సైతం గ్రామాలు, పట్టణాలలో స్వచ్ఛదనం - పచ్చదనం కొనసాగేందుకు ఇక పై ప్రతి నెలలో 3వ శనివారం స్వచ్ఛదనం - పచ్చదనం దినంగా నిర్వహించడం జరుగుతుందని సీఎస్ తెలిపారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు రెగ్యులర్ గా మానిటర్ చేయాలని సీఎస్ సూచించారు. మన గ్రామాలు పట్టణాలను పరిశుభ్రత, పచ్చదనం పెంపొందేలా తీర్చిదిద్దాలని, ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయ వంతంగా అమలు చేయాలని సీఎస్ అన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రత్యేక అధికారుల నియామకం చేపట్టి, కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు. సూచించిన ప్రకారం రోజువారి కార్యక్రమాలు చేపడతామన్నారు.

ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డా. బి. మాలతి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, వైరా, మధిర, సత్తుపల్లి మునిసిపల్ కమిషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు తీర్పుతో 30 సంవత్సరాల కళ ఫలించిన వేళ ఈరోజు

చొప్పదండి/ కరీంనగర్,ఆగస్టు 01 (అక్షరం న్యూస్ )

30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ఎందరో మాదిగ అమరవీరుల కు అంకితం ఇస్తూ, మాదిగ జాతి స్వతంత్రము వచ్చి 74 సంవత్సరాలు అవుతున్నా కూడా తన జాతి బిడ్డలు ఒక్క అత్యున్నత ఉద్యోగాలను పొందలేకపోయారని, ఏబిసిడి వర్గీకరణకు సహకరించిన మేధావులకు జస్టిస్ చంద్ర చూడ్, మందకృష్ణ మాదిగ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, తీర్పు రాగానే అమలుపరిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉద్యమాభి వందనాలను ఎమ్మార్పిఎస్ యూత్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దీకొండ కుమార స్వామి తెలిపారు.

ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆధ్వర్యంలో గురువారం రోజు కోర్టు ఎస్సీ వర్గీకరణ ఏ బి సి డి లు అలాగే ఎస్సీల లో ఉన్నటువంటి 59 ఉపకులాల వారికి. రిజర్వేషన్లు ఏ రాష్ట్ర పరిధి ఆ రాష్ట్రంలోనే ఈ వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడం జరిగిందని, అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మీకు అండగా ఉంటదని, వర్గీకరణకు తెలంగాణ రాష్ట్రం. కట్టుబడి ఉన్నామని అన్నారని కుమారస్వామి అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ కరీంనగర్ జిల్లా యూత్ అధ్యక్షులు దీకొండ కుమారస్వామి మాదిగ. మాట్లాడుతూ వర్గీకరణ మా జీవిత లక్ష్యం, ఎన్నో ఇబ్బందులు పడి ఎన్నో కష్టాలు పడి, అనుకున్న లక్ష్యాన్ని సాధించామని, వర్గీకరణ ఏ బి సి డి లు అయిన తర్వాత. విద్యార్థుల రిజర్వేషన్, ఉద్యోగస్తుల రిజర్వేషన్, వికలాంగుల రిజర్వేషన్, ఏ పదవులు అయినా రిజర్వేషన్ ప్రకారంగ వర్తిస్తాయి అని అన్నారు.

## క్రీడల్లో ఉన్నతంగా రాణించాలి..



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

గౌతమ్ ను అభినందించిన... కలెక్టర్

ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 1 (అక్షరంన్యూస్)

క్రీడల్లో ఉన్నతంగా రాణించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లో నేపాల్ లో జరిగే అంతర్జాతీయ స్థాయి కబాడీ ఆటల పోటీలకు ఎంపికయిన నయాబజార్ ప్రభుత్వ కళాశాల బైపిసి మొదటి సంవత్సర విద్యార్థి బి. గౌతమ్ ను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఇటీవల గోవాలో జరిగిన కబాడీ జాతీయ స్థాయి ఆటల పోటీల్లో రెండవ స్థానం సాధించిన గౌతమ్ మరిన్ని విజయాలు సాధించాలని కలెక్టర్ తెలిపారు.

## కిస్మత్పూర్ ఎలక్ట్రిషన్ దారుణ హత్య.



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 01/ అక్షరం న్యూస్ : ఓ వ్యక్తిని అతిదారుణంగా హత్య చేసిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సంఘటన స్థలాన్ని రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ సందర్శించి వివరాలను సేకరించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాళీమందిర్ ప్రాంతానికి చెందిన రేణుకుమార్(38) ఎలక్ట్రిషన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గత కొంత కాలంగా మద్యానికి బానిసై ఫుల్‌గా మద్యం మత్తులో ఉంటున్నాడు. ఈ క్రమంలో గురువారం ఉదయం కిస్మత్‌పూర్‌లోని క్రిసెంట్ అవెన్యూ ప్రాంతంలోని ఖాళీ స్థలంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడి ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. రేణు కుమార్‌ను దుండగులు తలపై బండరాయితో మోడీ హత్య చేసినట్లు గుర్తించారు. హత్యకు గల కారణాలపై పూర్తి విచారణ నిర్వహిస్తున్నామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## సీనియర్ న్యాయవాది వట్టికొండ సురేష్ బాబు (84) మృతి



గొప్ప న్యాయవాదిని కోల్పోవడం చాలా బాధాకరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి : పాటిల్ వసంత్

శుక్రవారం న్యాయవాదులు విధులకు హాజరు కారాదు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు :లక్కినేని

భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఆగస్టు.01/ అక్షరం న్యూస్‌బీ సీనియర్ న్యాయవాది వట్టికొండ సురేష్ బాబు (84) మృతి. వట్టికొండ సురేష్ బాబు కు సంతాపంగా గురువారం ఫుల్ కోర్టు రెఫరెన్స్ ఏర్పాటు చేశారు.ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అభ్యర్థన మేరకు జిల్లా కోర్టులో గురువారం ఫుల్ కోర్టు రిఫరెన్స్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ పాల్గొని మాట్లాడుతూ... వట్టి కొండ సురేష్ బాబు న్యాయ వ్యవస్థకు అనేక సేవలందించారని, అటువంటి గొప్ప న్యాయవాదిని కోల్పోవడం చాలా బాధాకరమని, న్యాయమూర్తులు అందరి తరపున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరారు. ఈ సందర్భంగా కొత్తగూడెం బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ వట్టికొండ సురేష్ బాబు 61 సంవత్సరాల నుండి న్యాయవాద వృత్తిలో విశిష్ట సేవలను అందించారని ఉమ్మడి ఖమ్మం జిల్లా మధిర మండలం, అల్లినగరం గ్రామంలో స్వాతంత్ర సమరయోధుడు వట్టికొండ నాగేశ్వరరావు, వెంకట నరసమ్మ దంపతులకు 1940 లో జన్మించారని, ఉస్మానియా యూనివర్సిటీ నుండి న్యాయ శాస్త్ర పట్టా తీసుకొని బార్ కౌన్సిల్ లో న్యాయవాదిగా నమోదు అయ్యారని ,అనంతరం 1963 లో బార్ అసోసియేషన్ లో న్యాయవాదిగా నమోదు చేసుకొని అనేక సివిల్, క్రిమినల్ కేసులతో పాటు ప్రభుత్వ న్యాయవాదిగా పలుమార్లు భార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సేవలందించారని, అనేక సంస్థలకు స్టాండింగ్ కౌన్సిల్ గా ఉన్నారని, అనేకమందిని తన శిష్యులుగా బార్ అసోసియేషన్ కు పరిచయం చేశారని, వారి మరణం బార్ అసోసియేషన్ కు తీరని లోటు అని, వారికి కన్నీటి వీడ్కోలు తెలుపుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి ఆత్మకు శాంతి కలగాలని తెలిపారు. సీనియర్ న్యాయవాది వట్టి కొండ సురేష్ బాబు మృతి సందర్భంగా గురు,శుక్రవారం న్యాయవాదులు విధులకు హాజరు కారాదని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ తెలిపారు శుక్రవారం సాయంత్రం వట్టికొండ సురేష్ బాబు అంత్యక్రియలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గొల్లపూడి భానుమతి, రెండవ అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే సాయి శ్రీ , మూడవదనపు జడ్షల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి. శివ నాయక్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఏపూరి బాబురావు, పబ్లిక్ ప్రాసెక్యూటర్లు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పోసాని రాధాకృష్ణమూర్తి, వెలగల నాగిరెడ్డి,రావి విజయకుమార్, మీర్జా ఫిరదౌషి, లావణ్య,విశ్వశాంతి, నాగలక్ష్మి, లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం నుండి వి.పురుషోత్తమరావు పి నిరంజన్ రావు, నాగ స్రవంతి, జ్యోతి విశ్వకర్మ,, రమేష్ కుమార్ మగ్గం పలివెల సాంబశివరావు పలివెల గణేష్ బాబు కే పుల్లయ్య ఈ పురుషోత్తమరావు కే నాగేశ్వరరావు పురుషోత్తం మారపాక రమేష్, విట్టల్ పాతూరి,కాంతయ్య, వి. వేణుమాధవ రావు , గాజుల రామమూర్తి,విజయభాస్కర్ రెడ్డి జనపరెడ్డి గోపికృష్ణ సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## రెండో విడత రుణమాఫీ చేయడం ఆశిస్తూ..



సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల, పొంగులేటి చిత్రపటాలకు పాలాభిషేకం...

ఖమ్మం/ వైరా ఆగస్టు 1 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని సొసైటీ అధ్యక్షులు ఐలూరి కృష్ణారెడ్డి అన్నారు ఖమ్మం జిల్లా వైరా మండలం గరికపాడు గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం నందు కాంగ్రెస్ ప్రభుత్వం రెండో విడత రుణమాఫీ చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగలేటి శ్రీనివాసరెడ్డి, చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో ఆరు నెలలలో అమలు చేసి చూపించారని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేశారని ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు అందే విధంగా కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమం లో సొసైటీ అధ్యక్షులు ఐలూరి కృష్ణారెడ్డి,డైరెక్టర్లు గోసు రాధాకృష్ణ,మెరుగు రత్నరాజు, బాణాల చిన్న శేషయ్య, షేక్ వజీర్ , విప్పలమడక మాజీ వైస్ సర్పంచ్ వీరపనేని చెన్నకేశవరావు ,రైతులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఎన్నికల బరిలో గాడి విజయ్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 1 /అక్షరం న్యూస్ : యూత్ కాంగ్రెస్ ఎన్నికల బరిలో భద్రాచలం పట్టణానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకుడు గాడి విజయ్ బరిలో నిలిచి పోటీ చేస్తున్నారు. ఈనెల 5 నుండి సెప్టెంబర్ 5 వరకు ఆన్లైన్ పద్ధతిలో జరగనున్న ఎన్నికల ప్రక్రియలు భద్రాచలం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గాడి విజయ్ పోటీ చేస్తుండతో పాటు మండల అధ్యక్షులుగా ఆకుల వెంకట్ కార్యదర్శిగా మాచినేని భాను పోటీలో నిలుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో అత్యంత ప్రాధాన్యత గల యువజన కాంగ్రెస్ విభాగం నుండి గాడి విజయ్ ఆకుల వెంకట్ మాచినేని భాను పోటీ చేస్తుండడంతో యువజన కాంగ్రెస్ కార్యకర్తలలో నూతన ఉత్సాహం రెట్టింపు అవుతుంది. సుదీర్ఘకాలంగా యువజన సమస్యలపై అనేక రకాల పోరాటాలు నిర్వహించిన విజయ్ మారిన రాజకీయ సమీకరణలు కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ యువజన విభాగంలో అనేక రకాల బహుముఖ కార్యక్రమాలు నిర్వహించుటతో పాటు స్వచ్ఛంద సేవ కార్యక్రమాల నిర్వహిస్తూ యువకులలో పట్టు సాధించారు. ఈ సందర్భంగా గాడి విజయ్ పత్రిక ముఖంగా మాట్లాడుతూ యువతీ యువకుల సమస్యలపై నిరంతరం పనిచేస్తూ అనేక రకాల స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను నిర్వహించిన తనని యువజన కాంగ్రెస్ భద్రాచలం నియోజవర్గ అధ్యక్షులుగా గెలిపించాలని కోరారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ఆశీస్సులతో కచ్చితంగా గెలుపొందుతానని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఆగస్టు 5 నుండి సెప్టెంబర్ 5 వరకు ఆన్లైన్ పద్ధతిలో జరిగే ఓటింగ్ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ యువజన సభ్యులందరూ తప్పకుండా పాల్గొనాలని కోరారు. 20 29 లో రాహుల్ గాంధీని ప్రధానిగా చేయటమే లక్ష్యంగా యువత రాజకీయాల్లో కొచ్చి కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి చేయాలని గాడి విజయ్ ఈ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గం యువతకి పిలుపునిచ్చారు

# వరద బాధితుల సేవలో ఇంద్ర క్రాంతి పదం

పునరావాస కేంద్రాలలో వరద బాధితులకు ఆహారాన్ని అందిస్తున్న మహిళా సమాఖ్య సభ్యులు

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ఆగస్టు1/అక్షరం న్యూస్ : ఇటీవల గోదారి వరదలతో ముంపు గురైన భద్రాచలం పట్టణంలోని కొత్త కాలనీ ఏఎంసీ కాలనీ వరద బాధితులకు ఇందిరా క్రాంతి పదం మండలం మహిళా సమైక్య సభ్యులు బాసటగా నిలుస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వరద బాధితులు కేంద్రాలకి తరలించగా రెవిన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ భద్రాచలం పట్టణంలోని రిక్షా కాలనీ మండలం మహిళా సమైక్య సభ్యులు వరద బాధితులకు గత నెల 27 నుండి ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం తో పాటు సాయంత్రం భోజన సదుపాయాన్ని కూడా పునరావాస కేంద్ర ఆవరణలోనే నాణ్యమైన భోజనాలను తయారుచేసి వరద బాధితులకు అందిస్తున్నారు. వరద బాధితులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు రెవిన్యూ పంచాయితీ అధికారులతో పాటు సేఫ్ ఉద్యోగులు అంగనవాడి టీచర్లు సమన్వయంతో ప్రతిరోజు పురావస కేంద్రాలను సందర్శించి వరద బాధితులకు కావలసిన అన్ని సదుపాయాలను కల్పిస్తున్నారు. వరద బాధితులకు ఆహారాన్ని అందించే బాధ్యతను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డి ఆర్ డి ఓ అధికారులు మండల మహిళా సమైక్యకు అప్పజప్పటం పట్ల ఇటు వరద బాధితులతో పాటు మండల మహిళ సమైక్య సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# పిసా చట్టాన్ని అబాసు పాలు చేసిన గ్రామసభ



నిబంధనలు పాటించకుండా తూతూ మంత్రంగా నిర్వహించిన గ్రామసభను రద్దు చేయాలి ..టిడిపి

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 1/ అక్షరం న్యూస్ : ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి దళారులతో అధికారులు కుమ్మక్కై తూతూ మంత్రంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన గ్రామ సభను రద్దుచేసి తిరిగి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పర్యవేక్షణలో గ్రామ సభ నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి షేక్ అజీమ్ డిమాండ్ చేశారు.

భద్రాచలం పట్టణంలో అనేక సమస్యలు పేరుకుపోయి ఉంటే ఇసుక రీచ్ కోసం ఇంత హడావుడిగా అధికారులు గ్రామసభ పెట్టడంపై మర్మం ఏమిటంటే అని ప్రశ్నించారు. పీసా చట్టం ప్రకారం గ్రామసభ నిర్వహించాలంటే కనీసం స్థానిక ప్రజలు 400 మంది గ్రామసభకు హాజరు కావలసి ఉండగా ఇసుక దళారులతో చేతులు కలిపి బూర్గంపాడు మండలం నుండి 200 మంది కూలీలను ఆంధ్ర ప్రాంతం నుండి 200 మందిని తీసుకొచ్చి నిబంధనలకు విరుద్ధంగా గ్రామసభ నిర్వహించారని ఆరోపించారు. పట్టణంలోని రాజకీయపక్షాలకు గాని ఆదివాసి గిరిజన సంఘాలకు గాని సమాచారం వేయకుండా కొంతమంది అధికారులకు తొత్తులుగా ఉండే సంఘం నాయకులను పిలిచి మామ అనిపించారని అన్నారు. గోదారమ్మ గోష పట్టకుండా ఇసుక వ్యాపారాన్ని చేసి కోట్లు గడించాలన్న దళారుల దుర్బుద్ధితో అధికారులు కుమ్మక్కవటం దుర్మార్గమని అజీమ్ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే గ్రామ సభను రద్దుచేసి ప్రాజెక్ట్ అధికారి రాహుల్ నేతృత్వంలో తిరిగి మళ్లీ గ్రామసభ నిర్వహించి నిబంధన ప్రకారం ఇసుక రీచ్ లను కేటాయించాలని లేనిపక్షంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోడాల శ్రీనివాసన్ నాయకులు ఖమ్మం పాటి సురేష్ కుమార్ కుంచాల రాజారాం కోనేరు రాము అభినేని శ్రీనివాసరావు లు ఉన్నారు

# మదర్ డెయిరీ మేనేజర్కు సన్మానం...



రంగారెడ్డి జిల్లా / ఇబ్రహీంపట్నం, / ఆగస్టు 1 / అక్షరం న్యూస్ : - యాచారం మండల పరిధిలోని మాల్ కేంద్రంలోని మదర్ డైరీకి 12ఏళ్లు మేనేజర్ సేవలందించి బదిలీపై వెళ్తున్న కరుణాకర్రెడ్డిని పలువురు మదర్ థెరి సొసైటీ చైర్మన్లు, రైతులు ఘనంగా సన్మానించారు. యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మదర్ డెయిరీ ఎం.డీ. కృష్ణ, అకౌంటెంట్ సుధీర్రెడ్డి హాజరయ్యారు. వివిధ గ్రామాల నుంచి మదర్ డెయిరీ సొసైటీల చైర్మన్లు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... కరుణాకర్రెడ్డి 12 ఏళ్లు మాల్ మదర్ డైరీకి సేవలందించి, రైతులకు ఎంతో మేలు చేశారన్నారు. అనంతరం కొత్త మేనేజర్గా వెంకటయ్య బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు బందె మహేందర్రెడ్డి, నర్సిరెడ్డి, జంగయ్య, రాత్రెడ్డి, సంపత్రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

# చోరీ కేసును ఛేదించిన పోలీసులు



రెండు నెలల ముందు నుంచే చోరికి ప్లాన్ చేశారు : డీసీపీ శ్రీనివాస్

జైలుకు వెళ్లొచ్చిన బుద్ధి మార్చుకోలేరు

గతంలో అటెన్షన్ డైవర్షన్ కేసులో 9 లక్షలు దొంగలించారు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 01/ అక్షరం న్యూస్ : మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల 28వ తేదీన తెల్లవారు జమున కాటేదాన్ పారిశ్రామికవాడ ప్రగతి ట్రేడర్స్ లో జరిగిన 50 లక్షల చోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ వెల్లడించారు. 11 మంది గ్యాంగ్ కి సంబంధించిన సభ్యులు ఈ చోరీకి పాల్పడినట్లుగా గుర్తించారు. గతంలోనూ ఈ గ్యాంగ్ అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం కేసులో నిందితులుగా ఉన్నారని, జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత మళ్లీ దొంగతనాలు చేస్తున్నారని తెలిపారు. చోరీకి పాల్పడక ముందు రెండు నెలలు కాటేదాన్ పారిశ్రామిక వాడలో ఏ కంపెనీలో నగదు ఎక్కువగా వెళుతుందోనన్న విషయాన్ని రేక్కీవేసి 11 మంది చోరి కేసులు నిందితులుగా ఉన్నట్లు తెలిపారు. వీరిలో ప్రధానంగా 9 మంది దొంగతనానికి పాల్పడినట్లుగా వారికి 2 ఇన్ఫర్మేషన్ ఇచ్చేవారుగా ఉన్నట్లు తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్ లో ఇన్నోవ కారు తీసుకుని దానికి ఫేక్ నెంబర్ ప్లేట్ పెట్టి పక్కాగా డబ్బులు ఉన్నాయన్న విషయాన్ని గమనించి దొంగతనానికి పాల్పడినట్లుగా తెలిపారు. ఈ కేసులో 4 నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి సుమారుగా రూ.16 లక్షల నగదు, దొంగతనానికి ఉపయోగించిన 1ఇన్నోవా, 1 బైక్ స్వాదీనం చేసుకున్నట్లు డిసిపి శ్రీనివాస్ వెల్లడించారు. గతం లో ఈ గ్యాంగ్ చోరీ కేసులలో నిందితులుగా ఉన్నారని తెలిపారు. కంపెనీ యజమానిటీ నిర్లక్ష్యం కూడా ఉందని , బీరువాలో నిర్లక్ష్యంగా రూ.50 లక్షలు ఉంచడంతో ఐటీ డిపాట్మెంట్ కి రాయడం జరిగిందని అన్నారు. మిగిలిన ఏడుగురు నిందితులను అతి త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

# ఘనంగా తొట్టెల ఊరేగింపు.



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 01/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి బోనాల ఉత్సవాలను పురస్కరించుకోని తొట్టెల ఊరేగింపు గురువారం ఘనంగా జరిగాయి. జై తుల్జా భవానీ యూత్ అసోసియేషన్ త్రిపురా పోచమ్మ తల్లికి బోనాల తొట్టెలను అంగరంగ వైభవంగా ఊరేగించి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మక్త గణేష్ సింగ్ మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకొనే బోనాల పండుగ తెలంగాణ సంస్కృతిలో భాగమన్నారు. ఈ కార్యక్రమంలో నరాన్‌సింగ్, రాకేష్‌సింగ్, పాపాలాల్‌సింగ్, సాయికిరణ్‌సింగ్, సికిందర్‌సింగ్, భీమ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం చేయాలి.



అన్ని వార్డులలో విస్తృతంగా శానిటేషన్ డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలి.

నూతన డంపింగ్ యార్డ్ తక్షణమే ప్రారంభం చేయాలి

బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 1/అక్షరం న్యూస్ : భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు. మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పిలుపుమేరకు గ్రామపంచాయతీ లో పేరుకుపోయిన సమస్యలు పరిష్కారం చేయాలని అన్ని వార్డులలో శానిటేషన్ మురుగునీటి వ్యవస్థను మెరుగుపరచాలని పట్టణంలోని ప్రజా సమస్యలపై వివిధ డిమాండ్ల నువ్వు పరిష్కారం చేయాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ ఆధ్వర్యంలో భద్రాచలం గ్రామపంచాయతీ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాసరావు కి వినతిపత్రం సమర్పించారు..గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామాలు గ్రామపంచాయతీలు అద్భుతంగా ఉన్నాయని నేటి పాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని గ్రామపంచాయతీ నిధులు విడుదల చేయటంలో ప్రభుత్వం విఫలమైనని ఆరోపించారు. భద్రాచలం పంచాయతీలో ఉన్నటువంటి ప్రజా సమస్యలు పరిష్కారం చేసి పంచాయతీలో ప్రజలకు న్యాయం చేయాలని కోరారు..ఈ వినతిపత్రం అందజేసిన వారిలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్. బత్తుల నర్సింహులు. కాపుల సూరిబాబు. దానియేలు ప్రదీప్. ఐనాల రామకృష్ణ. కావూరి సీతామహాలక్ష్మీ. అంబటి కర్ర కృష్ణ. చిట్టిమల్ల అనిల్. యువరాజు. శివప్రసాద్. బడిశా నాగరాజు. మాచర్ల రంజిత్. గోసుల శ్రీనివాస్. నర్సమ్మ తదితరులు ఉన్నారు

# భద్రాచలం డివిజన్ లో ఎంఆర్పిఎస్ సంబరాలు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఆగస్టు 1 /అక్షరం న్యూస్ : పట్టణంలో ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు పొట్ట పింజర ప్రకాష్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క ఆధ్వర్యంలో సంబరాలు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు మండల సీనియర్ మాదిగ లాయర్లు మాదిగ మేధావులు మాట్లాడుతూ.నియోజకవర్గ పరిధిలోని సెంటర్ లో అంబేద్కర్ విగ్రహనికి పాలభిషేకం చేసి టపాసులు కాల్చి నా ఆధ్వర్యంలో భారీ స్థాయిలో నినాదాలు చేస్తూ మందకృష్ణ మాది నాయకత్వం వర్ధిల్లాలంటూ ప్రదర్శనను నిర్వహించడం జరిగినది గురువారం దేశ రాజధాని ఢిల్లీలో సుప్రీంకోర్టు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని విషాధికరించి వర్గీకరణ పోరాటం న్యాయమైనదని సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల ధర్మాసనం తీర్పునివ్వడంతో రాష్ట్రంలో మాదిగలు మాదిగఎమ్మార్పీఎస్ ఉద్యమలో భాగంగా మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గుర్తించి, గౌరవించి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితాన్ని అందించిన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి మనసారా కృతజ్ఞతలు ధన్యవాదాలు, అదేవిధంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని 30 సంవత్సరాలుగా గ్రామ గ్రామాన మాదిగ ఉప కులాల ప్రజలను ఏకం చేసి,ఢిల్లీ నడిబొడ్డున దండోరా మోగించి, అలుపెరుగని పోరాటం చేసి,సుప్రీంకోర్టు ద్వారా న్యాయ ఫలితాన్ని అందించిన మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారికి పాదాభివందనాలు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగంగా వీరమరణం పొందిన మాదిగ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ,ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గౌరవించి, ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగంగా ప్రతి రాజకీయ పార్టీ నాయకులు అంబేద్కర్ సంఘం, వివిధ ప్రజా సంఘాల నాయకులకు మద్దతుగా పాల్గొని అండగా నిలిచిన రాజకీయ పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు. ముఖ్యంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంట్లో ఒక్కోసారి తినడానికి తిండి లేకున్నా, భార్య పిల్లలను విడిచిపెట్టి మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఎప్పుడు పిలుపునిచ్చిన అందుకొని ప్రభుత్వాలకు వణుకు పుట్టించిన, ఎమ్మార్పీఎస్ నాయకులకు, కార్యకర్తలకు మనసారా సామాజిక ఉద్యమ నమస్కారాలు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు మండల నాయకులు టౌన్ నాయకులు ఎం ఎస్ పి పార్టీ నాయకులు మహిళా నాయకులు మాదిగ లాయర్ లు తదిత రులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ కి కుర్మ సంఘం ఆధ్వర్యంలో సన్మానం

చొప్పదండి /కరీంనగర్ఆ,గస్టు 01(అక్షరం న్యూస్ )

చొప్పదండి వ్యవసాయం మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ గా నియామకం అయిన కురుమ



కులస్తుడు గోస్కుల కొమురెల్లి ని చొప్పదండి లో గురువారం రోజు కురుమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించి, రానున్న కాలంలో కొమురెల్లి ఉన్నత స్థానంలో ఉండాలని కోరుతూ శుభాకాంక్షలు తెలపారు. ఈ కార్యక్రమంలో కురుమ యువజన సంఘం అధ్యక్షులు జిట్ట కుమార్, కురుమ సంఘం ఉపాధ్యక్షులు గుంటి రాజయ్య, బైర తిరుపతి, బండారి బీరయ్య, బైర కనకయ్య, గుంటి సంపత్, అమరగొండ శ్రీనివాస్, నిట్టు శ్రీనివాస్, బండారి రాయుడు, బైర కుమార్, బైర ఓదెలు, కచ్చు శ్రీనివాస్, కురుమ కులస్తులు, కురుమ యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ఆడబిడ్డకు అవమానమా..



-ముఖ్యమంత్రి మాట్లాడిన వాక్యాల పట్ల నిరసన

-రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

-ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి భేషరతు గా క్షమాపణ చెప్పాలి

-నిరసన కార్యక్రమములో బిఆర్ఎస్ పార్టీ నాయకులు

రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ ఆగస్టు 01 (అక్షరం న్యూస్): మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఆడబిడ్డకు అవమానం జరిగిందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క లు చేసిన అనుచిత వ్యాఖ్యల పై నిరసనగా ఎమ్మెల్యే కేటీఆర్ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణములోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి దిష్టిబొమ్మలను పోలీసుల బిఆర్ఎస్ పార్టీ నాయకుల తోపులాట ఉద్రిక్తత మధ్యన దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మహిళా అని చూడకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్దేశ పూర్వకంగా ఆడవారిని నమ్ముకుంటే బతుకు జూబ్లీ బస్టాండ్ అయితదని అనడాన్ని తప్పుపడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క లు మహిళలోకానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ధర్నాలు నిరసనలు కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ పర్సన్ జిందం కళ చక్రపాణి, వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్, కౌన్సిలర్లు, మహిళా కౌన్సిలర్లు, సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, గూడూరి ప్రవీణ్, బొల్లి రామ్మోహన్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జెడ్పిటిసిలు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన ప్రధానోపాధ్యాయునికి ఘన సన్మానం



చొప్పదండి /కరీంనగర్,ఆగస్టు 01 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలంలోని జడ్పిహెచ్ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బొద్దూరి రఘు కిషోర్ పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి సిహెచ్ జనార్దన్ రావు హాజరై ఉపాధ్యాయులు అంకితభావంతో, శుద్ధితో పనిచేయాలని డిఈవో తెలిపారు. అలాగే పదవి విరమణ పొందుతున్న రవి కిషోర్ యొక్క సేవలను కొనియాడారు ఇటి కార్యక్రమంలో సభ అధ్యక్షులు పి శ్రీధర్, సన్మాన గ్రహీత బి రఘు కిషోర్ దంపతులు ముఖ్య అతిథులు మండల విద్యాధికారి అంబటి వేణు కుమార్, మాజీ మండల్ ప్రజా పరిషత్ అధ్యక్షులు చిలక రవీందర్ మండల పరిధిలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వి రాజిరెడ్డి, పి మోహన్, శ్రీనివాసరావు, రమేష్, దామోదర్ రెడ్డి, ఉపాధ్యాయులు సముద్రాల అంజయ్య, శ్రీనివాస్ వాణి, సురేందర్ ఉమాదేవి శారద మల్లికార్జున, హరికిషన్ శాంతికిరణ్ , మహిపాల్ రెడ్డి సీఆర్పీలు సురేందర్, రమేష్ పాల్గొన్నారు

# ఎస్సి సెల్ జిల్లా వైస్ చైర్మన్ శంకర్ కు సన్మానం

కోహెడ/సిద్దిపేట, ఆగస్టు 01(అక్షరం న్యూస్)



కోహెడ మండలం సముద్రాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకింది శంకర్ ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ సిద్దిపేట జిల్లా వైస్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా గురువారం రోజున జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు శంకర్ ను శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వెన్నరాజు మాట్లాడుతూ శంకర్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి జిల్లా స్థాయిలో బాధ్యతలను అప్పగించడం సంతోషకరమైన విషయమన్నారు. శంకర్ రానున్న రోజుల్లో మరిన్ని పదవులు పొంది ప్రజలకు తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. సత్కరించిన వారిలో మాల మహానాడు గ్రామ ప్రధాన కార్యదర్శి ఆరే కిషోర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# “ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ తీర్పు చారిత్రాత్మకం”




అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ ఎస్టీ వర్గీకరణకు మద్దతు తెలుపడం హర్షణీయం

సిపిఐ పార్టీ జాతీయ స్థాయిలో వర్గీకరణకు మొదటి నుంచి అనుకూలం డిహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు :కురిషె రత్నకుమారి

బాణసంచా కాల్చి సంబరాలు చేసిన దళిత సంఘాల నాయకులు

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.01/ అక్షరం న్యూస్‌బీ ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా గురువారం సుప్రీంకోర్టు తీర్పునివ్వడంతో దళిత సంఘాల ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బాణాసంచా పేల్చి సంబరాల నిర్వహించారు. దశాబ్దాల కలని సాకారం చేస్తూ వెలువడిన తీర్పు దళిత గిరిజన వర్గాల కుటుంబాలలో ఆనందాన్ని నింపిందని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ వివిధ దశలలో పోరాటాలు చేశారని, ప్రతి ముఖ్యమంత్రి కి వర్గీకరణ అంశం ప్రాధాన్యతను వివరించి, కేంద్ర ప్రభుత్వాన్ని కూడా వర్గీకరణ యొక్క ఆవశ్యకతను తెలియజేశారని కొనియాడారు. అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ ఎస్టీ వర్గీకరణకు మద్దతు తెలుపడం హర్షనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కుసపాటి శ్రీనివాస్, కనుకుంట్ల శ్రీనివాస్, మంద హనుమంతు, కొలపూరి ధర్మరాజు, మోరే భాస్కర్, కోట శివ శంకర్, గాయత్రి, నాగమణి, నిర్మల, జమలయ్య, మొగిలి, గడ్డం రాజశేఖర్, తంగెళ్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. డిహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కరిష రత్నకుమారి ఆధ్వర్యంలో గురువారం శేషగిరి భవన్లో సుప్రీంకోర్టు తీర్పు పై సమావేశాన్ని ఏర్పాటు చేసి హర్షం వ్యక్తం చేశారు. మొదట నుంచి సిపిఐ పార్టీ జాతీయ స్థాయిలో వర్గీకరణకు అనుకూలంగా ఉందని తెలిపారు.

# తల్లి పాలు శిశువు లకి ఆరోగ్య కరము



-చొప్పదండి లోని 5 వ అంగన్వాడీ సెంటర్ లో తల్లి పాల వారోశ్చవము

చొప్పదండి / కరీంనగర్ఆగస్టు 01 (అక్షరం న్యూస్ )

తల్లి పాల వారోత్స వాలు చొప్పదండి లోని గాంధీ నగర్ లో గల 5వ అంగన్వాడీ సెంటర్ లో నిర్వహించారు. శిశువు లకి తల్లి పాలే శ్రేయస్కరము అని, అలాగే తల్లి పలు శిశువు లకి ఆరోగ్యకరం అని గాంధీ నగర్ 5 వ అంగన్వాడీ సెంటర్ టీచర్ దేవమణి అన్నారు.ఈ కార్యక్రమం లో విద్యార్థులు,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంకెలతో అభివృద్ధి జరగదు.. ఆచరణలోనే అభివృద్ధి..

**- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు**



**ఖమ్మం/వైరా ఆగస్టు 1 (అక్షరంన్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో అంకెలు చూపించడం కాదని, ఆచరణలో కేటాయించిన బడ్జెట్ ఆ శాఖలకు వెంటనే బదిలీ చేసి అమలు చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ వైరా పట్టణ కమిటీ సమావేశం పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన స్థానిక బోడెపూడి భవనంలో జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడ్జెట్ భారీగా ఉన్న ప్రస్తుతం ఉన్న రాష్ట్ర పరిస్థితులు అనుగుణంగా విద్యా, వైద్యాం, సాగునీటి ప్రాజెక్టులకు కావలసినంత కేటాయింపులు చేయలేక పోయిందని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర బడ్జెట్ సవరణ చేసి విద్యా, వైద్యానికి కేటాయింపులు పెంచాలని, అదేవిధంగా సీతారామ ప్రాజెక్టుకు ఎక్కువ నిధులను కేటాయించి పూర్తి చేయాలని అన్నారు. ఇప్పటికి జరిగిన కేటాయింపులు ప్రాజెక్టు మెయింటనెన్స్ కు సరిపోయే విదంగా ఉందని ఇంకా దుమ్ముగూడెం దగ్గర బ్యారేజీ, ప్రాజెక్టు లాకులు ఏర్పాటు చేయడానికి కావలసినన్ని బడ్జెట్ కేటాయింపు జరగలేదని అన్నారు. ఇట్లా చూస్తే సీతారామ ప్రాజెక్టు పూర్తి అవటానికి ఇంకో పదేళ్లు పడుతుందని, రైతులకు సాగునీటి ప్రాజెక్టులకు సకాలంలో నీరు రాక రాను, రాను సీజన్లలో వ్యవసాయాన్ని ప్రారంభించే పద్ధతి మారుతుందని అన్నారు. గత ప్రభుత్వం వైరా రిజర్వాయరును సాగర్ జలాలతో బ్యాలెన్స్ రిజర్వాయర్ గా చేస్తామని మాటలే తప్ప ఆచరణలో అమలు చేయలేకపోయారని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వమైనా సీతారాం ప్రాజెక్టు నుండి వైరా రిజర్వాయర్ కు నీళ్ళు తీసుకొచ్చి మా కల సాకారం చేసుకుంటామని రైతులకు ఇచ్చిన హామీని ఖమ్మం జిల్లా మంత్రులు నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, కార్యదర్శివర్గ సభ్యులు మచ్చా మణి, బొంతు సమత, పట్టణ కమిటీ సభ్యులు హరి వెంకటేశ్వరావు, గుడిమెట్ల రజిత, సంక్రాంతి నరసయ్య, పైడిపల్లి సాంబశివరావు, రాచబంటి బత్తీరన్న, అనుమోలు రామారావు, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు, గుమ్మా నరసింహారావు, మాడపాటి మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజు రాయితీ కల్పించాలి

**- అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలి**
**- టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోగుల విజయకుమార్ సుంక మహేష్**
**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కి వినతి పత్రం అందజేత**



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 01 అక్షరం న్యూస్:** ప్రైవేట్ విద్యాసంస్థలలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలని జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇల్లు లేదా ఇళ్ల స్థలాలు అందించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టిడబ్యూజెఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోగుల విజయ్ కుమార్ సుంక మహేష్ లు అన్నారు గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టిడబ్యూజెఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో వేరు వేరుగా వినతి పత్రాలు అందించారు. ఈ సందర్బంగా టిడబ్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోగుల విజయ్ కుమార్ సుంక మహేష్ లు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఆర్థికంగా అనేక ఒడిదొడుకులను ఎదుర్కొంటున్నారని అన్నారు వచ్చిరాని జీతాలతో జీవితాన్ని నెట్టుకొచ్చే పరిస్థితుల్లో పిల్లల ఫీజులు పుస్తకాలు బట్టలు ఆరోగ్య సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లలో ఉంటూ కిరాయిలు కట్టలేక సమస్యలు మరింత భారం అవుతున్నాయని కలెక్టర్ కి వ్యవహరించారు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవాలన్నారు ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజు రాయితీ అందించాలని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇల్లు లేదా ఇండ్ల స్థలాలు కేటాయించాలని అన్నారు జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు అందించి అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో పనిచేసే విధంగా కృషి చేయాలని కలెక్టర్ ను కోరారు ఈకార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నాయకులు పని సుదర్శన్ మారం తిరుపతిరెడ్డి షాబీర్ పాషా సబ్బు సతీష్ చంద్రమౌళి లు పాల్గొన్నారు.

# అమ్మాయిలు ఆత్మరక్షణకు ఇతరులపై ఆధారపడవద్దు..





**- ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి.**
**- కేజీబివిలో విద్యార్థినిలకు స్వీయ రక్షణపై అవగాహన.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్ట్ - 01 (అక్షరం న్యూస్):** నేటి సమాజంలో ఆత్మరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వేములవాడ సబ్ డివిజన్ అసిస్టెంట్ ఎస్పీ (ఏఎస్పీ) శేషాద్రిని రెడ్డి సూచించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో మహిళల రక్షణ కొరకు నిర్వహిస్తున్న జ్వాల-2 కార్యక్రమంలో భాగంగా గురువారం వేములవాడ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం(కేజీబివి)లో విద్యార్థినిలకు స్వీయ రక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి హాజరై విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా సరే శారీరకంగా బాగుంటేనే మానసికంగా, మేధోపరంగా బిబాగుంటారని, అందుకే ప్రతి ఒక్కరూ శారీరకంగా బాగుండేలా రన్నింగ్, వ్యాయమం, కరాటే, మార్షల్ ఆర్ట్స్ వంటి వాటిపై దృష్టి సారించాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఎవరిని వారే రక్షించుకునేలా తయారవ్వాలని, ఆపద వేళల్లో ఎవరి మీద ఆధారపడకుండా కరాటే, మార్షల్ ఆర్ట్స్ వాటిపై పట్టు సాధించి అవతలి వ్యక్తులను అడ్డుకునేలా సిద్ధమవ్వాలని సూచించారు. అట్లాగే కెజిబివి విద్యార్థినిలకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, ఎవరు అధైర్యపడాల్సిన అవసరం లేదని, ప్రతి అత్యవసర సమయాల్లో వేములవాడ పోలీస్ మీ వెంట ఉంటారని భరోసా కల్పించారు. కార్యక్రమంలో భాగంగా అంతకుముందు కరాటే మాస్టర్ మన్నన్ ఆధ్వర్యంలో విద్యార్థినిలు ప్రదర్శించిన కరాటే, మార్షల్ ఆర్ట్స్ విన్యాసాలు అతిథులను ఆకట్టుకున్నాయి. తదనంతరం ఇటీవల మంచిర్యాల జిల్లాలో జరిగిన జాతీయ కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, టీమ్ విభాగంలో మొదటి బహుమతి పొందిన కెజిబివి విద్యార్థినిలను ఏఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ వీరప్రసాద్,ఎస్సై అంజయ్య, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ సప్న ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

# ఎస్సై నియమించి ప్రజలకు ఫ్రెండ్లి పోలీస్ సేవలు అందించాలి

**మద్నూర్ / ఆగస్టు 01(అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** కామారెడ్డి జిల్లా రాష్ట్ర సరిహద్దు ఉమ్మడిమండల పోలీస్ స్టేషన్ కు ఎస్సై లేకపోవడం తో ఇంచార్జ్ పాలన కొనసాగుతుంది. మద్నూర్ పోలీస్ స్టేషన్ పరిది ఉమ్మడి మండలాలకు 34 గ్రామ పంచాయతీలు, 38 గ్రామాల తో కూడినది. ప్రతి రోజు పోలీస్ స్టేషన్ కు ఏదో ఒకటి సమస్యలతో ప్రజలు వచ్చి ఫిర్యాదు చేయడం జరుగుతుంది. ఇచ్చిన ఫిర్యాదు దారునికి సమయ అనుసారం న్యాయం జరుగక ఫిర్యాదు దారులు ఇబ్బందులు పడుతున్నారు. జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు ప్రత్యకదృష్టి వహించి మద్నూర్ పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సై బాధ్యతలు స్వీకరించే విధంగా రాష్ట్ర డిజిపి, జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకోవెళ్లి ఉమ్మడి మండలాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా కార్యాచరణ చేపట్టాలని ప్రజలు కోర్తున్నారు. . స్టేషన్ లో తక్కువ సిబ్బంది ఉండటం తో ఒక వైపు శాంతి భద్రతలు మరో వైపు ఫిర్యాదు దారుల యొక్క సమస్యలు, గ్రామాలలో పోలీస్ నిఘా వ్యవస్థ, పెట్రోలింగ్ లేక సమస్యలు ఏర్పడటం జరుగుతుంది. ఉమ్మడి




మండలాల ప్రజల కోరిక మేరకు ఇంచార్జ్ పాలన కాకుండా నూతన ఎస్సై ను తక్షణమే నియమించి ఉమ్మడి మండలాల్లో శాంతిభద్రతలు, సైబర్ నేరాలు, అక్రమ రవాణా, పేకాట, ధాబాలలో విచ్చలా విడిగా మద్యం అమ్మకాలు పూర్తి స్థాయిగా నియంత్రించలాని కోరడం జరుగుతుంది. మండల కేంద్రంలో ఉన్నటువంటి డాబాలలో పూర్తి స్థాయిగా మద్యపానం నిరోధించి యువత మద్యపాననికి బానిస కాకుండా యువత భవిష్యత్తు ఉజ్వలంగా ఏర్పడే విధంగా పూర్తి స్థాయి బాధ్యతలు కలిగినటువంటి ఎస్సై ను నియమించాలని మండలాల ప్రజలు కోర్కోవడం జరుగుతుంది. ఒక వైపు ఎస్సై లేక మరొక వైపు సిబ్బంది కొరత మూలంగా మండలాల ప్రజలకు పోలీస్ విభాగం ద్వారా స్నేహ పూరిత వాతావరణం ఏర్పడటం లేదు. ఉన్నాటువంటి తక్కువ సిబ్బందితో విధులు నిర్వహించడం జరుగుతుంది. జిల్లా అధికారులు రాష్ట్ర సరిహద్దు పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సై ను నియమించి ఉమ్మడి మండలాల ప్రజలకు ఫ్రెండ్లి పోలీస్ చేయూత అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

**తిప్పాపూర్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 01 (అక్షరం న్యూస్):** ప్రభుత్వ నిర్దేశానుసారం పిల్లలకు పోషకాహారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. తిప్పాపూర్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం సమీపంలోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పై వివరాలు తెలుసు కున్నారు. పిల్లలకు ఇంగ్లీష్, మ్యాథ్స్ ఇతర సబ్జెక్టు లలో ప్రాథమిక అంశాల పై అవగాహన కల్పించాలని సూచించారు. ఇక్కడ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మల్లన్న ఆదాయం 28 లక్షల 70 8013 రూపాయలు





**ఓదెల/పెద్దపల్లి ఆగస్ట్ 01(అక్షరం న్యూస్):** ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం ఉండి లెక్కింపు కార్యక్రమం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సుజాత రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి సుల్తానాబాద్ మమతారెడ్డి సేవా సంస్థ సభ్యులు ఇల్లంతకుంట లలిత సేవా సంస్థ సభ్యులు మరియు కరీంనగర్ సంబంధించిన సేవా సంస్థ సభ్యులు ఆధ్వర్యంలో ఉండి లెక్కింపు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ మల్లికార్జున స్వామి ఆలయ ఆదాయం 28 లక్షల 78 వేల 113 రూపాయలు రావడం జరిగిందని అన్నారు అదేవిధంగా మిశ్రమ వెండి బంగారం కూడా అధికంగా రావడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పలు సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్ట్ 01(అక్షరం న్యూస్):** స్కూల్ విద్యార్థులకు సీజనల్ వ్యాధులు రోగ నిరోధక శక్తి ఎలా పెరగాలని దానిపై డి పి ఆర్ ఓ జిల్లా పాలనాధికారి కోయ హర్ష ఆదేశాలతో మల్లేష్ గౌడ్. కళాబృందంతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులు ప్రతిరోజు ఉదయం కాంచన వేడి నీళ్లు తాగాలని కాపాడుకోవాలని అదేవిధంగా రోగ నిరోధక శక్తి పెరిగేందుకు మంచి ఆహారం తీసుకోవాలని అన్నారు ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలు పర్యావరణాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చా కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు నుంచి నీకు పాల్గొన్నారు

## ప్రభుత్వ వైద్యుడిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి



**-మాజీ జెడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి**

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఆగస్టు 1 అక్షరం న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వ వైద్యుడు పై దాడి చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుడిగా పని చేస్తున్న డాక్టర్ మహేందర్ విధులు ముగించుకుని తన ఇంటికి వెళ్తుండగా దుండగులు డాక్టర్ మహేందర్ పై ఇనుప రాడ్లతో విచక్షణ రహితంగా దాడి చేసి హత్య ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మారుమూల ప్రాంతంలో ప్రభుత్వ వైద్యుడిగా ప్రజలకు సేవలు అందిస్తూ ప్రజలు మనమలు పొందుతున్న డాక్టర్ మహేందర్ పై దుండగులు దాడి చేయడం సరి కాదన్నారు. ప్రభుత్వం పోలీసులు దాడి చేసిన దుండగులను గుర్తించి ఎంతటి వారైనా కఠిన శిక్ష పడేలా తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అడేపు రాజు, నూనెటి కుమార్ యాదవ్, ధర్మల రవి, తూండ్ల రాజయ్య,కుమార్ తదితరులు ఉన్నారు.

## మా మొర ఆలకించండి



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్ట్ 01(అక్షరం న్యూస్):** గత 20 సంవత్సరాలుగా మా గ్రామంలో వివిధ అభివృద్ధి కరెంటు త్రాగునీరు డ్రైనేజ్ వ్యవస్థ లైటింగ్ సిస్టం నిర్వహించడం లేదని గత పాలకులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న సౌకర్యాలు కల్పించలేకపోతున్నారని సమస్యలపై తొందరగా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గురువారం అభివృద్ధి అధికారి జి తిరుపతికి వినతి పత్రం ఇచ్చిన తాటికొండ కృష్ణమాచారి ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామములోని 9వ వార్డులోని నాగవెల్లి సంతోష్ ఇంటివగ్గర్ కరెంటు సోల్స్ వేసి, తాటికొండ శంకరయ్యు ఇంటి దగ్గర రెండు కరెంటు ఫోల్స్ వేసి స్ట్రీట్ లైట్స్ ఏర్పటు చేయాలని గత 20 సంవత్సరాలు అదికారులకు కరెంటే ఏఈ సర్పంచ్, పాలకవర్గం, హయంలో ఎంపీపీ ఎంపీఓ కార్యదర్శికి పలుమారులు విజ్ఞప్తి చేసిన ఎలాంటి అభివృద్ధి చేయలేదని అధికారులకు. పట్టించుకోలేదు . రాత్రిళ్ళు చీకటిగా వుంటు పాములు, తేళ్ల రోడ్డిపై వస్తున్నాయి. కాలని వాసులు, రాత్రి అయితే భయ పడుతున్నారు. కావున ఇది అందరికి సంబదించిన సమస్యను ప్రత్యేకంగా పట్టించుకొని తోందరగా రెండు కరెంటు పోల్స్ వేసి స్ట్రీట్ లైట్స్ పెట్టించలని ఎంపీడీవోను కోరినట్లు చెప్పారు

## న్యాయవాదులకు హెల్త్ కార్డుల పంపిణీ



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 01 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులకు గురువారం వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు పీవీ రాజ్ కుమార్ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవాదులకు హెల్త్ కార్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఏమైనా అనారోగ్య సమస్యలు ఎదురైతే హెల్త్ కార్డును ఉపయోగించుకొని ఆర్థిక భారాన్ని తగ్గించుకోవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, రేగుల దేవేందర్, పిట్టల మనోహర్, కే విద్యాసాగర్ రావు, పొత్తూరి అనిల్ కుమార్, వేముల సుధాకర్ రెడ్డి, గడ్డం సత్యనారాయణ రెడ్డి, మనోహర్, తిరుపతి ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తీర్పు పై ప్రశంసలు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఆగష్టు 1,అక్షరం న్యూస్:** సుప్రీం కోర్టులో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఊట్ల వరప్రసాద్ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఉష మెహర కమిషన్ నియమించిందని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సుప్రీం కోర్టులో వర్గీకరణకు మద్దతు గా వాదనలు వినిపించేందుకురాష్ట్ర మంత్రి దామోదర రాజనరసింహ, విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లను పంపించడం కారణంగానే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిందని,ముఖ్య మంత్రి ను కొనియాడారు. గురువారం అసెంబ్లీ లో ముఖ్యమంత్రి ను మాజీ మంత్రి చంద్రశేఖర్,గజ్జెల కాంతం,సతీష్ తో పాటు ఇతర మాదిగ నాయకులు కూడ. ముఖ్య మంత్రి కు దన్యవాదాలు తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై దళిత నాయకుల హర్షం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -01(అక్షరం న్యూస్ ):** ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉపవర్గీకరణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో ఎం ఆర్పీ ఎస్ నల్ల బాబు ఆధ్వర్యంలో దళిత నాయకులు టపాసులు కాల్చి స్వీట్లు పంచారు, మాదిగల సుదీర్ఘ పోరాటానికి ఫలితం దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు. మంద కృష్ణ నాయకత్వంలో వర్గీకరణ సాధించడం చరిత్రలో నిలిచిపోతుందని అభివర్ణించారు.30 ఏళ్ల వర్గీకరణ పోరాటం నేటికి సాకారమైందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును రాష్ట్రాలు యథాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ అమలుకు సహకరించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, వెనువెంటనే వర్గీకరణ అమలు చేస్తామని తెలిపిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిలకు ధన్యవాదములు తెలిపారు.. ఈ కార్యక్రమంలో దుబ్బాక రాజు, చుంచు మల్లయ్య,మీస శంకర్, శీలం వెంకటేష్, సాకలి రాజు, బట్టు శ్రీకాంత్, కట్టుకూరి శ్యాంసుందర్, నల్ల సంతోష్, మచ్చ సంతోష్, సుంచు చందు, మణిగారి హరిబాబు, దుబ్బాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 4.27 క్వింటాళ్ల రేషన్ బియ్యం, 13 గ్యాస్ సిలిండర్లు పట్టివేత

**- జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్**

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు - 01 అక్షరం న్యూస్:** గోదావరిఖని పట్టణంలోని రమేష్ నగర్ లో అక్రమంగా నిల్వ చేసిన 4.27 క్వింటాళ్ల రేషన్ బియ్యం , వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న 13 గృహ సిలిండర్లను పట్టుకున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు.



గురువారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ గోదావరిఖని పట్టణంలో రమేష్ నగర్ లో ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ,లి ముందస్తు సమాచారంతో రమేష్ నగర్ లోని టి.సత్యం అనే వ్యక్తి వద్ద తనిఖీలు నిర్వహించి 4.27 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని , వాణిజ్య అవసరాలకు వాడుతున్న 2 గ్యాస్ సిలిండర్లను, అదే సమయంలో రాజ వీరు అనే వ్యక్తి వద్ద 11 గ్యాస్ సిలిండర్లు పట్టుకోవడం జరిగిందని అన్నారు. దోషులపై ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.ఈ తనిఖీలలో వన్ టౌన్ ఎస్ఐ సంతోష్ సింగ్ డిటి రవీందర్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.

## ముఖ్యమంత్రి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బి.అర్.ఏస్. నాయకులు

**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), ఆగస్ట్ 1, అక్షరం న్యూస్:** బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ మహిళా శాసన సభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిల పైన ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలకు సుల్తానాబాద్ బీ.ఆర్.ఎస్. నాయకులు నిరసనగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎం.పీ.పీ బాలాజీ రావు, చేసిన %శీ%మాజీ ఎం.పి.టి.సి సూర.శాం, గర్రెపల్లి సింగిల్విండో చైర్మన్ సందీప్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు గుణపతి, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, దయాకర్, రాజ మల్లయ్య, మొలుగురి అఉ జయ్య, గొడుగుల సతీష్, సాజిద్, సంజీవరెడ్డి,గందే మల్లికార్జున్, సతీష్.కన్నవేణి తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా పాండురంగ్ బాధ్యతలు స్వీకారణ

**మద్నూర్ / ఆగస్టు 01 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** మద్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా పాండురంగ్ బాధ్యతలు స్వీకరించడం జరిగింది. గురువారం రోజున ప్రిన్సిపాల్ బాధ్యతలు స్వీకరించడం జరిగింది. లెక్చలర్ల బృందం సభ్యులు నూతన ప్రిన్సిపాల్



కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. పాండురంగ్ బాన్సువాడ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహించి ట్రాన్సఫర్లో మద్నూర్ జూనియర్ కళశాలకు రావడం జరిగింది. ప్రిన్సిపాల్ పాండురంగ్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రవేటు కంటే దిటుగా లెక్చలర్ల బృందం సభ్యుల సహకారం తో పాఠ్య పుస్తక జ్ఞానం అందించి విద్యార్థులకు మంచి భవిష్యత్తు తో పాటు పోటీతత్వ పరీక్షలకు సిద్దమయ్యే విధంగా తీర్చిదిద్దటం జరుగుతుందని తెలిపారు. కళాశాల విద్యార్థులు ప్రతి రోజు కాలేజీకి వచ్చి విద్యను ఆస్వాదించాలని కోరారు. క్రమ శిక్షణ రహితంగా విద్యార్థులకు విద్యా అందించి మంచి మార్కులు సాధించే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువు పై దృష్టి సారించి ఇంటి వద్ద చదువుకునే అలవాటు ఏర్పార్చాలని కోరారు.విద్యార్థులు సమయ పాలన పాటించలాని కోరారు.

## డిప్యూటీ మేయర్ కి శుభాకాంక్షలు తెలిపిన మేయర్ శాంతి కోటేష్ గౌడ్



**అక్షరంన్యూస్, జవహర్ నగర్ :** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ జన్మదిన వేడుకల్లో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, కార్యక్రమంలో కార్పొరేటర్లు మేక లలితా యాదవ్, గొడుగు వేణు ముదిరాజ్, పల్లపు రవి, నాయకులు కోటేష్ గౌడ్, శ్రీనాద్, సతీష్ గౌడ్, బల్లి శ్రీనివాస్, మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ప్రయాణ దాతకు పాలాభిషేకం

**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 01(అక్షరం న్యూస్):** గత కోవిడ్ సమయంలో రద్దయిన పలు రైళ్లను ఓదెల రైల్వే స్టేషన్లో ఆల్టింగ్ కోసం పార్లమెంట్లో ప్రస్తావించిన పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశి కి ఓదెల మండల ప్రజల తరఫున ఘనంగా పాలభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు అల్లం సతీష్ ఈ సందర్భంగా గురువారం పలువురు కాంగ్రెస్ నాయకులు తోపాటు




అల్లం సతీష్ ఆధ్వర్యంలో ఓదెల రైల్వే స్టేషన్ ప్లాట్ఫారంపై రద్దయిన రైలు అదేవిధంగా కరీంనగర్ టు తిరుపతి ఎక్స్ప్రెస్ ఆల్టింగ్ కోసం ప్రతిపాదన చేసిన పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ గడ్డం వంశీకృష్ణకు పాలాభిషేకం చేయడం జరిగిందని గత పాలకుల నిర్లక్ష్యంతో అనేక రైలు రద్దవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురి కావడం జరిగిందని ఈ విషయంపై పలుమార్లు ఎన్నికల ప్రచారంకు వచ్చినప్పుడు వివరించడం జరిగిందని దాన్ని దృష్టిలో ఉంచుకొని ఈరోజు పార్లమెంట్లో కరీంనగర్ టు తిరుపతి ఎక్స్ప్రెస్ నాగపూర్ టు కాజీపేట అజిని రైలును ఆపాలని పార్లమెంట్లో ప్రస్తావించినందుకు ఓదెల మండల ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారికి ఘనంగా పాలాభిషేకం చేయడం సంతోషకరమని అదేవిధంగా కాకా వెంకటస్వామి మనవడైన గడ్డం వివేక్ ఎంపీ అయిన సందర్భంగా ఓదెల మండలాన్ని ప్రత్యేక గుర్తింపుగా ఉంచుకొని పలు రైళ్లకు పాల్టింగ్ కోసం ప్రత్యేక శ్రద్ధ చూపించడం చాలా సంతోషకరమని వారికి ఓదెల మండల ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని అన్నారు కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు అల్లం సతీష్ గోపతి ఎల్లయ్య మార్గ సతీష్ గుర్రాల శ్రీధర్ బోయ సంతోష్ రాచర్ల ఓదెలు కోటగిరి స్వామి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బిజెపి సత్తా చాటాలి

**- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలరపు పర్వతాలు**
**- బిజెపి నాయకుల పార్టీ కాదు కార్యకర్తల పార్టీ**
**- బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్**



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఆగస్టు 1 అక్షరం న్యూస్:** స్థానిక సంస్థలో బిజెపి సత్తా చాటాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలరపు పర్వతాలు అన్నారు. మండలంలోని రాయల్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన బీజేపీ మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలరపు పర్వతాలు మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ కలిసి ఉండాలని స్థానిక సంస్థలలో అన్ని గ్రామాలలో బిజెపిని గెలిపించి విజయ కేథనం ఎగురవేయాలని అన్నారు.ఎస్సీ మోర్చా కృతం వెంకటరమణ మాట్లాడుతూ ఈరోజు ఎస్సీ రిజర్వేషన్ కి సంబంధించి సుప్రీంకోర్టు ఆయా రాష్ట్రాలకు అనుమతి ఇవ్వడం మోడీ గారి గొప్పతనం అని అన్నారు.బిజెపి మండల స్థాయి కార్యవర్గ సమావేశంలోని బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ మాట్లాడుతూ రైతు సమస్యలు, ధరణి సమస్యలు నిరుద్యోగం ఇసుక మాఫియా, ల్యాండ్ మాఫియా, పాడి పరిశ్రమ కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలి స్థానిక సమస్యలైనా గవర్నమెంట్ హాస్పిటల్ లో మెరుగైన వైద్యం అందక చాలామంది మృత్యువాత పడడం జరుగుతుంది మిషన్ భగీరథ కోసం సిసి రోడ్లను తవ్వి అలాగే వదిలేశారు వాటిని వెంటనే సరి చేయాలి రుణమాఫీ చెయ్యని ఈ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుంది బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రుణమాఫీ కానీ రైతుల కోసం బిజెపి ఒక టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేయడం జరిగింది రైతు సహాయ కేంద్రం 8886100097 కి సమాచారం అందించాలని కౌలు రైతులను ఈ ప్రభుత్వం ఆదుకోవాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఆదుకోవాలి మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ కాలేజ్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఎనిమిది సంవత్సరాలు పని చేయించుకొని వదిలేసిన ఈ ప్రభుత్వం 3000 మందిని రోడ్డు మీద పడేసింది వారిని ఆదుకోవాలి అలాగే ఖాళీగా ఉన్న పీఈటీ పోస్టులను వెంటనే భర్తీ చేసి క్రీడారంగానికి ప్రాధాన్యం ఇవ్వాలి తెల్ల రేషన్ కార్డులు 9 సంవత్సరాలుగా రాష్ట్రంలో ఎవరికి ఇవ్వలేదు వెంటనే తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలి కొత్త పింఛన్లు ఇప్పటి వరకు మంజూరు చేయలేదు చాలా మంది జీవితాలతో ఆడుకుంటుంది ఈ ప్రభుత్వం.చేనేతలను ఆదుకోవాలి రాష్ట్రంలో 45 వేల పవర్ లూమ్స్ ఉంటే మన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సిరిసిల్లలో 35వేల పవర్ లోంచి ఉన్నాయి వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి. డబల్ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసి డ్రైనేజీ కరెంటు త్రాగునీరు ఏర్పాటు చేసి అర్హులైన పేదవారికి వెంటనే ఇవ్వాలి పెద్దపల్లి జిల్లాలోని బస్సు డిపో ఏర్పాటు చేయాలి తదితర డిమాండ్లతో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం పై డిమాండ్ లను చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు ఈర్ల శంకర్ క్యాతం వెంకటరమణ అశోక్ రాములు బాలు తిరుపతి వివిధ గ్రామాల బూతు స్థాయి అధ్యక్షులు కోడూరిఅంజి రమేష్ నరేష్ సతీష్ సముద్రాలశ్రీనివాస్ సంతోష్ సదయ్య అజేయ్ వివిధ మోర్చా మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు బిజెపి సభ్యులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రేగుల రాజ్ కుమార్



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 01 (అక్షరం న్యూస్):** శ్రీ మహాలక్ష్మి ముదిరాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా న్యాయవాది రేగుల రాజ్ కుమార్ ను సంఘం సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పట్టణంలోని మహాలక్ష్మి వీధిలో ఉన్నటువంటి సంస్థ కార్యాలయంలో సభ్యులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం మహాలక్ష్మి ముదిరాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రేగుల రాజ్ కుమార్,ఉపాధ్యక్షులుగా రమేష్ బాబు,గౌరవ అధ్యక్షులుగా గొట్టం అంజయ్య, లను ఎన్నుకున్నారు. క్యాషియర్ గా కొలకాని దినేష్,ముఖ్య సలహాదారులుగా మామిండ్ల దేవయ్య, కొలకాని రాజు, మామిండ్ల కనకయ్య,పిల్లి మధు, ఎన్నికయ్యారు.కమిటి సభ్యులుగా గొట్టం శంకర్,ఎదుల అశోక్, మామిండ్ల గంగరాం,గూళ్ళ పోషయ్య,మామిండ్ల అంజయ్య, తునికి చంద్రయ్య,మల్లేవేణి శ్రీనివాస్,మల్లేవేణి వెంకటి, లను సంస్థ సభ్యులందరూ ఏకగ్రీవ తీర్మానం చేసి ఎన్నుకున్నారు. తదనంతరం నూతన కమిటీ సభ్యులందరిని శాలువాతో సత్కరించి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మహాలక్ష్మి ముదిరాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకునందుకు సంస్థ సభ్యులందరికీ రాజ్ కుమార్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ అభివృద్ధికి తన సహాయసహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజ్ కులస్తుల అభ్యున్నతికి తన శాయశక్తులా కృషి చేస్తానని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఏదుల తిరుపతి, రేగుల దేవేందర్,కూన శ్రీనివాస్, గొట్టం వెంకటేష్,సాయి,నవీన్ లతో పాటు ముదిరాజ్ యువకులు,సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డకట్టిన సిమెంట్, డస్ట్ పౌడర్‌తో నాసిరకంగా గిరిజన భవనం నిర్మాణం

**- పట్టించుకోని ఐటిడిఏ, గిరిజన శాఖ అధికారులు..**
**- వైరా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పక్కనే నాసిరకంగా గిరిజన భవన్ నిర్మాణం. .**
**- ఐటీడీఏ జిల్లా అధికారులు, స్పందించాలి.**
**- నాసిరకం నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్, పర్యవేక్షణ అధికారిపై చర్యలు చేపట్టాలి.**
**- నాసిరకం పనులుపై విచారణ చేయాలి.**
**- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం.**

**ఖమ్మం/వైరా ఆగస్టు 1 (అక్షరంన్యూస్):** గిరిజన నియోజవర్గం వైరా కేంద్రంలో గిరిజనుల కొరకు మంజూరైన గిరిజన భవన్ కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం జరుగుతుంది. ఆరు సంవత్సరాల నుండి పూర్తి కాకుండా అసంపూర్తిగా పనులు జరుగుతున్నాయి. గురువారం తెలంగాణ గిరిజన సంఘం, సిపిఐ(ఎం) పార్టీ నాయకులు నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణాలు కోసం ఉపయోగిస్తున్న సిమెంటు కాలం చెల్లిన గడ్డకట్టిన సిమెంటు తోపాటు దస్టు పౌడర్ వాడకాన్ని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయనతోపాటు సిపిఎం వైరా పట్టణ, రూరల్ కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, విప్పలమడక మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు పనులను పరిశీలించారు. కాంట్రాక్టర్ అందుబాటులో లేరు,



పర్యవేక్షణ చేసే గిరిజన శాఖ, ఐటిడిఏ అధికారులు ఎవరూ లేరు. నాసిరకం పనులు చేసిన కాంట్రాక్ట్ పై చర్యలు తీసుకోవాలని, బాధ్యత వహించాల్సిన పర్యవేక్షణ అధికారి, ఐటిడిఏ గిరిజన ఇంజనీర్ కూడా లేకపోవడంతో, కాంట్రాక్టర్, అధికారులు కలిసి నాసిరకంగా పనులు చేయిస్తున్నారని వారు ఆరోపించారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ (పిఓ), జిల్లా కలెక్టర్ స్పందించి గిరిజన భావనం నిర్మాణంపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కటిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.



ఐటీడీఏ డిఇతో ఫోన్ లో నాయకులు మాట్లాడారు. గడ్డ కట్టిన 15 సిమెంటు బస్తాలను వాడకుండా ఉండాలని నాయకులు బయటికి తీయించారు. నాణ్యమైన సిమెంట్ తో పాటు నాసిరకం పనులు లేకుండా నాణ్యతగా కూడిన పనులు చేయిస్తామని, ఆయన హామీ మేరకు తిరిగి పనులు చేయటానికి నాయకులు అనుమతి ఇచ్చారు. ఐటిడిఏ అధికారుల పర్యవేక్షణలో గిరిజన భవన్ నిర్మాణం పూర్తి చేయాలని డిఇను భూక్యా వీరభద్రం కోరడంతో అయన అంగీకరించారు. నాణ్యతతో నిర్మాణం చేపట్టకపోతే ఆందోళన చేస్తామని భూక్యా వీరభద్రం హెచ్చరించారు.

# వైరా అఖిలపక్షం రైతులతో సమక్ష..

**- కుడి, ఎడమ కాలువలకు ద్వారా నీటి విడుదల చేయాలని అధికారులు ఆదేశించిన..**
**- వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్**



**ఖమ్మం /వైరా ఆగస్టు 1 (అక్షరంన్యూస్):** వైరా రిజర్వాయర్ ప్రాజెక్ట్ ఆయకట్టు క్రింద అఖిల పక్ష రైతులతో వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ సమావేశంలో వైరా ప్రాజెక్ట్ ఆయకట్టు క్రింద యున్న రైతులు వారి అభిప్రాయం మేరకు తక్షణమే ఖరీఫ్ సీజన్లో భాగంగా వారి నార్లు పొసుకొవటానికి వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ని ఫోన్ ద్వారా సంప్రదించగా వారు ఇరిగేషన్ అధికారులను రైతుల అభిష్ఠం మేరకు వైరా ప్రాజెక్టు ఆయకట్టు క్రింద రైతులు వరి నార్లు పొసుకొవటానికి ఈ నెలలో ది 06/08/2024 శనివారం సాయంత్రం కుడి, ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. ఈ సమావేశానికి వచ్చిన వైరా సహకార సంఘం అధ్యక్షుడు బొర్రా రాజశేఖర్, అఖిల పక్ష పార్టీ నాయకులు కట్ల రంగారావు, దాసరి దానియేలు , చెరుకూరి చలపతిరావు,కిలారు సురేందర్, పారుపల్లి కృష్ణారావు, అర్జున్ రావు, మట్టూరి వెంకటేశ్వరరావు, మచ్చా బుజ్జి,పాలేటి నరసింహారావు,బొళ్ళ గంగారావు,తాంపూడి రోశయ్య, చింత నిప్పు మురళి, చింత నిప్పు మాదవరావు , పొట్లపల్లి శ్రీ ను, షేక్ సైదా,మేడూరి రామారావు, తాతా రంగారావు, గొల్లపూడి కృష్ణారావు,అనుమోలు స్వామి, శీలం చంద్రశేఖర్ రెడ్డి,నూతి వెంకటేశ్వరరావు, మల్లు రామకృష్ణ, షేక్ రహీం, నర్వనేని అశోక్, చింత నిప్పు శ్రీను , గొల్లపూడి హరినాథ్ బాబు షేక్ ఎర్ర మొగలాలి, ఆలపర్తి హరినాథ్, చప్పిడి వెంకటేశ్వరరావు, బండి వెంకటేశ్వర్లు, కొరే వెంకటేశ్వరరావు, అయిలూరి కోటిరెడ్డి, మోత్కూరి వెంకటేశ్వరరావు, పూర్ణ, షేక్ పఠాన్,గాలి శ్రీనువాసురావు, సత్తెనపల్లి నరసింహారావు, తడికమళ్ళ ఏసోబు తదితరులు పాల్గొన్ని, రైతులు హర్షం వ్యక్తం పరిచి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి అన్నదాతలు కృతజ్ఞతలు తెలియజేసారు.

# మెదడువాపు వ్యాధి టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలి : రమేష్‌రెడ్డి

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 01/ అక్షరం న్యూస్ : పిల్లలకు తప్పకుండా మెదడు వాపు వ్యాధి టీకాలు తప్పనిసరిగా వేయించాలని నవ యువ యూత్‌క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్‌రెడ్డి అన్నారు. గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌ల్లి సెక్టార్ బాబుల్ రెడ్డి నగర్ అంగన్వాడీ కేంద్రం లో మెదడువాపు టీకాలు పిల్లలకు వేశారు. ఏఎన్ఎం, ఆశ వర్కర్లు 9 నెలల పిల్లల నుంచి 15 ఏళ్ల పిల్లల వరకు మెదడువాపు వ్యాధి నివారణకు జేఈ వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. తప్పనిసరిగా మెదడు వాపు వ్యాధి టీకాలను వేయాలన్నారు. 9 నెలల నుంచి 15 ఏళ్ల వరకు పిల్లలకు టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, ఆశవర్కర్లు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609